Registered No. 1118

విడిపత్రిక అణా.

ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO

314946

ANDHRA PATRIKA

Editor:
S. SAMBHU PRASAD

Vol. 27 } మద్రాసు 21-1-41 మంగళవారము MADRAS, TUESDAY JANUARY 21, 1941 { No. 285

అత్యద్భుతమైన 2 వ వారము
శ్రీదుర్గాకళామందిరము
బెజవాడ.
17-1-41 శుక్రవారం
మొదలు

ఫేమస్ ఫిల్మ్సువారి క్రొత్త
తెలుగు టాకీ

ధర్మపత్ని
DHARMA PATNI
(IN TELUGU)

మిస్ శాంతకుమారి, రాజు, భానుమతి, మిస్టర్ హనుమంతరావు, కుటుంబరావు, వగైరా.

ఆర్షరసాయనశాల
ముక్త్యాల (కృష్ణా)
మా ప్రసిద్ధౌషధములనుఒకసారివాడిచూడుడు:
1. అభ్రకభస్మము(అమృతమువంటిది)
2. వసంతకుసుమాకరము (ప్రమేహములకు పెన్నిధి)
3. మహాసూతశేఖరణము (బాలింతలకు పరమౌషధము)
4. సువర్ణ సుందరరసము (సర్వమేహములకు సంజీవి)
5. క్షీరబలాతైలము (వాతరోగములకు వజ్రాయుధము)
6. మహా సూర్యావర్తి (పైత్యరోగాలను పారదోలును)
ఇంకా సమస్తాయుర్వేదౌషధములు దొరకును.స్వయముగా వచ్చిగాని, ఉత్తరప్రత్యుత్తరముల ద్వారాగాని సలహా పొందవచ్చును.
Consulting Physician:—
ఆయుర్వేదభూషణ నెం. 6
వేటూరి శంకరశాస్త్రి ఎ.ఎం.ఎ.సి.

ఆంధ్రపత్రిక

వృష సంవత్సరాది సంచిక

మేము ఎప్పటివలెనే ఈవృష సంవత్సరమునకుగూడ సం॥రాది సంచికను ప్రకటించి ఉగాది పండుగనాటికి ఆంధ్రమహాజనులకు సమర్పింప దలచినాము. కాబట్టి పండితులు, సారస్వత వేత్తలు, కథకులు, కవి కుమారులు, చిత్రకారులు మా యుద్యమమునకు మునుపటివలెనే వ్యాసాదికముల ద్వారా సాయపడ వలెనని కోరుచున్నాము. ఈఉగాదిసంచికను సర్వాంగ కళా విలాసములతో సర్వసుందరముగా ఉగాది నాటికే సమర్పింపదలచినాము గాబట్టి వ్యాసములు, కథలు, చిత్రములు మొదలైనవి జనవరి 31-వ తేదీ నాటికి మాకు చేరిపోవలెనని మనవిచేయుచున్నాము.

—సంపాదకుడు, ఆంధ్రపత్రిక.

కావలెను
నీల్కా, నూలు, పులెన్ గుడ్డలకు ఏజంట్లు కావలెను. వరసగు సరసగు శాంపిలు ఉచితం. అల్లికవస్తువులుకూడా పిల్చునట్లో పంపబడును.
Girson Knitting Works, Ludhiana

ఏజంట్లు కావలెను
పట్టుగుడ్డలు, మర్టీనులు, చీరెలు, సూట్లు నివిధరకములు చిల్లరగా, టోకుగా అమ్ముటకు ఏజంట్లు కావలెను. పూర్తివివరములకు నమూనాలకు వ్రాయుడు.
Golden Eagle Knitting, Ludhiana

ఇండియన్ బ్యాంకు లిమిటెడ్.
(1907 సం॥లో స్థాపితము)
చందాచేసిన మూలధనం రు. 47,92,800
చెల్లించిన మూలధనం ,, 12,79,280
రిజర్వు & ఇతరనిధులు ,, 19,20,096
విదేశమారకము మొదలగు అన్నివిధములగు బ్యాంకింగ్ వ్యాపారములు జరుపబడును
వివరములకు యీబ్యాంకుయొక్క ఏ ఆఫీసునకైనను వ్రాయుడు.

కావలెను
"రూపవాణి"
సినిమా మాసపత్రిక అమ్మకు యీదిగువ పట్టణములలో నమ్మకమైన పలుకుబడిగల ఏజంట్లు బెజవాడ, హైదరాబాదు, గుంటూరు, హోస్పేట, ఆదోని, అమలాపురం, పెడన, రామచంద్రపురం, జంషెడ్ పూర్, మదనపల్లి, తణుకు, పాకాల, పిఠాపురం, యీ స్థలములలో కావలెను.
వివరములకు:—
మేనేజరు "రూపవాణి",
1/9 ఫ్రాన్సిస్ జోసెఫ్ వీధి జి. టి.
మద్రాసు.

భారతి
సచిత్ర మాసపత్రిక

విడిపత్రిక	0 8 0
6 నెలలకు	3 0 0
12 నెలలకు	6 0 0

ROXY
రాక్సీ
జనవరి 22 తేదీ బుధవారం మొదలు ప్రతిదినం 3 ఆటలు
DANIELLE DARRIEUX
ANTON WALBROOK
నటించిన
I GIVE MY LIFE
లేక
THE SIEGE OF PORT ARTHUR
ది సీజ్ ఆఫ్ పోర్టు ఆర్థర్

చందాదారుల కొక విజ్ఞప్తి
మా దైనిక పత్రిక చందాదారులు తమ చిరునామాల మార్పును మూడురోజులు ముందుగా తెల్పవలయును.
మా వారపత్రిక చందాదారులు తమ చిరునామాల మార్పును వారమురోజులు ముందుగా తెల్పవలయును.
మేనేజరు,
ఆంధ్రపత్రిక.

అమ్మకానికి పుస్తకములు

ఆత్మకథ గ్రంథకర్త: మహాత్మాగాంధి వెల రూ 1-12-0 నేటి కాలమునకు యుగపురుషుడుగా పరిగణింప బడుచున్న గాంధీమహాత్ముని యొక్క సమగ్రమైన జీవితచరిత్రఇది. శతావధాని వేలూరి శివరామశాస్త్రిగారు దీనినిసరళమై స్వారసమధుర మైనశైలిలో ఆంధ్రీకరించి యున్నారు. రెండు సంపుటములు.

చెలియలికట్ట (గ్రంథకర్త: విశ్వనాథసత్యనారాయణ) వెల రూ 0-8-0 ఇది యొక సాంఘికనవల. స్త్రీ విద్య, స్త్రీ స్వాతంత్ర్యము మొదలైన మహిళాసమస్యలు దీనిలో చర్చింపబడియున్నవి. మనోహరమైన కథ రచనయందును, పాత్రపోషణయందును క్రొత్త పోకడలు గలిగి ఈ నవల చదువుటకు ఇంపుగా నుండును.

భీష్ముడు గ్రంథకర్త: పొణకా పిచ్చిరెడ్డి వెల రూ 1-0-0 ఇది ఒకనాటకము. నాటకకథా ధురంధరుడైన హెన్రిక్ ఇబ్సెన్‌గారు నార్వే దేశభాషయందు రచించిన 'బ్రాండు' అను మూల గ్రంథముయొక్క ఆంగ్లానువాదము. దీనికి నూత్నక. కాలదేశాను సారముగా కొన్ని మార్పులతో ఇది అనువదింపబడియున్నది.

జీవనప్రభాతము గ్రంథకర్త: కె. యస్. వెంకటరమణి వెల రూ 1-0-0 ఇది కూడ ఒక సాంఘిక నవల. సుప్రసిద్ధకథకులైన వెంకటరమణిగారు ఇంగ్లీషులో వ్రాసిన Murugan the Tiller అను ఉత్తమ నవలకు ఇది చక్కని ఆంధ్రీకరణము. కర్షక జీవితము, కర్షక ప్రబోధము ఇందులో అతి సుందరముగా చిత్రింపబడియున్నవి. రమణీయమైన రచన.

కాంగ్రెసుచరిత్ర గ్రంథకర్త: డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్య వెల రూ 2-8-0 అఖిలభారత కాంగ్రెసు పుట్టినదాది నిన్న మొన్నటిదనుక ఏబదియేండ్లకాలము గానించిన సంరంభ మంతయు విపులముగా ఈ గ్రంథమునందు విశదీకరింపబడియున్నది. కాంగ్రెసు నాయకుల ఉద్యోగములకూడ సమయోచితముగా ఇందు చేర్పబడియున్నవి. కాంగ్రెసు అధ్యక్షుల బొమ్మలుకూడ ఉన్నవి. కాంగ్రెసువాది యనుకొను ప్రతివ్యక్తియు చదివి తీరవలసిన గ్రంథము ఖద్దరు గుడ్డ పైండు వేయి పుటలు.

ఆంధ్రగ్రంథమాల
7, తంబుశెట్టివీధి, మద్రాసు.

మీరు తిన్నగా గోద్రెజ్ వారివద్దనుంచే
మీ యినపపెట్టె ప్రతిఫలమునకు గ్యారంటీ పొందుడు



Godrej
★ పెట్టెమీదను తాళపు చెవులమీదను యీ ట్రేడ్ మార్కును చూడుడు. అనుమానముగా యుండిన, మీబాపులో నున్న గోద్రెజ్ ఆఫీసులోగాని ఏజన్సీవారివద్దగాని సలహాను తీసుకొనుడు.

మీరు గోద్రెజ్ ఆఫీసువద్దగాని లేక వారిచే నియమింపబడిన ఏజంటువద్దగాని కొనకపోయిన, గోద్రెజ్ వారు ఇచ్చు పూచి పొందలేరు. ముఖ్యముగా గోద్రెజ్ సేఫ్ అని చెప్పి అమ్ము సెకండుహాండుపెట్టెలు కొనునప్పుడు ఇది ఎక్కువ అవసరము.

మీరు గ్యారంటీలను పొందకుండుటకు మూడువిధములు

గోద్రెజ్ ఫైర్‌ప్రూఫ్ సేఫ్ ఒక తూరి అగ్నిజ్వాలలో కాలిన, దానిని గోద్రెజ్ వారి చేతనే శుభ్రము చేయబడవలెను. ఎందుపల్లనగా అగ్నినుండి కాపాడుటకుగాను పూయబడిన మిశ్రమము ఎక్కువ వేడి తగిలి అదికూడ కాలిపోయియుండవచ్చును. అందుచే, పెండనతూరి మీవస్తువులు లోపల యుండగనే అగ్నిప్రమాదము సంభవించిన, పూర్వపు గోద్రెజ్ కాపు లేకపోయిన మీకు నష్టము కలుగవచ్చును.

నకిలీ డోపమహమ్మద్ ఫుల్లెల్, పట్టణ వీధిలో నున్న ఒక వర్తకుడు సామాన్యమయిన జెర్రీ-బిల్టు సేఫులను, గోద్రెజ్ గుర్తు మోస్తరుగా యుంచి గోద్రెజ్ పెట్టెలని అమ్ముటచే, బొంబాయిలోని మజగాన్ పోలీసుస్టేషనునందు గోద్రెజ్ సేఫులనుగాని అటువంటి సామానులను గాని యికనుండి అమ్మకుండునట్లు పూచీకత్తు నిచ్చెను.

ఈవిధముగా గోద్రెజ్ వారి గ్యారంటీ మీరు పొందజాలకపోవుదురు.

గోద్రెజ్ సేఫ్ తాళపుచెవి పోగొట్టుకొనినయెడల, ఆ తాళమును తీసివేసి క్రొత్త తాళమును బిగించి క్రొత్త తాళము చెవిని గోద్రెజ్ వారే తయారుచేసి యివ్వగలరు. మీ పెట్టెకు ఇంకెవరివద్దనైన మాదుతాళమున్నదేమో మీకు తెలియదు. గోద్రెజ్ గ్యారంటీ లేనిదే మీకును అది ఏపనియుట్లతో తీసివేరాదను సమ్మకముండదు.

భద్రతకొరకు గోద్రెజ్ Godrej
మీ పెట్టెను యీ దిగువ స్థలమునందే కొనుడు.

గోద్రెజ్ అండ్ బాయ్స్
మ్యానుఫ్యాక్చరింగ్ కంపెని లిమిటెడ్
కీళ్లుపని ఇనుపపెట్టెలు • ఉక్కుపట్టెలు • ధనాభరణముల మందుపెట్టెలు • ఉక్కు బరువనా మరియు అలమారాలు • ఉక్కు షెల్ఫులు • లైబ్రరీ మంచుటకు తిరువాలు • పుస్తకపెట్టెలు • ఆఫీసు కాగితములు, ఇండెక్సు కార్డులు నుంచుటకు క్షాకెట్టు. పేటిపిడి తాళములనే అమర్చుడిన ఆఫీసు, ఇండ్లుఅప్పత్రులకు పనికివచ్చు ఉక్కు మరియు వ్రేమియమ్ సామానులు
హెచ్చుతేడులో యింతసామానులు ఉయారుచేయుటలో ప్రసిద్ధములు



163, బ్రాడ్వే, మద్రాసు.

రోజాపుష్పలేహ్యం
మధురమయినది. మలబద్ధము, అజీర్ణము, గర్భవాయువు,మూలవ్యాధి మొదలగునాటినిహరించి కాలవిరేచనమును చక్కగా కలిగించును. 1b తులిడబ్బి రు 0-10-0 వి.పి. చార్జి రు 0-7-0
పి. శి. ఏ. అండు కంపెని,
ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా
No 2

మీభాగ్యంలో ఏమి వ్రాసి ఉన్నదో?
అని మీరు తెలుసుకొనవలెనంటే—



ఒక కాగితమునుమీద ఏదోఒక పుష్పంపేరూ, మీయొక్క పూరా అడ్రెసూ మాత్రం వ్రాసి మాపేర పంపించండి మేము జ్యోతిషము యొక్క లెక్కప్రకారం రాగల 12 మాసముల హాని లాభాలు, వివాహం, శోకం, సంతానం, కేసూ వగైరా, పరీక్ష, వ్యాపారం మొదలైనవానిని గురించీ, నెలవారీగా మీవర్షఫలం గురించీ వ్రాసి పోస్టుఖర్చుగాక కేవలం 1-4-0 లలో మీ దగ్గిరికి పంపుతాము. ఒక్క పర్యాయం పరీక్షించిచూచినయెడల జ్యోతిషవిద్యలో మేమెంతనిపుణులమైనదీ మీకువిదితమవును.

నోటు—తప్పయినయెడల ఖరీదు వాపసు, అబద్ధమని రుజువుపరచేయెడల అట్టివానికి రు. 100 ల ఇనాము ఇవ్వబడును. జాబులు యింగ్లీషులో వ్రాయుడు.

మా అడ్రెసు:— ROYAL ASTROLOGER, B. M. HOUSE,
(A. P. M.) HOSHIARPUR. N. W. R.

నేపు శ్రద్ధహెచ్చి కిట్టుపడుతున్న
పట్టుభద్రుడవు కాజాలవు



జబ్బుగా నున్నప్పుడు, తేర్పడ కాలమునందు, ఎల్లప్పుడు అలసట జెందిన, మనశ్శాంతి లేక పోయిన హార్లిక్స్ సేవించుడు.

మిమ్ములను "ఉపయోగాది అశక్తత" నుండి రక్షించును. మీరు సుఖనిద్రి జెందెదరు, ఉత్సాహముతో లేచెదరు, కోల్పోయిన చైతన్యమును త్వరలో సంపాదింతురు

ఆంధ్రదేశ వార్తలు

బాపట్ల

జనవరి 19:—ఈసెల 16 వ తేదీన మొదలు పెట్టబడిన త్యాగరాజస్వామివారి ఉత్సవములు నిన్నటితో పూర్తి అయినవి. (స్వ. వి.)

ఎలమంచిలి

జనవరి 19:-ఎలమంచిలిబోర్డు హైస్కూలు ప్రాత విద్యార్థి సంఘము 9 వ వార్షికోత్సవము నిన్నటి దినము విశాఖపట్నము వకీలు శ్రీ మధిర సుబ్బారావుపంతులు బి. ఎ., బి. యల్. గారి అధ్యక్షతను జరిగెను. ఉదయము పోటీపందెములు ప్రాత విద్యార్థులకు మాత్రము జరిగెను. మధ్యాహ్నము 3 గంటలకు అల్పాహార విందు, మహాజనసభ జరిగెను. బహుమతులు పంచిపెట్టబడెను. ఉపాహార విందు జరిగినది. కొన్ని హాస్య ప్రదర్శనములతో సమాప్తి అయినది. (స్వ. వి.)

కడప

కడప, జనవరి 19:—

కడప రెడ్‌క్రాస్ సంఘసభ కడప జిల్లా కలెక్టరుగారైన శ్రీ టి. శివశంకర్ ఐ. సి. యస్. గారి అధ్యక్షతక్రింద కలెక్టరు ఆఫీసులో సమావేశమై సాంవత్సరిక నివేదికను ఆమోదించిన పిదప, జిల్లాకలెక్టరుగారైన శ్రీ టి. శివశంకరుగారు అధ్యక్షులుగాను, మిస్టర్ మిడిల్‌టన్ గారి సతి ఉపాధ్యక్షురాలుగాను, శ్రీ కె. శ్రీనివాసరావుగారు కార్యదర్శిగాను, శ్రీమతి కె. రామసుబ్బమ్మ (జిల్లాబోర్డు అధ్యక్షురాలు) శ్రీమతి ఎలీషాసతి, శ్రీ పి. శేషయ్యశ్రేష్ఠిగారు, డాక్టరు కె. వి. గోపాలకృష్ణఅయ్యర్ గారు, డాక్టరు బి. సి. సుందరేశంనాయుడుగారు కార్యనిర్వాహక సభ్యులుగాను 1941 సం॥ ఎన్నుకొనబడిరి. (స్వ. వి.)

విశాఖపట్టణము

జనవరి 19:— నిన్న సాయంకాలము 5 గంటలకు విశాఖపట్టణ పురమందిరమున జిల్లా కలెక్టర్ శ్రీ సి. హెచ్. మాస్టర్‌మన్ గారి అధ్యక్షతను గొప్ప బహిరంగసభ గావింపబడెను. అధికారులు, అధికారేతరులు పెక్కుమంది విచ్చేసిరి.

ప్రథమమున శ్రీ రెడ్డెం వెంకటకృష్ణరావునాయుడుగారికిని, శ్రీ ధారా సీతారామయ్యపంతులుగారికిని రావుసాహెబ్ బిరుదములకు సంబంధించిన సనదులును, చిహ్నములును శ్రీ కలెక్టరుగారిచే నొసంగబడెను. వాటినొసంగుచు శ్రీ కలెక్టరుగారు నాయుడుగారియొక్కయు, పంతులుగారి యొక్కయు ప్రభుత్వసేవాసక్తతను గూర్చిన్నీ, గుణగణములగూర్చిన్నీ మిక్కిలి ప్రశంసించిరి.

పిమ్మట "యుద్ధసహాయప్రయత్నమును గూర్చి జిల్లాకలెక్టరు శ్రీ మాస్టర్‌మన్ గారును, జిల్లాజడ్జి శ్రీ సి. సత్యనారాయణ చౌదరిగారును ఉపన్యసించుచు యుద్ధమున సర్వవిధముల తోడ్పడవలెనని కోరిరి. (స్వ. వి.)

మదనపల్లి

జనవరి 19 :—నిన్నటిదినము శ్రీజొన్నగడ్డవెంకట్రామయ్యగారి ధర్మపత్నియగు శ్రీ త్యాగరాజ జయంత్యుత్సవము కడువేడుకగ జరుపబడెను.

* * *

మదనపల్లిలోని విద్యాధికులును, యితరులును కలిసి ప్రస్తుత పరిస్థితులనుగూర్చియు, ఇతరవైజ్ఞానిక విషయములను గూర్చియు చర్చించునిమిత్తమై నొక కేంద్ర మేర్పరుపబడినది. రెవరెండు జి. కోర్టులింగుగారు అధ్యక్షత వహించిరి. శ్రీ ఆర్. కృష్ణశాస్త్రిగారు ఇట్టి కేంద్రములవలని లాభముల గూర్చి ఉపన్యసించిరి.

* * *

ఈదినసకార్యనిర్వాహకులుగ ఎన్నుకొనిరి. అధ్యక్షుడు: యం. శేషాద్రి ఐ. సి. యస్. (సబ్‌కలెక్టర్) కార్యదర్శి: ఆర్. కృష్ణశాస్త్రి యం. ఏ. బి. యల్. సహాయకార్యదర్శి: శ్రీమతి చంద్రారాయల్ (హెడ్ మిస్ట్రెస్.)

* * *

మదనపల్లి రెడ్‌క్రాస్ సంఘమువారు శ్రీ యం. శేషాద్రి ఐ. సి. యస్, సబ్‌కలెక్టరుగారి అధ్యక్షతను సమావేశమై శ్రీమతి చిన దొరైపతిగారిని కార్యదర్శినిగ ఎన్నుకొనిరి. సి. రామారెడ్డిగారి ఉపాధ్యక్షపు రాజీనామాను సమావేశము అంగీకరించెను. (స్వ. వి.)

శ్రీకొత్తపల్లి లక్ష్మయ్య

కీమపరం, జనవరి 19:—

ఆంధ్రనాటక కళాపరిషద్ప్రధాన కార్యదర్శి శ్రీకొత్తపల్లి లక్ష్మయ్యగారు నిన్నటిరోజున చాపట్లనుంచి సదరు పరిషద్ప్రచారం నిమిత్తం యిచ్చటకు వచ్చారు. ఇంకా 2, 3 రోజులు వరకు యిచ్చటనే మకాం చేస్తానని తెలుపుతుంది. (స్వ. వి.)

దంపతుల మరణము

జ్యోతిశ్శాస్త్ర పండితులు శ్రీయుత శ్రీ పాద సోమయ్యగారు తమ 90 వ ఏటను, వారి సహధర్మచారిణి శ్రీమతి అన్నపూర్ణమ్మగారు తమ 72 వ ఏటను రాజమండ్రిలో ఒకే వారములో స్వర్గస్థులైరి. అన్నపూర్ణమ్మగారు 17 వ తేది (సుక్రవారము నాడు) కైలాసమేగిన భర్తను నెంటాడిరి. వీరికి 4 కుమారుళ్ళును, 3 కుమార్తెలు గలరు. సోమయ్యగారు వైకుంఠ ఏకాదశి నాడు పరమపదించిరి.

నిర్మాణ కార్యక్రమ ప్రచారము

నర్సరావుపేటలో కేంద్రస్థాపన

(స్వకీయవిలేఖరి)

జనవరి 19:—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘంయొక్క నిర్మాణ కార్యక్రమశాఖ ఆనరరీ డైరక్టరుగారను శ్రీ తంగిరాల వీరరాఘవ రావుగారు నిన్న ఇచ్చటికివచ్చి యిచ్చటి కాంగ్రెసు సేవకుల నందరిని సమావేశపరచి నిర్మాణకార్యక్రమ సంఘము నొకదానిని స్థాపించిరి. ఆ సంఘమునకు పురుషులతరపున పింగళి ప్రచారక్ ముక్తనూతలపాటి హనుమంతరావుగారిని ఆర్గనైజింగ్ సెక్రటరీగాను, స్త్రీలతరపున ఇచ్చటి స్త్రీ విద్యాభివర్ధనీ సమాజము కార్యదర్శినిఅయిన శ్రీమతి వేమూరి సీతా మహాలక్ష్మమ్మగారిని ఎన్నుకొనిరి. ఇచ్చటి మ్యునిసిపల్ చేర్మనుగారను శ్రీ పాటిబండ్ల సుబ్బారావుగారిని నిన్ను, వైస్ చైర్మనుగారను శ్రీ మాజేటి పూర్ణచంద్రరావుగారినిన్ను, తాలూకా కాంగ్రెసు కమిటీ ప్రెసిడెంటుగారైన పొన్నూటి రామమోహనరెడ్డిగారినిన్ను, శ్రీ తాడేపల్లి సంపూర్ణలక్ష్మీనారాయణపంతులుగారినిన్ను, శ్రీ కపిలహయి కాశీరామారావుగారినిన్ను పై సంఘమునకు సభ్యులుగా నెన్నుకొనిరి. ఈపట్టణములో ఒకనూతనవడుకు కేంద్రమును మునిసిపల్ సత్రములో నున్న స్త్రీ విద్యాభివర్ధినీ సమాజంలోనున్ను పెట్టుట కున్ను, దానికి కావలసిన రాట్నములు, ఏకలు మొదలుగా గలిగినవి సేకరించుటకున్ను, ఒక తరిఖీదు పొందిన ప్రచారకురాలిని వేతనముపై నియమించుటకున్ను, నలయు ధనము రూ 300లు చిరాళములుగా వసూలుచేయుటకున్ను, యీ మొత్తమును వసూలుచేసి తిరిగి ఫిబ్రవరినెల 5 తేది సాయంత్రం 5 గం స్త్రీ విద్యాభివర్ధినీ సమాజంలో కేంద్రము ప్రారంభించుటకున్ను తీర్మానములు పాస్యుచేయబడెను.

* * *

జమ్మలమడుగు తాలూకాలో నిర్మాణ కార్యక్రమ ప్రచారము

జమ్మలమడుగు, జనవరి 19:—

ఈ తాలూకాయందు శ్రీ కె. వి. సుబ్బరావు, పై. ఈశ్వరరెడ్డి, బి. ఎ. గారలు కొంతమంది మిత్రులను వెంటనిడుకొని దాదాపు నెలదినములనుండి తాలూకా యందంతట నిర్మాణకార్యక్రమమునుగురించియు, ఐకమత్యమును గురించియు ప్రచారముచేయుచున్నారు. వీర్లీప్రచార సందర్భమున చిన్నముడియం గ్రామమునకువెళ్లి ఆ గ్రామమున గల సర్కిలు లేకుండ రాజీచేసిరి. (స్వ. వి.)

కోడూరు గ్రామ కాంగ్రెసు సంఘము

జమ్మలమడుగు, జనవరి 19:—

కోడూరు గ్రామసంఘమున కీ క్రింది వారు అధికారులుగ ఎన్నుకోబడిరి.

అధ్యక్షులు:—శ్రీ. పోలిరెడ్డి బాలనాగిరెడ్డి కో॥ నాగిరెడ్డిగారు.

కార్యదర్శి:—శ్రీ. యర్రప్రతిరెడ్డిగారి జయరామరెడ్డి కో॥ నాగిరెడ్డిగారు.

కార్య॥ సభ్యులు:—నొమ్మిరెడ్డి మహానందిరెడ్డి కో॥ నారాయణరెడ్డిగారు:— (స్వ.వి.)

ఇండియాకు ఇటలీఖైదీలు

రెండవజట్టు మొత్తం 4000 మంది తీసుకొని రాబడుట

బొంబాయి, జనవరి 19:—

బ్రిటనుదొరతనంవారిచే యూరపు ఆఫ్రికాఖండాలలో యుద్ధరంగాలలో ఖయిదీలుగా పట్టుకోబడిన యిటలీదేశీయుల మొదటి జట్టును యిదివరకే యిండియాకు తీసుకొని వచ్చారు. రెండవజట్టుకు చేరిన ఆఫీసరులు సైనికులు మొత్తం 4000 మందిని యీ వారాళ బొంబాయి తీసుకొనివచ్చారు.

మొదటిజట్టువారు సెలవురోజున బొంబాయి చేరారు. ఈ వారాళ సెలవురోజు కాదు. గనుక వీరు సముద్రతీరం వద్దనుంచి విక్టోరియా రైలుస్టేషనుకు బారులుతీరి వీధుల వెంట వెళుతూవున్నపుడు వేలకొలది ప్రజలు వీరిని చూశారు. విక్టోరియాస్టేషను వద్దనుంచి వీరిని ట్రెయినులలో నిర్ణీతస్థలాలకు తీసుకొని వెళ్లారు.

"మే మందరము పశ్చిమఎడారిలో వున్న ఇటలీపదాతిదళమునకు చేరినవారము." అని ఖయిదీలలో ఒకడైన ఒక ఇటలీ సైనికాధికారి (కల్నలు) చెప్పాడు.

ఈ సారి స్టీమరులో బ్రిటిషు సోల్జరులే కావలిగావుండి వీరిని బొంబాయి తీసుకొనివచ్చారు. వీరిని స్టీమరులో నుంచి దింపడం మొదలైనపనులన్నీ యీ సారి కూడా నిసలుగా గంటల నిమిషాల ప్రకారంగానే జరిగాయి.

సిదిబరానీ బ్రిటిషువారి స్వాధీనమయిన తరువాతనే యీ రెండుజట్ల యిటలీ ఖయిదీలను యిండియాకు తీసుకొనివచ్చారు. ఖయిదీలలో వేరువేరు జట్లవారు స్టీమరులోనుంచి దిగినవెంటనే యెప్పటికప్పుడు ఒక్కొక్క జట్టును తీసుకొని వెళ్లడానికి రేవుపంతెన వద్ద భారతీయసైనికులున్ను, బ్రిటిషు సోల్జరులున్ను చాలమంది సిద్ధంగా వున్నారు. ఖయిదీలు స్టీమరులమీదనుంచి ఆలస్యంగా ఒకజట్టుతరువాత ఒకజట్టుగా విరామం లేకుండా దిగినా అందరు దిగడానికి ఒకగంట సేపు పట్టింది. ఖయిదీలైన ఇటలీ సైనికాధికారులు ఆఖరున దిగారు. వీరిని డాకులలో మరిఒకస్థలంలో వుంచారు.

ఖైదీలలో వక్క ఆఫీసరు మాత్రమే గాయాలవల్ల బాధపడుతున్నాడు. అతనిని వీరితో కూడా స్టీమరులోవచ్చిన బ్రిటిషు సోల్జరులు కొందరు డోలీ (స్ట్రేచరు) మీద పరుండబెట్టి మోసుకొని స్టీమరులోనించి రేవు వంతెనవద్దకు తీసుకొనివచ్చారు.

ఈ 4000 మందిని రెండు స్టీమరులలో తీసుకొనివచ్చారు. ఖయిదీలలో మిక్కిలి హెచ్చుమంది నిండు యౌవనంలో వున్నారు. వీరుచాలాదారుణ్యంగావున్నారు. బ్రిటిషు సైనికాధికారులు వీరికి అన్ని సౌకర్యాలను సమకూరుస్తున్నారనిన్నీ, మంచిఆహారము నిస్తున్నారనిన్నీ వీనివల్ల స్పష్టమవుతూవుంది.

"మేము యీసెల 6 వ తేదీని బయలుదేరాము. మాకు స్టీమరులలో అన్ని సదుపాయాలను చేశారు. బ్రిటిషువారు మిక్కిలి భారమైన టాంకులను విస్తారంగా యుద్ధరంగంలో వుపయోగించారు. ఇటలీవారివద్ద టాంకులను నాశనంచేసే ఫిరంగులున్నాయి గాని యీ టాంకులు చాలా భారమైనవైనందున ఆ ఫిరంగులు పనికిరాలేదు. పెద్ద ఫిరంగులు బాగా పనిచేశాయి. గానియిటలీవారి వద్ద పెద్ద ఫిరంగులు చాలా కొద్దిగా వున్నాయి. అందువల్ల మేమందరము మూడురోజుల కంటె యెక్కువగా యుద్ధం చేయలేదు. మూడురోజులలోపలనే బ్రిటిషువారు మమ్ముల నందరిని ఖయిదీలుగా పట్టుకొన్నారు. అని ఖైదీలలో వకరైన వక ఇటలీ కల్నలుచెప్పాడు.

రేవు వంతెనవద్ద గవర్నమెంటు ఆఫీసరులు యీ 4000 మందికి చలిబాధను తొలగించడానికి వెచ్చని బ్లాంకెట్లను భోజనం చేయడానికి గిన్నెలు పళ్లు మొదలైన వాటిని ప్రతి ఖయిదీకియిచ్చారు. ఇందు నిమిత్తం అనగా యివి ప్రతిఖైదీకి ముట్టేవరకు ఖైదీలందరు రేవువంతెనవద్ద కొంతసేపు వుండవలసివచ్చింది. ఈపని పూర్తి కాగానే వరుసకు అయిదుగురువంతున ఖైదీలు బారులుతీరి భారతసైనికుల కాపలాక్రింద రైలుస్టేషనుకు నడిచివెళ్లారు. అక్కడినుంచి ట్రెయినులలో వీరిని యిండియాలో వేరువేరు స్థలాలకు తీసుకొని వెళ్లారు. ఈవారాళ మధ్యాహ్నం మరికొంతమంది ఖైదీలు వస్తారు. వారిని తీసుకొనివెళ్లడానికి రెండు ట్రెయినులను స్వేవద్ద సిద్ధంగావుంచారు. (అ. ప్రె.)

సింగపూరులో రబ్బరుపై పన్ను

సింగపూరు, జనవరి 20:—

సింగపూరు, పెనాంగు, మలాక్కా, సెలెంగర్ లనుండి ఎస్టేటియన రబ్బరుపై యుద్ధావసరములకుగాను 100 కి రెండున్నరవంతులు ఆడ్‌వాలరంపన్ను (విలువసమానరించి) శాసన సభవారిచే విధింపబడినది. గత ఏప్రిల్‌లో నిట్టిపన్ను విధింపబడెను అనిగాక యిప్పుడు యిది క్రొత్తగా విధింపబడుచున్నది. మలయాయం దంపటగూడ యిట్టిపన్ను విధింపబడునని తెలియుచున్నది. తెగరకు ఎగుమతులపై యుద్ధపన్నుగూడ విధింపబడనున్నది. బ్రిటిషువారు రాబడిపన్ను విధింపదగిన కంపెనీల కిందపన్నింపరు.

చైనా-ఇండియా విమానపు సర్వీసు

చంకింగునుండి విమానం కలకత్తా చేరింది

చియాంగుకైషేకు సతి సందేశము

కలకత్తా, జనవరి 20:—

చైనా నేషనలు ఏవియేషను కార్పొరేషనువారి మొదటి రహదారీ విమానం చంకింగునుండి బయలుదేరి లాషియోమీదుగా చిట్టగాంగుమీదుగా నిన్న సాయంకాలం కలకత్తాచేరింది.

చంకింగ నుండి శనివారం సాయంకాలం 3 గంటలకు బయలుదేరి ఆదివారంసాయంకాలం కలకత్తా చేరింది. సదరు విమాన కంపెనీ వైస్ ప్రెసిడెంటగు డబ్ల్యు. యల్. చాండుగారున్ను, కలకత్తాలోని అసిస్టెంటు ఆపరేషను మేనేజరు అగు మియూగారును ఆ విమానంలో వచ్చిరి. వారు రాత్రి కలకత్తాలో మకాముచేసి నేటి యుదయం 11-30 గం ఢిల్లీకి వెళ్లిరి. త్రోవలో వారికి ప్రమాదాలు కలుగలేదు.

కలకత్తాకు-హాంకాంగుకు మధ్య విమాన రహదారీ సర్వీసు సాగించు విషయమై ఢిల్లీలో వారువారు గవర్నమెంటుతో మాట్లాడెదరు. కలకత్తానుండి చంగుకింగుకు గాని హాంకాంగుకు ఒక్కరోజులో గానిపచ్చును.

"చైనా యుద్ధపరిస్థితి శాంతిపరిస్థితి" అనే పేరుగల గ్రంథమును చియాంగుకైషేకు సతి స్వదస్తూరీలో వ్రాసిన ప్రతి యీవిమానంలో వచ్చిన వారిద్వారా యిచ్చిపంపెను. కలకత్తా మేయరుకు సిద్దికుగారికి పంపెను.

ఉభయరాజ్యాలకు సఖ్యత వృద్ధికావలెనని కోరుచున్నానని తెలియజేయుచు చైనాలోని ప్రచురణశాఖామంత్రి హోలింగటాన్ టాంగుగారు కలకత్తామేయరుకు సందేశంపంపిరి. (అ. ప్రె.)

మొదటి విమానం ఢిల్లీ చేరెను

ఢిల్లీ, జనవరి 20:—

చైనానుండి ఇండియాకు రహదారీ విమాన సర్వీసును చైనా నేషనలు ఏవియేషను కార్పొరేషనువారు ప్రారంభించిరి. మొదటి విమానం చీనానుండి కలకత్తాకు చేరి అచటనుండి ఢిల్లీకి నేటి ఉదయం 8-45 గంటలకు చేరినది. ఈవిమానంలో ఎక్కివచ్చిన బాండుగారును, నీగారును ఢిల్లీలో రెండు మూడు రోజులు ఉంటారు.

బర్మాకు చీనాకు యీవరకే ప్రతివారం విమాన సర్వీసు నడచుచున్నది. కాని ఇండియాలోకూడా యీ సర్వీసు సాగించుటకు ఆలోచనలు జరుగుచున్నవి. (అ. ప్రె.)

సింగపూరు-పినాంగులలోని సేనలు

భారతీయుల సంఖ్య హెచ్చుగావున్నది

సింగపూరు, జనవరి 20:—

మలయాదేశంలో ఇండియా ప్రభుత్వం రేజెంటుగావున్న సి. ఎస్. వెంకటాచారిగారు 1939 సంవత్సరం నివేదికను ప్రకటిస్తూ సింగపూరులోనున్ను, పినాంగులోనున్ను వున్న సేనలలో భారతీయ సైనికులు మిక్కిలి హెచ్చుమంది వున్నారనే విషయమును గురించి యీలాగున వ్రాశారు.

బ్రిటిషు సామ్రాజ్యంయొక్క అవుటుపోస్టులలో సింగపూరు-పినాంగు రేవుస్థలాలు చాలా ముఖ్యమైనవి. ఈ రేవులలోవున్న సేనలలో (గారిజను) భారతీయ సైనికులు మిక్కిలి హెచ్చుమంది వుండడం వల్ల భారతదేశాలలో వున్నవారికి అత్యధికమైన వుత్సాహం కలగకమానదు. దీనికి నిదర్శనంగా యీ మలయా దేశంలో వున్న భారతీయు లందరు యిక్కడి భారతీయ సైనికులకు సర్వ సౌకర్యాలను సమకూర్చడానికి చాలా ధనమును యిదివరకె యిచ్చారు. వీటి నీలాగు యెల్లప్పుడు సమకూరుస్తూనే వుండడానికి మరికొంతమంది భారతీయులు మరికొంతధనమును కూడా యిచ్చారు. ఇండియానుంచి భారతీయ సైనికులున్నూ మలయాదేశానికి వచ్చికొద్ది కాలమే అయినప్పటికి యీ దేశంలోనిప్రజలతో యీ స్వల్ప కాలంలోనే వీరికి అధికమైన స్నేహభావం కలిగింది. యుద్ధ కారణం వల్ల యీ దేశంలో అన్ని జాతులవారున్నూ దోవరదనంవారికి మనః పూర్వకంగా సహాయం చేస్తూనేయున్నారు. చిపరకు బ్రిటిషు వారికి విజయం కలుగుటం దన్న గట్టి నమ్మకం యిక్కడి ప్రజల కందరికి స్థిరంగా కలిగింది. ప్రజలు శాంతంగాను, ధైర్యంతోను తమ విధి నెరవేరుస్తున్నారు. మలయాలో వున్న అన్ని జాతులవారున్నూ భారతీయులున్నూ కూడా తాము మలయాదొరతనంవారికి యుద్ధంలో సహాయం చేస్తామని వాగ్దానం చేశారు. (అ. ప్రె.)

పీటర్ పెరుగుదల

గ్లాక్సోవారి నిజమైన కథ

కథాసంగ్రహము:—పీటరును పసికందులో చాలా జబ్బుచేసినది. దానికితోడు, అతనితల్లి అతనిని పోషించలేకపోయెడిది. అతనికి గ్లాక్సో నిచ్చుసరికి ఆశ్చర్యముగా త్వరలో తేరుకొనెను. ఆదినమునుంచి జబ్బుచేయలేదు. అతనికి మూడు సంవత్సరములు యీడునచ్చుసరికి అతని పసిచెల్లెలు జన్మించెను. ఆమెకుకూడా గ్లాక్సో యివ్వబడెను. ఆపిల్ల పీటరునకువలెనే ఆరోగ్యముగను, సుఖముగను పెరిగెను. పీటరునకు ఐదు సంవత్సరములు వచ్చుసరికి అతనిని స్కూలునందు ప్రవేశపెట్టిరి. అతను త్వరలో తనయొక్క క్రొత్త జీవితమునందు అతి శ్రద్ధగా నుండి తన పాఠములు చదువుటలో అతి చురుకుగా నుండెను.

అయిదు సంవత్సరముల పీటరు. అతని తల్లిదండ్రుల అనుమతిని తీయబడిన గ్లాక్సోచిత్రము.

అధ్యాయము 11. పీటరు స్కూలులో

పీటరుతల్లి అతనిని స్కూలునకు నిడుకొనిపోయెను. అతడు పంతులును చూచుట అదియే మొదటిసారి.



పీటరు క్లాసులో తన సహాధ్యాయులతో.



ఉదయము "విరామ" కాలములో పీటరు యితర పిల్లలతో పరిచయము కల్గించుకొని చాలామంది స్నేహితులను ప్రోగుచేసెను.



పీటరుతల్లి స్కూలు విడిచినతర్వాత వచ్చి వానిని కలుసుకొనెను. అతని అభివృద్ధిని గురించి ఉపాధ్యాయు నడిగెను. "పీటరు మంచి చురుకైనవాడు" అని ఆ ఉపాధ్యాయుడు చెప్పెను. "ఇటువంటి చురుకైనపిల్లలు చాలా అరుదు."

Glaxo

గ్లాక్సో

బిడ్డలను బలిష్ఠముగ పెంచును

గ్లాక్సో పిల్లలను బడిలో పాఠములయందు ఇతరతనులయందు అతిశ్రద్ధగాను, చురుకుగాను యుండునట్లు బలముగాను, ఆరోగ్యముగాను పెంచును. ప్రతి పసిబిడ్డయు, మంచి పోషణయుండిన పీటరువలెనే ఆరోగ్యముగను మరియు తెలివిగను పెరుగును.

యుద్ధములో కెనడా తోడ్పాటు

వైమానికుల శిక్షణమునకు యేర్పాటులు

లండన్, జనవరి 20:—

కెనడియన్ ఎయిర్‌ఫోర్సు విషయము, కామన్‌వెల్తు ఎయిర్ ట్రెయినింగుప్లాను విషయము యిప్పుడు చేరిన లెక్కలవల్ల యుద్ధమునకు అధినివేశము లెంత చురుకుగా తోడ్పడుచున్నవో తెలియుచున్నది. అదివరకున్న పాఠశాలలుగాక వైమానికుల శిక్షణమునకై 15 క్రొత్తపాఠశాలలు డిసెంబరు 31 తారీఖున పనిచేయుచుండెను. వైమానిక శిక్షణమునకు సంబంధించిన యితర కార్యక్రమము అనుకొన్నమాదిరిగా జరిగెను. ఇతరపనులుగూడ సెప్టెంబరులోగా పూర్తి చేయబడును.

మాల్టాలో శత్రువిమాన నష్టము

మూడుదినాలలో 37 నాశనమైనవి

మాల్టా, జనవరి 20:—

ఆదివారంనాడు మాల్టాలో 17 శత్రువిమానములు నాశన మొనర్పబడినవని ఇప్పుడు సాధికారంగా ప్రకటించారు.

ఈలెక్క ప్రకారము, మూడు దినాలలో శత్రువునకు కలిగిన నష్టములు నిశ్చయంగా నాశనమైనవి 37, బహుశా నాశనమైనవి 15, పాడయినవి. 9.

"ఇటీవల దాడులలో శత్రువిమానములను మాల్టా ఎక్కువ బలిగొన్నది. మాల్టాప్రజలు ఎప్పటివలెనే మంచిధైర్యముతో నున్నారు." అని మాల్టా గవర్నరు కలోనియల్ మంత్రి లాయడు ప్రభువునకు పంపిన తంతిని పంపాడు.

అమెరికానుండి బ్రిటనుకువచ్చు సహాయము

ధ్వంసంచేయడానికి ఆక్సిసు ప్రయత్నాలు

బ్రిటిష్ కోస్తావిమానాలు రక్షణయొసగుచున్న విధము

లండను, జనవరి 20:—

అమెరికానుండి బ్రిటనుకు వచ్చే సహాయమును భగ్నంచేయడానికి ఆక్సిసువారు చేయగల పన్నాగములను భగ్నంచేయుటలో బ్రిటిషు నౌకాదళమునకు అన్నివిధాలా తోడ్పడుటకు బ్రిటిషుకోస్తా విమానములు సాటుపడుచున్నవి అని రాయిటరు విమాన బలేఖరి వ్రాయుచున్నాడు.

ఈ కార్యమహత్వము, అది జయప్రదంగా నిర్వహించగలమనుటకు సూచనలను ఇవాళ ఒకపెద్దవిమాన శాఖోద్యోగి తెలిపారు.

బ్రిటనుకు వాయవ్యదిక్కునుండి వచ్చు ఆక్సిసు కాన్వాయీలకు విమానరక్షణ ఏర్పాటు చేయబడుచున్నది. ఈ రక్షణ విమానములు ఉపద్రవకరములైనందున జర్మను యూబోటు నాయకులు అట్లాంటిక్ నావలపై పగటిపూట గాక, రాత్రిపూట దెబ్బతీసే పద్ధతిని అవలంబిస్తున్నారు. రాత్రి పగలు కూడా జలాంతర్గాములను గుర్తుపట్టి, వాటిపై మారణకర పద్ధతులు అధివృద్ధి చేయబడుచున్నవి. బ్రిటిషు,మిత్రమండలినావలను అల్లరిపెట్టుచున్న జర్మను టూరగాను బాంబర్లను ఫ్లాపవుల్సుకాంబర్ రకం విమానాలు—ఎదుర్కొనడానికి క్రొత్త పంథగాను మోస్తరు విమానములు పనిచేయగలవని తోచుచున్నది.

దండయాత్ర సన్నాహములపై కన్నుపెట్టియుండుట

నార్వేనుండి ఫ్రాన్సుదక్షిణమువరకునున్న ప్రదేశాన్నంతా, కోస్తా పరిశీలన విమానములు అతి హుషారుగా గమనించుటవల్ల, జర్మనులు ఆక్రమించిన యూరపుకోస్తాలలో ఎక్కడగాని దండయాత్రా సన్నాహములుగాని ఘట్టనల గురించి సకాలమున ఈ బ్రిటిషు విమాన "నేత్రములు" హెచ్చరిక ఇవ్వగలవని అనుకొంటున్నారు.

దండయాత్రా పడవలు ఇంకా అలాగే ఉన్నవి. ఇప్పటి వాతావరణస్థితిలో అవి బయలుదేరుట అసంభవమైనా, అవి కదలే సూచన ఏమైనా కనపడగలదేమోననికాపలా జరుగుచున్నది.

కాన్వాయి రక్షణపనులు

యుద్ధం ప్రారంభము నుండి ఈ మాసం మధ్యవరకు 4700 కాన్వాయీలకు విమాన రక్షణ ఏర్పాటు చేయబడింది. 260 పర్యాయములు జలాంతర్గాములను గుర్తుపట్టినవి. వాటిలో ఎన్నిటిని నాశనము చేసినది చెప్పలేదు.

గత కొద్దిమాసములలో సుమారు 50 వేల టన్నుల శత్రునావలు వాయుటార్పెడోలు వేయుటద్వారానే నాశన మొనర్పబడినవి.

శత్రువు ఆక్రమించిన రాజ్యంలోని నదీముఖములందు మందుగనులు నాటుటకు అనేక యాత్రలు జరుపబడినవి. ఇటీవల, ఆక్రమిత ఫ్రాన్సులోని జర్మను, ఇటాలియను జలాంతర్గాము స్థానములపై కోస్తా బాంబర్లు పట్టుబట్టి దెబ్బతీయుచున్నవి. ఒక్క డిసెంబరులో మాత్రం పీటిమీద, ఇతరచోట్లమీద 200 విమానములు 100 టన్నుల బాంబులను వేసినవి.

బ్రిస్టలునుండి బ్రెస్టుగుపరకు నడచే నావలను రక్షించుటేగాక, కోస్తా విమానస్క్వాడ్రన్లు అట్లాంటికద్వారా అమెరికను విమానములను తీసుకొనివచ్చుచున్నారు.

"ఆంధ్రరాష్ట్రానికి అఖిలభారత సమస్యలు అడ్డు తగిలినవి"

"రాష్ట్రాందోళనకు యిది సమయం కాదు"

డా॥ సి. ఆర్. రెడ్డిగారి ఉపన్యాసం

లా కాలేజిలో ఆంధ్రవారోత్సవ ప్రారంభము

సాహిత్యంలో యువకుల కర్తవ్యంగూర్చి తాపీ ధర్మారావుగారు

మదరాసు, జనవరి 21:—

లా కాలేజి ఆంధ్ర విద్యార్థిసంఘంవారి ఆంధ్ర వారోత్సవము ప్రారంభోపన్యాసము నిన్నసాయంకాలం, డా॥ సి. ఆర్. రెడ్డిగారు, (ఆంధ్ర విశ్వవిద్యాలయోపాధ్యక్షులు) జరిపిరి. ఈ ఉత్సవములు జరుపు ఉద్దేశములలో ప్రధానమయినది, ఆంధ్రుల ఐక్యత, రాష్ట్రసాధనోపాయ మరయుట యని దెలిపి, ప్రత్యేకరాష్ట్రాందోళన కిది యదను కాదనియు, ఆంధ్రరాష్ట్రసమస్యకు అఖిలభారత సమస్యలు అడ్డుతగులుచున్నవనియు, ప్రస్తుత ప్రభుత్వములకు యీసమస్య పరిష్కరించుటకు సమర్థత లేదనియు, డా॥ రెడ్డిగారు తెలిపిరి.

శ్రీమతి దుర్గాబాయమ్మగారి ప్రార్థనతో సభ ప్రారంభ మయినది. జి. రామకృష్ణ రావుగారు, (లెక్చరరు) అధ్యక్షతవహించిరి. ముందుగ శ్రీ తాపీ ధర్మారావుగారు, కాగడా సంపాదకులు 'ఆంధ్రసాహిత్యము, యువకుల కర్తవ్యము' గూర్చి దీర్ఘోపన్యాసం గావించిరి.

సాహిత్యంలో యువకుల తిరుగుబాటు

"సారస్వతంలో యువకుల కర్తవ్యం గూర్చి! నావంటి తలనెరసినవారు కాకయువకులే తెలిపిన బాగుండును. కానివృద్ధులు కాని వారల్లా యువకులే యని తలంచవచ్చును. ప్రతివిషయంలోను వృద్ధులు తమప్రాత అనుభవాల ననుసరించి బోధించుచుందురు. యువకులు క్రొత్తపద్ధతులను తమ బుద్ధికి తోచినరీతి అనుసరించుచుందురు. కావున వృద్ధులకు యువకులు నిరోధులు సాహిత్యంలో గూడా ఉడుకురక్తంగల్గి ఉద్రేకం హెచ్చుగానుండు యువకులు అన్ని కాలాలలోను ఉన్నారు. నన్నయ్యకాలంలో అతడే విప్లవకారుడు. నన్నయ్య వాగానుశాసనుడని, అతనికాలంలోనే ఆంధ్రసాహిత్యం పుట్టిందని నే నంగీకరించను. అంతకుముందు అచ్చతెలుగు ఆంధ్రసాహిత్యం ఉండేది. నన్నయ్య నయసులో వృద్ధుడైనా భావంలో యువకుడుగా నుండి ప్రాకృతసాహిత్యంనచ్చక సంస్కృతం ఎక్కువగచేరిన క్రొత్తతెలుగు గ్రంథ రచన ప్రారంభించెను. అదివరకున్న భాషని "కాసట దీసటభాష"ని నిరసించెను. గ్రంథాలు ప్రాయడమే కాక, నూతన సాహిత్యోద్యమం ఒకటి స్థాపించి, పండితసభల నేర్పాటుచేసి, ఆసభలకు మెచ్చుకానేటట్లు గ్రంథాలు ప్రాయవలెననిగూడ శాసించెను. అప్పటి అక్రొత్తభాష అనుసరించు వారి భాషయేగాక, భావంకూడ సంస్కృత సాహిత్యమును అనుసరించి యుండెడిది. అదివరకున్న అచ్చతెలుగును చంపివేసిరి. వారికి సంస్కృతవ్యామోహం యెక్కువగ నుండెడిది. తరువాత వచ్చిన లిక్కన రెడ్డిరులు సంస్కృతపదాలు రద్దించి తెలుగుపదాలు ఎక్కువ చేసి ప్రాసేహారు. కాని వర్ణనలు పోకడలు అన్ని సంస్కృత గ్రంథాల ననుసరించే యుండేవి. సంస్కృత గ్రంథాలను తెలుగు చేయడమే ప్రధానంగా పెట్టుకొనిరి. అందుచే పూర్వకవుల గ్రంథాలన్నింటిలో ఆనాటి స్థానిక జాతీయతల విజ్ఞానం, వాటి ప్రత్యేకత చెప్పతగ్గ గ్రంథాలు ఏమిలేవని విచారంగానుంది. కల్పనా కవులను "కృత్రిమరత్నాల"ని యీసడించేరు. ఆపద్ధతి ప్రాతపద్ధతి పిచ్చ రామరాయధూపణుడి కాలంలో పురాణ ప్రసిద్ధ కథలనే ఎత్తుకొని, కల్పన ఎక్కువచేయడం సాగించేరు. పింగళిసూరన్నగారు మరొకమెట్టు పైకెక్కి, పూర్వగ్రేక కల్పన మనమే చేయాలి, సంస్కృత గ్రంథాలను అనుసరించ నవసరంలేదన్నారు.

ఏమయితేనేం అప్పటి పండితులు, యీరీతిగ సంస్కృతాన్ని అనుసరించి గంభీర భావంతో వ్రాయుటచేత ప్రజలకు దూరమయిపోయినారు. అలసానిపెద్దన మనుచరిత్ర వ్రాసేనంటే అలసెవరో తెలిసినవారు తెలుసవారిలో చాలతక్కువ. అందుచే వారందరిది విస్మృతి సాంతిత్యమయినది. ఎంతసేపు అనువులు, స్త్రీల సున్నగడ్డం వీరి పద్యాలకు ఎన్నో పండితులుగూడ లుప్తయోగం చేసేవారు కాని సామాన్య విషయాలు అందరికి తెలిసేలాను వర్ణించేవారు కారు. మనకు సంబంధించిన కవిత్వం మనకు లేకుండెను.

ఈనాటి యువకులు

ఆ కారణంచేత ప్రబంధ రచనా ప్రబంధాలు యిప్పుడు మనుక పడ్డాయి. ఇప్పటి యువకులు స్వతంత్రరచనలకు, ప్రయత్నం చేస్తున్నారు. అప్పకవినాటి ఇనపరాళ్ల కర్రలను బద్దలు చేస్తున్నారు. కాని వీరి కవిత్వం అంతా ఖండకావ్యాలతో ముగిసిపోతూ ఉంది. 40 పేజీలకు మించిన గ్రంథం బయలు దేరుట అరుదుగానుంది. సుస్థిర ప్రయత్నం అనుపడదు. ఇప్పుడు రాజకీయాలలోను, సారస్వతంలోను, ఆర్థికంగాను అన్నింట విచారమే ప్రబలియున్నది. కవి "మీరు నన్ను ఏమ్మగానీరు" అని విచారిస్తాడే కాని యీయేడుపువల్ల ఏమి ప్రయోజనం. ఉన్న విచారాన్ని అతిక్రమించి మరచిపోవడానికే కవిత్వం ఉపయోగపడాలి అప్పటి యువకులు ప్రాత కవుల గుణాలను తెలుసుకొని బాగులేవని దృఢీకరిస్తే, యిప్పటి యువకులు తెలుసుకోకుండానే పూర్వ సాహిత్యమును తిరస్కరిస్తున్నారు. అది మంచిది కాదు. అప్పటివారు సంస్కృత సాహిత్యాన్ని అనుసరిస్తే యిప్పటివారు రష్యా నాన్వేజ్ ఇంగ్లాండు సాహిత్యాల ననుసరించి తిరిగన్నయ్యముస్సువారుచేసిన తప్పునే చేయరాదు. ఇతర సాహిత్యాలపైవ్యామోహాంతర్గతవలెను. మన ఆంధ్ర సాహిత్యం ప్రత్యేకమయినదని మరచిపోరాదు. ఇతర భాషలు సాహిత్యముల జ్ఞానంతో ఆంధ్ర సాహిత్యాన్ని యువకులు అభివృద్ధి చేయాలని కోరుచున్నాను." అని శ్రీ తాపీధర్మారావుగారు నుడివిరి.

డా. సి. ఆర్. రెడ్డిగారు

డా. రెడ్డిగారు ఆంధ్రవారోత్సవములు జరుపు ఉద్దేశ్యములను తెల్పుచు గతసంవత్సరం నుండి ఆంధ్ర విశ్వవిద్యాలయ కళాశాల వారు యీ ఉత్సవములు జరుపుచున్నారని తెలిపిరి. ఏడాది కొకసారియైన తెలుగు సంఘం యొక్క ఔన్నత్యం విద్యానాధిక్యతలను గూర్చి స్మరించుట ప్రధానోద్దేశము. రెండవది, ఆంధ్రులంతా ఒకటే, అను ఐక్యభావమును పెంపొందించి, ప్రత్యేక కాంధ్రరాష్ట్రమునకు పునాది చేయుట, విజ్ఞాన విషయములందు అదివరకున్న ఆధిక్యతను యిప్పుడు పునస్మరణ చేయుచున్నాము. ప్రాతపాటలు యక్షగానములు, నృత్యములను పునరుద్ధరించుచున్నాము. ప్రస్తుతం తెలుగు భాషయందు సంస్కృత పదాలు యెక్కువగ నున్నవి. తెలుగు కవిత్వశక్తి, మాధుర్యం, ఊహ పైపుణ్యం ప్రబంధాలను మించియుండును. యక్షగానాలు ప్రబంధాలను మించియుండును. పార్వతీయులను మారాయలసీమ కవుల కవిత్వమునందు ఉపజ్ఞ యెక్కువ. సముద్రతీరవాసులను సాగరులకు (సరాకరు ఆంధ్రులు) అనుకరణం యెక్కువ. ఆదిని సంస్కృతమును, యిప్పుడు బెంగాలీని అనుసరింతురు. కొంతప్రదేశాలనుబట్టి పూర్వతేయులకు యితర సాహిత్యం తాకిడి అంతగానుండదు.

గత కొలదిసంవత్సరముల నుండి ఆంధ్రవిశ్వవిద్యాలయంవారు సహజ తెలుగుసాహిత్యమును, చేదియ నృత్యములను ప్రోత్సహించుచున్నారు. కూచిపుడి భాగవతుల నృత్యం సుశిక్షితకళాకారి, పిఠి నాటకాలు, జాపా నృత్యములు, పీటన్నిటిలోతులు ఆదర్శములు ఒక్కటేయని, ఒకే విజ్ఞానమును ప్రదర్శించుచున్నదని తోచుచున్నది. తెలుగువారు విజ్ఞాన పునరుద్ధరణచేయాలి, సాంఘిక వ్యవస్థ భావనముగూడ పెంపొందింప ప్రయత్నించుచున్నారు. ఇప్పుడు భావకవిత్వం బయలుదేరింది. అదివరకు కవిత్వంలో భావంలేనట్లు వికవిత్వంలోనే భావం ఉన్నట్లు స్ఫురించును, కాని యీ భావ కవులను గూడ మనం ఆదరించవలెను. రాయప్రోలు, బాల్ల జోషి, తుమ్మల రామస్వామిగార్ల పైని ప్రశంసార్హ మయినదనిరి.

ఆంధ్ర రాష్ట్ర సమస్య

ఆంధ్రుల ఐకమత్యమును పెంపొందించుటకు గూడ యీ ఉత్సవములు తోడ్పడుచున్నవి. ఆంధ్ర విశ్వ విద్యాలయం హాస్టలులో జాతి మతభేదములు పాటించుటలేదు. దక్షిణాదిని కన్న తెలుగుదేశంలో సాంఘిక సమపాతం తక్కువ. బహుశ కావేరి నీరు కన్న గోదావరి నీరు ఎక్కువ పౌరాణ్యము నొసంగునేమో?

ఆంధ్రరాష్ట్ర విషయమున ప్రతి రాజకీయపక్షమును ముందుగ ప్రయత్నించే, అధికారములోనికి రాగానే మరచిపోవుచుండును. మరచిపోవుటేగాక, చలినీళ్లు జల్లుతారుకూడను. జస్టిసుపార్టీ అల్లేచేసెను. కాంగ్రెసు పార్టీవారు అంతకన్న ఎక్కువ చేస్తారనుకుంటే వారు అల్లే ప్రవర్తించిరి. అనేక కారణాల చేత, ఆంధ్రరాష్ట్రస్థాపనను త్రోసివేయుటేగాక, కోరిన స్వల్ప మార్పులు గూడ చేయలేదు. అంతేకాదు, కాంగ్రెసు పాలనగలు రాజుగారు ప్రత్యేకాంధ్ర రాష్ట్రమునకు ప్రాతిపదికంగా నుండునట్టి కొన్ని సంస్థలను, విశ్వవిద్యాలయము, వైద్యకళాశాల, చింతలదేవి ఫారము, గుంటూరు ఇంజనీరింగు కాలేజి, తలపెట్టిరి. కాని మొదటి రెండుతప్ప తక్కినవి కొనసాగలేదు. దత్తమండలాలనాయకులను ఒప్పించి, ఆప్రాంతాలను తిరిగి ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చేర్పించునట్లు చట్టము సవరింప అన్నిప్రయత్నములు సేచేయగా, 1937 సం॥న కాంగ్రెసు ప్రభుత్వమువారు వాటి ననుసరింపకుండిరి. అంతేకాక, ఆంధ్ర రాష్ట్ర ఆందోళనమే చేయరాదని కాంగ్రెసు వర్కింగుకమిటీవారు నిషేధించిరి. అటు పిమ్మట మావంటివారికి కాంగ్రెసుపార్టీతో కలసి పనిచేయుటే కష్టమయిపోయింది. ఇంకను ఆంధ్రరాష్ట్రమాట ఎత్తితే, కాంగ్రెసుమంత్రివర్గానికి చిక్కులు పెట్టుటకే చేయుచున్నామని, మా సదుద్దేశాలనే శంకించిరి. రాష్ట్రవాంఛకన్న మంత్రిపదవులు కాపాడుకొనుట ఎక్కువ పవిత్రమైనదిగ నెంచిరి.

ఇప్పుడు కాంగ్రెసుమంత్రివర్గములు రాజీనామాలొసంగినందున, యీ సమస్య వింత మార్గము త్రొక్కినది. అఖిలభారతసమస్యలు మనకు అడ్డుతగులుచున్నవి. మహమ్మదీయుల కోర్కెలు ప్రాధాన్యత వహించుచున్నవి.

ఇప్పుడు ఫెడరేషనుగూర్చిగూడ వెనుకబడినది. రాజకీయములందు ఒకప్పుడు ఉనికింగా తోచినవిధానం, మరునాటికి మార్పు పరిస్థితులలో త్రోసివేయబడుట సహజము. కావున భావి రాజ్యాంగ విధానము ఫెడరేషను కాక, వివిధరాష్ట్రాల సమాఖ్యయను ఫెడరేషనుగా నుండవచ్చును. అట్లయిన ఐదు ముస్లిము రాష్ట్రములు, ఏడు కాంగ్రెసు రాష్ట్రములుండగలవు. ఇప్పుడు మరొక కాంగ్రెసురాష్ట్రం ఏర్పాటుచేయ మనం ప్రయత్నించినచో 5, 7 వంతు తారుమారగును. అది మహమ్మదీయులంగీకరింపరు.

అందుచే ఆంధ్రరాష్ట్రసమస్య అఖిలభారత సమస్యలలో కలసిపోయింది. అంతేకాక ప్రస్తుత ప్రభుత్వములు, యిట్టి పెద్ద సమస్యలను పరిష్కరింప సమర్థత గలవికావు. అందుచే ఆంధ్రసెనేటు వారుకోరినప్రకారం ఆంధ్ర విశ్వవిద్యాలయ చట్టం సవరించిన, అంతేచాలు. ఈచట్టసవరణకు తగిన సూచనలుచేయ సెనేటుభేటీయే సమర్థతగలది. సెనేటుచెప్పిన ప్రకారం చట్టం సవరించగోరుట అనుచితంకాదు.

నేడు భారతదేశ రాజకీయములు, యుద్ధాన్ని అనుసరించి అచలనంగానున్నవి. దేశాలన్నియు యుద్ధంలో పోరాడుచున్నప్పుడు మన సమస్యలు ఎంత ముఖ్యమయినవయినా, వాటిని ముందుగ పరిష్కరింపగోరుట భావ్యంకాదు, ఆంధ్రరాష్ట్ర ఉద్యమము ప్రారంభించిన వారు, దేశ ప్రభుత్వమునకు చిక్కులు తెచ్చిపెట్టాలని ఎన్నడు తలంచియుండలేదు. ఇప్పుడా ఆందోళన చేసినచో, అఖిల భారత సమస్యల గూర్చిన వివాదములు పోరాటములు సంభవించకమానవు. కావున యీ ఆందోళనకు యిది సమయము కాదు.

నైజాం గోల

అంతేకాక, సర్కారులను, వత్తమంబులను తిరిగి నైజాంగారి కొసంగవలెనని కొందరు కోరుటచే మరో చిక్కర్పడినది అది కూడ ఆంధ్రయిత్యల కొరకే అనుచున్నారు. ఈవిషయమై యిప్పుడు నే చర్చింపదలచుకోలేదు. కాని యీ విషయమున గాంధిగారి అభిప్రాయము పత్రికలలో ప్రకటింపబడింది. ప్రజాశక్తిపై అంతఅధికారము గల గాంధి అట్లు వ్రాయడమును వలన ప్రజలలో ఎంత అలజడి బయలుదేరునో తెలుసుకోవలెను. ఆంధ్రులు యీసూచనకు ప్రతికూలాందోళన బయలుదేరదీసిరి. డి. బి. టి. భుజంగరావుగారు నైజాంగారికి ప్రాంతాలను కోరుటకు ఎట్టిహక్కు లేదని పదేపదేముగ గుజువుచేయుచు కరపత్రముల ప్రకటించిరి. కాని యిట్టిసమస్యలు పోతుపాడము ననుసరించికాక ప్రభుత్వావసరములను బట్టి పరిష్కరింపబడును. అపరలో యుద్ధం జరుగుచూడుంటే, యిక్కడ రాష్ట్రాల యుద్ధం జరుగుచూడుంది. అయినా భయపడవలసినదేమీ లేదు. నాఅభిప్రాయం ఏమిటంటే ప్రస్తుతం ఆంధ్రరాష్ట్రానికి రాజ్యపదవిని బీటువేసినది. దానిని ఉద్ధరింప ప్రయత్నించి లాభంలేదు.

ఈలోగా ఆంధ్రసంఘంలో ఐకమత్యం పెంపొందించుటకయి కృషిచేయవలెను. ఈ నగరంలో ఆంధ్రవిద్యార్థులందరుచేరి, ఒక సంఘంగా నేర్పడి యిట్టి ఉత్సవములు జరుపుట మంచిది. నెటి విద్యార్థి సంస్థలు ఏదోరీతిగ రాజకీయ పార్టీశాఖలుగనో లేక కార్మిక సంఘములవలె లేనిపక్షాలన్నీ పోలిండి పనిచేట్టు సంఘములుగనో అనుపడుచున్నవి. అట్టి తీర్మానాలు చేయుసంఘములుగా మాత్రమే కాక, సంఘసేవచేయు కార్యసంఘములుగ ఆంధ్రవిద్యార్థిసంఘములు మారుట మంచిది. స్థిరమయిన కృషిచేయడం, సంఘానికి సేవచేయడం, ఆదర్శాలను అనులుజరుపుటకు ప్రయత్నించడం మంచిదని సలహాచేసిరి. ఒకవారం అంగ్రులు గానుండి, తరువాత మరచిపోయి ప్రయోజనం లేదనిరి.

కార్యదర్శి వందనము లర్పించుటతో సభ ముగిసెను.

శ్రీ ఆర్. బి. తిలక్ గారి కేసు

నిందితుడు కోర్టుకు హాజరు కాకపోవుట

పూనా, జనవరి 20:—

ఈవారాళ మధ్యాహ్నం 11 గంటలకు కోర్టులో హాజరు కావాలని సమనులు జారీ చేయబడిన శ్రీ ఆర్. బి. తిలక్ గారు యింతవరకు కోర్టుకు రాలేదు. వారితరపున హాజరైన న్యాయవాది శ్రీ కే. యం. భట్టే గారువాదిస్తూ శ్రీ తిలక్ గారికి జారీచేయబడ్డ సమనులు చట్టరీత్యా చెల్లదని చెలిపిరి. ప్రతిపక్షం న్యాయవాది సమనులు సక్రమమైనవే యని వాదించెను. నగర మేజిస్ట్రేటు వాదనలను విని తీర్పు వాయిదాపేసెను. ఒకటి రెండు రోజుల్లో తీర్పుచెప్పబడును. (అ. ప్రె.)

జనాభా వారం

ప్రచారం జరుపుట అవసరము

సావర్కారు ప్రకటన

పాట్నా, జనవరి 20:—

త్వరలోనే జేశమందంతటా జనాభా లెక్కలను తగూరు చేస్తారు. ఈ లెక్కలలో హిందువులకు సంబంధించిన వివరాలన్నీ సరిగా వుండవలెంచాలా అవసరం. దీనిని సరించి ప్రజలకు బాగా బోధించడానికి నిబ్రవరి నెల మొదటివారమును జనాభా వారంగా యేర్పాటు చేయవలెను. ఆ వారంలో హిందూ సర్కారులు ప్రతి గ్రామంలోను పూర్తిగా ప్రచారం చేయవలెను. నిమ్నజాతులవారున్నూ (డిప్రెస్డు) యూనాది తెగల వారున్నూ (అబాద్జినలు) కూడా హిందువులమనే చెప్పవలెను" అని సావర్కారుగారు ప్రకటించారు. (అ. ప్రె.)

మహాత్మా గాంధి జిన్నాగార్లు

భారతస్వరాజ్యసమస్యను పరిష్కరించవలెను

సర్ సుల్తాను అహమదుగారి ఉపన్యాసం

పాట్నా, జనవరి 20:—

ఈ వారాళ పాట్నా విశ్వవిద్యాలయం పాత విద్యార్థుల దినం జరిగింది. వారు విందు చేశారు. ఆ విందులో సర్ సుల్తాను అహమదుగారిలాను చెప్పారు.

"ఇప్పుడు దేశంలో యేర్పడిన అభిప్రాయ భేదాలను పరిష్కరించడం అసాధ్యమని అనడం పొరబాటు. నాయకులు మనఃపూర్వకంగా పూనుకుంటే యిది నెరవేరుతుందిగాని వారింకా పూనుకోవడంలేదు. కొన్నిజేశ్లమంది దేశంలో సాంఘికసమస్య చాలా విషమించింది. పాకిస్తాను పద్ధతివల్ల హిందూ ముస్లింసమస్య పరిష్కారమవుతుందని జిన్నాగారు నిష్కపటంగా నమ్ముతున్నారు. వీనిలో లోపాలువున్నయెడల వాటిని సరిదిద్దినవారు రెండు మతాలవారు అంగీకరించదగిన మరివక పద్ధతిని సూచించవలెను. హిందూ ముస్లిం సమస్యను పరిష్కరించవలెనను గట్టిదీక్షతో మహాత్మా గాంధి జిన్నాగార్లు కలిసి గట్టి కృషిని సలుపవలెను. జిన్నాగారి కర్తృత్వమైన దేశాభిమానంపుంది గనక జిన్నాగారున్నూ మహాత్ముడున్నూ కలసి ఆలోచిస్తే దేశానికి మేలు కలుగుతుంది. వీరు ఇద్దరు కలసి ఆలోచించేలాను హిందువులు ముహమ్మదీయులు ముస్లిములు జిన్నాగారిని బలవంతపెట్టవలెను. నేనిజదరకు ఆలిఘరులో కూడా దానిని గురించి చెప్పివున్నాను." (అ. ప్రె)



నీళ్లతరువాత, తేనీరుగదా. బీదవాళ్లుకూడ రోజుకు అనేక మారులు తేనీరు త్రాగవచ్చును. ఒక్క తేనీరుదాట్లం ఒకకాని. 5 కప్పుల తేనీరు చేయవచ్చును. మంచి తేనీరు అన్నిటికంటె గొప్పకనువిషయం మరచిపోకూడదు.

టీ చేయు క్రమము



శుద్ధమైన వేడినీరు. కొంచము వేడిచేసిన శుద్ధమైనపాత్ర. ఒక స్పూన్ టీ యొక్కొక్కరికిన్ని, మొత్తముగా నొక స్పూన్ యధికముగాను పాత్రలోవేసి, బాగుగా మరుగుచున్న నీటిని పోయవలెను. 5 నిమిషములు తాళి గిన్నెలలోపోసి పాలు చక్కెర చేర్చవలెను.

ఒక కానికి 5 కప్పుల హిందూదేశపు తేనీరు దొరుకును

ఇండియన్ టీ మార్కెట్ ఎక్స్పాన్షన్ బోర్డువారిచే ప్రకటింపబడినది IK 124

గుంటూరులో పొగాకు ఉత్పత్తిదారుల మహాసభ

మార్కెటింగు బోర్డులో రైతులకు తగు ప్రాతినిధ్యముండవలెను

కో ఆపరేటివు బాంకులు రైతులకు పెట్టుబడి పెట్టవలెను

మహాసభ తీర్మానాలు

(స్వకీయవిలేఖరి)

గుంటూరు, జనవరి 20:—

గుంటూరు టొబాకో గ్రోవర్సు సిండికేటువారు యేర్పాటుచేసిన పొగాకు పండించే రైతులమహాసభ నిన్న జరిగెను. సభకు మామూలు 100 మంది రైతులు, శ్రీ జాగర్లమూడి కప్పస్వామిబాబుకి, గోగినేని లక్ష్మీనారాయణగార్లు మరికొందరు ముఖ్యమైన రైతులు హాజరైరి. టొబాకో గ్రోవర్సు సిండికేటులయొక్క మేనేజరుగారైన గడ్డం కామేశ్వరరావుగారు సిండికేటు తరపున ఒక విజ్ఞప్తిని, నన్నపనేని వీరయ్య చౌదరిగారు వ్రాసిన విజ్ఞప్తియు చదివిరి.

గుంటూరు జిల్లా రైతుసంఘ నాయకులైన శ్రీ లావు అంకమ్మ, చదలవాడ పిచ్చయ్యగారు రరువారి మాట్లాడుచూ ఇట్టి సిండికేట్లు రైతులకేమి ఉపయోగపడజాలవనియు, పొగాకు మార్కెటింగుకమిటీ సరియైన పద్ధతిలోనికి మార్చి రైతులందరికి ఉపయోగపడునట్లు రైతులందరు ప్రచారము చేయవలెననియు, వ్యాపారస్థులుగల యేసంస్థయు రైతులను పిప్పిచేయుటే గాని సహాయము చేయజాలదనియు చెప్పిరి.

టొబాకో గ్రోవర్సు సిండికేటుతరపున నుండి సూర్యనారాయణగారు, కరణం చిన్నయ్యగార్లు, ఇంకా మరికొందరు మాట్లాడుచూ సిండికేటు డబ్బు దొరకనికారణంలో రైతులకు అప్పు ఇప్పించు సదుపాయము లేచ్చుటచే, పత్రికలు, బ్రోకర్లు రైతులవద్దనుండి పొందుచున్న అంతులేని లాభములను తగ్గించు నుద్దేశ్యముతో సిండికేటును వారు స్థాపించిరనియు, అట్టిది పనికిమాలినదని ప్రసంగించుటకన్న దానిలో తగినంతమాత్రం లాభములు పొందుట మంచిదని చెప్పిరి.

గోగినేని లక్ష్మీనారాయణగారు ప్రస్తుతపుసభ పొగాకు పండించే రైతులసభ అని పించుకొనదనియు, అదే విధముగ సరియైన విధమున రైతుల ప్రాతినిధ్యము లేనిది, వారి సంఘమును టోబాకో గ్రోవర్ల సిండికేటు అన్న అర్థము లేదనియు చెప్పి, మరియొక సభను యేర్పాటుచేయ అవసరము కలదనిరి.

జాగర్లమూడి కప్పస్వామి చౌదరిగారు యుద్ధపరిస్థితులలో రైతులకు కొంతయోగ్యమైన అడ్వాన్సులను ఇప్పించెదనని చెప్పిన సిండికేటు నొకదానిని స్థాపించిన గడ్డం కామేశ్వరరావుగారు ప్రశంసనీయులనిరి.

అధ్యక్షుని ప్రసంగము

సభకు అధ్యక్షులునూ, పొగాకు మార్కెటింగు కమిటీకి ధైర్యముగాలైన కందిమల్ల రామమూర్తిగారు పొగాకు మార్కెటింగు ఆక్టుయొక్క యుద్దేశ్యములు విపులముగ తెలియచెప్పి, ఆక్టువలన ప్రజలకు జరుగవలసినంత ఉపయోగం జరుగుటలేదనియు, దానికి కారణం మార్కెటుదొడ్లలో అమ్మకం కొనుగోలు నిర్బంధం లేకపోవుటయే కారణమనియు దానికొరకు మార్కెటింగు బోర్డువారు ఇదివరకే సిఫారసు చేసియున్నారనియు, ప్రస్తుతం మార్కెటింగు కమిటీ రైతులకు అప్పుఇచ్చుస్థితిలో లేనందున ఆసమస్యపాయం సిండికేటులాంటి సంస్థ చేయపూనుకున్న అనుభవించుట మంచిదనియు,

అనంతరం శ్రీ గడ్డం కామేశ్వరరావుగారు సిండికేటుయొక్క యుద్దేశ్యములను విపులముగ చెప్పి.

తీర్మానములు

శ్రీ గోగినేని లక్ష్మీనారాయణగారు ప్రతిపాదించిన ఈ తీర్మానము ప్యాసు కాబడెను.

రైతులకు తగు ప్రాతినిధ్యముండవలెను

1. గుంటూరు పొగాకు మార్కెటింగు కమిటీ సభ్యుల నిర్ణయములలో పొగాకు పండించు రైతుల తరపున మెజారిటీగా యుండునట్లు సదరు సభ్యుల నిర్ణయించకుండా వ్యాపారస్థులకు ప్రభుత్వముచేత నామినేటుచేయబడువారికి యెక్కువ స్థానాలు యిచ్చుటను ఈసభవారు తీవ్రమైనఅసమ్మతి తెల్పుచూ రైతులపరంగాకాక నియమింపబడ్డ పొగాకుకమిటీని నామమాత్రపు రైతు కమిటీ చేసిన ప్రభుత్వచర్యను ఈసభవారు తీవ్రముగ ఖండించుచున్నారు.

సదరు మార్కెటింగుకమిటీకి యెన్నికలు జరుగులోపలే రైతుకమిటీసభ్యుల 12 స్థానములలో కనీసము 7 స్థానములు పొగాకు రైతులచే నిర్ణయించవలసినదిగా కోరుచున్నారు.

2. పొగాకు పండించు రైతుల వీటర్ల జాబితా ప్రచురిస్తే అభ్యంతరాలు వస్తేగా నివారాలు పొగాకు రైతులలో సక్రమంగా ప్రచారంచేయకుండానే ప్రైవేటుగ జరిగినందున తిరిగి అభ్యంతరాలు పెట్టుకొను అధికారం రైతులకిచ్చి యెన్నికలు మార్చి 17 తే॥ జరుగు ఏప్రియల్ 30 తే॥ చేయించునని ప్రభుత్వమువారిని కోరుచున్నారు.

3. పొగాకు మార్కెటింగు కమిటీబ్యాలాన్సు రైతులు పొగాకుపై మీద 50% కొన్నప్పుడు అప్పు యిచ్చు అధికారం మార్కెటింగు కమిటీకి ప్రభుత్వము యిచ్చుట అవసరం, న్యాయమని యీ సభవారు కోరుచున్నారు. అందుకుగాను రాష్ట్ర ఆర్థికశాఖ బ్యాంకు ద్వారా ధనము పొగాకు కమిటీకి యిప్పించవలసినదిగా ప్రభుత్వమును కోరుచున్నారు.

4. పొగాకు పొగాకు కమిటీ యెన్నికలలో గుంటూరుజిల్లా పొగాకుపండించు సంఘాలు నిర్ణయించకపోయే పొగాకు రైతు సభ్యులను నిలబడుటకు తీర్మానించడమైనది.

మద్రాసు యుద్ధనిధి

ఫైటర్లను కొనటానికి మరి రెండులక్షలు

మొత్తం 64 లక్షలు పంపబడుట

మద్రాసు, జనవరి 21:—

మద్రాసుగవర్నరు యుద్ధనిధినుండి ఫైటర్లను కొనటానికి లండను పైమానిక మంత్రి వర్గమునకు యివ్వాళ యింకో రెండులక్షలను పంపించారు. దీంతో మొత్తం 64 లక్షలైనది.

తూర్పుగోదావరి, చెంగల్పట్టు జిల్లాలు యిచ్చిన చందాలతో ఆ జిల్లాలకు ఫస్టు గోదావరి II, "చెంగల్పట్టు" అనే పేర్లతో విమానాలు కొనవచ్చు.

ఇప్పటికి 32 ఫైటర్లకు పేర్లుపెట్టారు.

మదరాసు, జనవరి 20:—

పై యుద్ధనిధికి యీనాటివరకు అందిన చందాల నికర మొత్తం రూ 7624964-15-10 నేటి వసూళ్లు రూ 21623-6-9

గంటల పంచాంగం

శ్రీ విక్రమ సం॥ పుష్య బ॥ దశమి
1941 సం॥ జనవరి 22 బుధవారం
బు॥ ద శా 10-52 వి ప 12-52 సా 4-38 మొ 6-8 కు.
బ॥ ఏకాదశి 23 గురువారం
సం॥ ఏ శా 8-58 అనూ ప 11-27 సా 4-46 మొ 6-17 కు.

ఆంధ్రపత్రిక
1941 సం॥జనవరి 21-వ తేది
మంగళవారము

ఆంధ్రరాష్ట్ర సమస్య

ప్రత్యేకాంధ్రరాష్ట్ర నిర్మాణాం దోళన మిప్పటికి దాదాపు ముప్పది సంవత్సరముల నుండియు జరుగుచున్నను ఆంధ్రుల వాంఛితము సిద్ధింపకపోయినందుకు ప్రధానకారణము సంకల్పశుద్ధిలోప మనియే చెప్పవలసియుండును. భారతస్వాతంత్ర్యము సిద్ధించకపోవుటకును అదే కారణము. కారణ మేదైనను యీ వాంఛితములు మరుగు పడకుండ అనవరతాందోళనము చేయవలెను. అందుకు ఆంధ్రవిద్యార్థులు జేయుచున్న కృషి అభినందనీయము. ఆంధ్రవిశ్వవిద్యాలయ విద్యార్థులును, కాకినాడ కళాశాల విద్యార్థులును ఆంధ్రవారోత్సవములను జరిపి మార్గదర్శకులైరి. నిన్న మదరాసు లాకాలేజి విద్యార్థులును యీ యుత్సవములను ప్రారంభించిరి. ప్రారంభోపన్యాసమున డా॥ సి. ఆర్. రెడ్డిగారు చెప్పినట్లు యిట్టి ఉత్సవములతో సంవత్సరమున కొక పర్యాయము తెలుగు సంఘము యేవిధముగా పరిణామము గాంచుచున్నదో, ఆంధ్రసంస్కృతి ఎట్టిదో సంస్మరించుటకు సవకాశము గలుగగలదు. ఆంధ్రరాష్ట్ర నిర్మాణ వాంఛితము యీడేరుటకు వలయు మనస్తత్వము, సంఘీభావమును యేర్పడగలదు.

ఆంధ్రరాష్ట్ర సమస్యపై ప్రభుత్వపై ఖరిని గురించి డా. రెడ్డిగారు చెప్పిన మాటలలో అసత్య మేమియును లేదు. కాంగ్రెసు మంత్రివర్గములు స్వీకరించిన పిదప ఆంధ్రుల ఒత్తిడిని పడలేక రాష్ట్ర శాసన సభలందు తీర్మానములనేదో విధముగ జేసిరికాని ముఖ్యముగ కాంగ్రెసు వర్కింగు కమిటీకిని, గాంధిమహాత్మునకును గూడ ప్రత్యేకాంధ్రరాష్ట్రనిర్మాణ మన్న విముఖత్వ మేర్పడినటుల తెల్లమయ్యెను. చెన్నరాష్ట్రమున సగము వేర్పడిపోయినపుడు, మిగిలిన మండలములలో తమిళ, కర్నాటక, కేరళరాష్ట్రము లేర్పడినపుడు యీ రాష్ట్రము యొక్క యేకత్వమునకు భంగము గల్గునని యు, భిన్నభిన్నము లగుననియు భయము వారి నావరించెను. రాజకీయ, ఆర్థికాదికారణములును అడ్డు వచ్చెను. ఇప్పుడు యుద్ధముతోను, ప్రజాహితమంత్రివర్గములు లేకపోవుటతోను యీ సమస్య దూరమైపోయెనని చెప్పకతప్పదు. అయినను ఆంధ్రులందరును రాష్ట్రిన మస్య నేమాత్రమును మరుగుపడ నీకుండ పనిచేయ వలయు నని మాత్రము హెచ్చరింపగోరెదము.

డా॥ రెడ్డిగారు ఆంధ్రరాష్ట్రనిర్మాణమున కిది సమయము కాదని చెప్పుచు నింతవర కుపేక్ష జరుగుటకు గల కారణముల వివరించి భవిష్యత్తునందు మహమ్మదీయుల వలన నాక్షేపణ రాగల దని యు సూచించిరి. ఇదివరలో ఫెడరేషను యేర్పడకపోయినను యెప్పటికైనను కేంద్ర ప్రభుత్వము రాష్ట్రములమహాసమాఖ్య కాకతప్పదని వారు చెప్పిన దానిని అంగీకరించెదము. కాని అయిదు మహమ్మదీయ రాష్ట్రములుగను, యేడు కాంగ్రెసు రాష్ట్రములుగను యేర్పడవలెననియు, మరియొక కాంగ్రెసు రాష్ట్రమేర్పడి దామాషా చెడగొట్టుటకు మహమ్మదీయు లంగీకరించరనియు జేయు నాక్షేపణలో పసగాన్పించదు. రాష్ట్రములను మహమ్మదీయ రాష్ట్రములుగను, కాంగ్రెసు రాష్ట్రములుగను జేయు విభజన యుక్తముగాదు. మతములను బట్టియు, జాతులనుబట్టియు, రాజకీయాశయములనుబట్టి భారతరాష్ట్ర విభజనము జేయునెడల నెంతకాలమవి మనగలవో చెప్పలేము. నేడు ఉచ్చస్థితిలోనున్న రాజకీయపక్షము రేపు మాయము గావచ్చును. కాంగ్రెసు పక్షము కాకున్న మరియొక పక్షము నూత్ననామముతో నేర్పడరాదా, అంతమాత్రమున ఆపక్షపు రాష్ట్రములనగలమా? భారతదేశ మెప్పటికైనను భాషాప్రయుక్తముగనే విభజన గావలెను. కొన్ని రాష్ట్రములనటుల నిర్మించుటకు సాధ్యమయినపుడు, వైశాల్యమునందును, జనసంఖ్యయందును సంయోజనమునందును, ఆర్థికపుష్టియందును యేమాత్రమును దీసిపోని ఆంధ్రమండలముల నొకరాష్ట్రముగ జేయుటకెట్టి యభ్యంతరమును జెప్పుటకును అవకాశము లేదు. అందు ముఖ్యముగ మహమ్మదీయులు ఆంధ్రరాష్ట్రనిర్మాణమును అడ్డగించెదరని కలలోనైన తలంపజాలము. ఆంధ్రదేశమునకే గాక దక్షిణదేశమునకట్టి భేదములు లేవనియే మానమ్మకము. బెంగాలు ప్రధాని ఫజలుల్ హకుగారు నిన్న కలకత్తాలో మాట్లాడుచును మద్రాసులో అల్పసంఖ్యాక మతభేదములు లేకుండ తమ సమస్యలను సమరసభావముతో పరిష్కరించుకొను చుండిరని ధ్రువముగ స్వానుభవము మీద జెప్పుచుంటిమనిరి. అందుచేత ఆంధ్రరాష్ట్ర మేర్పడినయెడల ఇందుగల అల్పసంఖ్యాకులకు కష్టము లేర్పడునని మహమ్మదీయ సోదరులు ఆక్షేపిరిచెదరనుట కవకాశ మేమాత్రమును లేదు.

డా॥ రెడ్డిగారు నైజాములో సర్దారులు దత్తమండలములు చేరవలెనని బయలుదేరిన ఉద్యమముతో నీ సమస్య మరికొంత క్లిష్టమయ్యెనని చెప్పిరి. ఈ క్లిష్టత్వమును గురించి యిపుడు చర్చింపము. కాని యీ మండలములవా రందరును ఆయుద్యమమును ప్రతిఘటించుచున్నా రని నైజాము ప్రభుత్వమునకును దెలిసియే యున్నది. బ్రిటను యీ మండలముల ప్రజల యిష్టానిష్టములతో నేమని యీ యంశమును నైజాముతో తెరవెనుక పరిష్కరించుకొన గోరెనేమో గాని అటుల జరుగజాలదు. ప్రత్యేకముగ నీమండలములు ఆంధ్రరాష్ట్రముగ నేర్పడుటయేగాక నైజాములోనున్న ఆంధ్రమండలములును యీ రాష్ట్రమునందు జేరు నుద్యమ మేర్పడగలదనియు జెప్పగలము. అప్పుడే విశాలాంధ్రరాష్ట్ర మేర్పడగలదు.

ఈ విధముగ ప్రత్యేకాంధ్రరాష్ట్రనిర్మాణమునకు నెన్నియాటంకములున్నను ఆంధ్రులు మాత్రము యే ప్రాంతములనున్నను ఆంధ్రత్వమును మరువక, ఆంధ్రసంస్కృతిని స్మరించుచు; ఆంధ్రభాషను సేవించుచు ప్రత్యేకవ్యక్తిత్వమును ప్రకటించుచు రాష్ట్రాభిలాషను వ్యక్తము జేయవలెను. ఈ యుద్యమము యువజనులమీదనే ఆధారపడియున్నది. వారు గ్రామములందును పట్టణములందును యీ ప్రచారమును జేయుచు ఆంధ్రమహాజనులను మేల్కొల్పెదరుగాక!

జపాను విదేశాంగవిధానము

జపాను విదేశాంగమంత్రి యగు మట్సుఓకాగారు తమ శాసనసభలో గావించిన ప్రసంగము, అమెరికా సంయుక్తరాష్ట్రములకు తీవ్రమగు హెచ్చరికలతో నిండియున్నది. సంయుక్తరాష్ట్రములు ఆక్సిసురాజ్యములతో యుద్ధమునకు దిగునెడల, జపానుగూడ యుద్ధమున దిగుననియు, అపుడు సంగ్రామజ్వాలలు ప్రపంచమున కంతకును వ్యాపించుటయె గాక సంగ్రామపద్ధతులుగూడ కడు భయంకరము లగుననియు వారు స్పష్టపరచిరి. బ్రిటనున కధికతర మగు సహాయమొనర్చు విషయము నాలోచించుచున్న అమెరికనుల బెదరించుటకు మాత్రమే మట్సుఓకాగారిటుల ప్రసంగించి యుండిరని తలంపనక్కరలేదు. ఆక్సిసురాజ్యములు పరాజయమందుచో, దూరప్రాచ్యమున జపాను ఆశలుగూడ అంతరించును. అందుచే, జపాను ఆక్సిసు రాజ్యముల విజయమును కోరుచున్నది. కాని యీ బెదరింపులతో అమెరికా వైఖరి యేమాత్రమును మార నక్కరలేదు.

ప్రాచ్యదేశముల నన్నిటిని, శ్వేతజాతుల ఆధిపత్యమునుండి వదలించుటకు తాము బద్ధకంకణులమై యుంటిమని జపాను నాయకులు చెప్పుచుండుటయు పరిపాటియైనది. మట్సుఓకాగారి ప్రసంగ మిట్టి ధోరణియందే యున్నది. ప్రాచ్యదేశములకు నాయకత్వము వహించియున్న జపాను, సయాము - పరాసు ఇండోచైనా సంఘర్షణల చూచుచు నుపేక్షించుచుండజాలదని వారు ప్రకటించిరి. ఈ విషయమున పరాసు అధికారుల వైఖరిని యెవరును సమర్థింపజాలరు. గత శతాబ్దాంతమున ఇండోచైనా అధికారులు, అన్యాయముగ సయాము పైబడి, చాల ప్రాంతములను లాగుకొనియుండిరి. వానిని తిరిగి ఇచ్చివేయవలెనని మాత్రమే సయామి పుడు గోరుచున్నది. కాని, పరాసువారు సనేమిరా యనుచున్నారు. ఈ సందర్భమున సయామునకు జపానొసగు సహాయము, స్వార్థరహిత మగుచో అభినందనీయమే యగును.

కాని ఇండోచైనానుండి పరాసులను వెడలగొట్టు విషయము నను, డచ్చి ఇండియాదీవులు మొదలగు ఇతర దేశములను ఆక్రమించు విషయమునను, జపానుయొక్క ఆశయములటుల స్వార్థరహితమైనవి గావు. ప్రాచ్యఖండమునకు తన నాయకత్వమను పేర నీప్రాంతముల దా నాక్రమించుటకు ప్రయత్నించు చున్నది. ఇటులనే ప్రాచ్యజాతీయమే యగుమంచుకో నిదివర కాక్రమింపలేదా! చైనాయం దిపుడు మూడు వత్సరములుగా యుద్ధమును సాగించుచుండు టెందులకు? చైనాయందున్నది ప్రాచ్య జాతీయమగు స్వతంత్ర ప్రభుత్వము గాదా? ఈసంఘటనలు, జపాను అనిన నెంతయో అభిమానము గల్గియున్న ప్రాచ్యజాతులయందుగూడ, జపానీయులపై భయానుమానములను వ్యాపింప జేసినవి. ఈ దేశములకు సహాయ మొనర్చి, ప్రాచ్యజాతులకు నైతికమగు నాయకత్వము వహింప వలెననిన యెడల జపాని దురాక్రమణా భిలాషను పూర్తిగ వదలవలెను.

హిట్లరు - సోలినీలసమావేశం

పెటెయిను లొంగినతర్వాత జరుగుటకు కారణం

అన్ని విషయములలో ఒడంబడిక కుదిరినట్లు జర్మను ప్రకటన

పూర్వమువలె ముస్సోలినీ సరిసమానహోదాతో మాట్లాడజాలడు

హిట్లరు చెప్పినట్లు చాలావర కొప్పుకొనవలసివచునా?

జర్మను ప్రకటన

బర్లిను, జనవరి 20:— హిట్లరు - ముస్సోలినీలు నేడు సమావేశమైనట్లు జర్మనుప్రభుత్వంవారు ప్రకటించిరి. ఎచ్చట సమావేశమైనదియు తెలుపలేదు.

ఆ ప్రకటనలో ఇంకను ఇట్లుగలదు:—

"ఈ సమావేశ సమయమున జర్మను విదేశాంగ మంత్రియగు రిబ్బెన్‌ట్రాపుగారును, ఇటలీ విదేశాంగమంత్రియగు కౌంటుకియానోగారును ఉండిరి. ప్రస్తుత పరిస్థితులనుగురించి సంభాషణలుజరిగెను. సుహృద్భావము, పరస్పరసైనిక సహాయదీక్ష సంభాషణల ఫలితంగా వృద్ధియైనవి.

"ఒడంబడిక కుదిరినది"

అన్ని విషయములలోను పరిపూర్ణమైన ఒడంబడిక కుదిరినది.

ముస్సోలినికిప్పుడు సరిసమాన హోదా లేదు

అంకారా, జనవరి 21:— టర్కిషుపత్రిక ఈసమావేశమును గురించి వ్యాఖ్యానముచేయుచు ఇట్లు వ్రాసినది.

ఇదివరకువారిసమావేశములకును, ఇప్పటి సమావేశమునకు వ్యత్యాసమున్నది. వెనుక ఇరువురు సరిసమానులవలె మాట్లాడిరి. ఇప్పుడు ఇటలీ అనేక చోట్ల అపజయము పొందినది. ఇటలీ పరిపాలకవర్గమగు ముస్సోలినీగారి ఫాసిస్టుపార్టీయొక్క ప్రతిష్ఠ క్షీణించినది. ఆప్రతిష్ఠను నిలుపబెట్టవలసినదని ముస్సోలినీ హిట్లరును అర్థించుచున్నాడు.

హిట్లరు చెప్పినట్లు వినకతప్పదు

కాబట్టి హిట్లరు చెప్పినట్లు వినుట తప్పని సరియగుచున్నది.

పెటెయిను లొంగుబాటుయొక్క ప్రాముఖ్యం

ఫ్రెంచి ప్రధాని పెటెయినుగారు హిట్లరుకు లొంగి లావాలుగారితో రాజీచేసికొన్నతర్వాత ఈసమావేశము జరుగుటలో అర్థమున్నదనియు, ముస్సోలినీతో మాట్లాడుటకు ముందుగా ఫ్రాన్సు తాను చెప్పినట్లు నడుచునట్లు లోబరుచుకొనుట అవసరమని హిట్లరు తలచియుండవచ్చుననియు, హిట్లరు ముస్సోలినీలు నిర్ణయించు భవిష్యద్యుద్ధకార్యక్రమములో ఫ్రాన్సుతోడ్పాటు అవసరమై యుండుననియు, ముఖ్యముగా మధ్యధరాసముద్రములో బ్రిటిషునౌకాబలమును ఓడించుటకు ఫ్రెంచినౌకాదళమవసరమని హిట్లరు నమ్ముచున్నాడనియు, ఆ నౌకాదళమును తన ఉపయోగార్థము వడలియుద్ధములో తోడ్పడునట్లుగా ఫ్రాన్సును ముందుగా లోబరుచుకొనుట అవసరమని హిట్లరు తలచియుండుననియు రూటరువిలేఖరి తెలుపుచున్నాడు.

మధ్యధరాసముద్రములో యుద్ధమునకు ఎత్తులు

మధ్యధరాసముద్రములో గొప్పయుద్ధము జరుపులకు జర్మనీ ఇటలీలు ప్రయత్నించుచున్నవనియు, సమావేశములో ఆ విషయమే ముఖ్యముగా చర్చకు వచ్చియుండుననియు ఇతని ఊహ.

విచీ, జనవరి 21:— లావాలుగారితో రాజీ చేసికొన్నంతమాత్రమున పెటెయినుగారు హిట్లరుకు లొంగినట్లు గాని, ఇప్పుడనుసరించుచున్న స్వతంత్ర విధానము మానుకొని హిట్లరు కోర్కెలకు కంగిరగింపురని గాని తలపరాదని కొందరు ప్రముఖులు తెలుపుచున్నారు.

ఫ్రెంచి ప్రభుత్వ ప్రకటన

విచీప్రభుత్వప్రకటనలో ఇట్లు గలదు:—

"కొన్ని ముఖ్యమగు కారణములకొరకు పెటెయినుగారు లావాలుగారిని డిసెంబరు 13 వ తేదిని మంత్రివర్గమునుండి తొలగించవలసివచ్చెను. ఆ రహస్యకారణములను ప్రజలకు బహిరంగపరుప వీలులేదు. లావాలుగారిని తొలగించుటను గురించి ప్యారిస్‌లోని ఫ్రెంచిపత్రికలు పలువిధములుగా వ్యాఖ్యానములు చేసినవి. ఫ్రెంచి ప్రజలలో ఇట్లు అభిప్రాయభేదములు కలుగుట పెటెయినుగారికి అయిష్టము. అదిగాక ఫ్రాన్సు ఉత్తర భాగమును పరిపాలించుచున్న జర్మను అధికారులతో విరోధము పెట్టుకొనుట పెటెయినుగారి కిష్టములేదు. లావాలుగారిని కలిసికొని మాట్లాడుటకు ఇదే కారణము. ఇరువురికి రాజీకుదిరినది. అపోహలు తొలగినవి. సంభాషణానంతరము లావాలుగారు ప్యారిసుకు పోయిరి."

పెటెయినుగారికి హిట్లరులేఖ

పెటెయినుగారికి హిట్లరు పంపినలేఖను హార్ అబెట్జుగారు రందజేసిరనియు, పెటెయినుగారి జవాబు అబెట్జుగారికి అడ్మిరల్ డార్లనుగా రందజేసిరనియు విచీ ప్రభుత్వం వారొకప్రకటన నెలుపరచిరి.

వార్తలు విశేషాలు

భారతదేశంలో రేడియోపట్ల ప్రజల అభిరుచి అధికమగుచున్నది. కడచిన డిసెంబరు నెలలో 12732 సెట్టులకు లైసెన్సు లివ్వబడెననియు, ఇంతవరకు ఏనెలలో కూడ ఇన్ని సెట్టులకు లైసెన్సులివ్వబడలేదనియు ప్రభుత్వాధికారి తెలుపుచున్నాడు. ఇండియాలో ఇప్పుడు లైసెన్సుపొందియున్న రేడియో సెట్టుల సంఖ్య 119417.

* * *

కలకత్తాలో ఇండియను మ్యూజియం ఆర్కిలాజికలుశాఖవారు మదరాసు రాజధాని నుంచి చాలా వస్తువులను తెప్పించారు. మదరాసు నగరంలోని మ్యూజియంనుంచి శివ పార్వతి గణేశ (సోమస్కంధ) విష్ణులక్ష్మి మొదలయిన కందువిగ్రహాలు వచ్చాయి. మహాబలిపురంనుంచి ఒకటివచ్చింది. కలకత్తా యిండియను మ్యూజియంలో దక్షిణదేశపు విగ్రహాలు లేని లోటు దీనివల్ల తీరింది.

* * *

సంయుక్తరాష్ట్రముల గవర్నరు సర్ మారిసు హాలెటుగారు అలహాబాదులో సేవాసమితి వైద్యశాలనుదర్శించినప్పుడు వైద్యుల విధుల గురించి ఒకమాట చెప్పిరి.

వృత్తిలో ఖ్యాతిగడించిన వైద్యుడు ఉచితముగ ప్రతిదినము కొంతకాలము ధర్మవైద్యశాలలయందు పనిచేసి బీదసాదలకు ఆ విధమున సేవచేయుట అతని విధియని గవర్నరుగారు చెప్పిరి. ఈ సూత్రము ఐరోపా ఖండమున అంగీకరింపబడియున్నదని కూడ చెప్పిరి.

* *

పిషావరులోని ఇస్లేమియా కళాశాలలో సీనియరు బి. ఎ. క్లాసులో నున్న అబ్దులు హకీం అనే విద్యార్థికి హిట్లరు పోలిక అధికముగ నున్నది. హిట్లరు మీసములవలెనే ఇతడుకూడ తన మీసములను ముంగురులను కత్తరించుకొని యుండుటచే అందరు ఇతనిని హిట్లరు హిట్లరు అని పిలుచుచుండెడివారు. తోటి విద్యార్థులు ఇతని వేషమును హేళన చేయుచుండిరి. అందుచే హిట్లరు పోలిక నశింపవలయునని అబ్దుల్ హకీం తన మీసమును తీసివైచి ముంగురులను పూర్తిగ కత్తరించుకొనిరి.

* * *

ఇండియాలో వైటువేసర్కసు యజమాని ప్రొఫసరు కె. కె. కీలరుగారు తన జట్టుతో ప్రయాణంచేస్తూ బారిలో నుండె జబ్బువల్ల ఆకస్మికంగా చనిపోయాడు. ఇతడు పూర్ణియా జిల్లాకు చెందుతూవుండగ చనిపోయాడు. అమెరికాలో చాలాప్రఖ్యాతినిచెందిన బుంచాయో యితని శిష్యుడే. ఇతడు విఖ్యాతులైనవారిని చాలామందిని తయారుచేశాడు. ఉత్తర మలబారులో తలచ్చేరి యితని స్వస్థలం. ఇతనికి 53 యేళ్లున్నాయి. అంత్యక్రియల ఊరేగింపులో యీ సర్కసులోని ఏనుగులు మొదలైన అన్ని జంతువులుకూడా శవంతో శ్మశానానికి వెళ్లాయి.

* * *

బొంబాయిలో నిప్పుపెట్టెల ఖరీదు100కి 50 వంతున పెరిగింది. తమకు చాలా నిప్పుపెట్టెలు కావాలని దేశరక్షణశాఖవారు బొంబాయిలో ఒక నిప్పు పెట్టెల ఫ్యాక్టరీ వారికి ఆర్డరు పంపారు. అందువల్ల మామూలుగా బొంబాయిలో ఖర్చు పడవలసిన నిప్పుపెట్టెలలో కొంత భాగమును యీ కంపెనీవారి శాఖవారికి పంపారు. "నిప్పుపెట్టెలను తయారు చేయడానికి ఖర్చు అధికమయినందున 12 డజనుల పెట్టెలకు అర్ధణా పంతున మాత్రమే మేము ధరను హెచ్చించాము. అని వెట్టిను యిండియామాచి కంపెనీవారు ప్రకటించారు. ప్రస్తుతం బొంబాయిలోనిప్పుపెట్టెలు తక్కువగావున్నందున చిల్లర వర్తకులు ధరను చాలా హెచ్చించారు.

* * *

ఢిల్లీలో కూరలమసాలాపొడి అమ్ముతున్నారు. దానిలో సీసం కలిసియుంటున్నది. 4 దుకాణాలలోని నాలుగు నమూనాలు పరిశీలిస్తే రెండింటిలో సీసం మిశ్రమమై యున్నది. వేయింటికి 40 వంతు మొదలు నూటికి 50 వరకు చేరియున్నది. మద్రాసులో అమ్మబడే కూరల పొడిలో కూడ ఇది కన్పించుచున్నది బొంబాయిలో కూడా యీకల్తీ కన్పించుచున్నది. ఇంగ్లాండుకు రవాణా అగుచున్న కూరల మసాలా పొడిలో కూడా యీ సీసం కల్తీ ఉంటున్నదని 1939 సం॥లో అచటనున్న ఇండియా హై కమీషనరు ఇండియాలోని మార్కెటింగు సలహాదారుకు వ్రాసెను. అట్టి కల్తీపరుకు ఇంగ్లాండులో దిగుమతి చేయుచుండిన వర్తకులకు ఆంగ్లప్రభుత్వం జరిమానాలు విధించెను.

ఇండియాలో అమ్మబడే పసుపులో యీ సీసంకల్తీ కన్పించుచున్నది. అట్టి కల్తీ పసుపును యీమసాలాపొడిలో చేర్చుటవల్ల కూరలపొడిలోకూడా సీసంకల్తీ కన్పించుచుండ వచ్చును. కాబట్టి అన్నిరాష్ట్రాలలోని అధికారులును యీ కల్తీని పరిశీలించి నివారించుటకు శ్రద్ధవహించ వలెను.

★ వ్యాఖ్యలు - విమర్శలు ★

ఇండియా చైనాదేశాల సఖ్యం ఏవిధంగా అభిలషింపతగినదీ ఇదివర కనేకమారులు వ్రాసివున్నాం. ఒకప్పుడీ రెండుదేశాలకూ ఎంతో సన్నిహితమైన సంబంధం వుంటూ వుండేది. చైనా జాతీయప్రభుత్వం తరఫున ఈమధ్యను మనదేశానికి విజయంచేసిన టాయ్-చి-టోగారికీ, మహాకవి టాగూరుకూ జరిగిన సంభాషణలోకూడా ఈ వుభయ దేశాలకు వుండే ఈ అన్యోన్య సంబంధం చక్కగా వెల్లడయింది.

* * *

శతాబ్దాల కింతనే బుద్ధభగవానుడి అమరసందేశం చైనాలో సర్వత్రా వ్యాపించి, స్థిరంగా పాదుకొని పోవటం చాత చైనావారు భారతీయులకు ఆధ్యాత్మికంగా ఋణపడివున్నారని టాయ్-చి-టోగారు కవీంద్రుడితో అన్నారు. ఆధ్యాత్మికాన్న త్యం మాటయెలావున్నా ఆర్థిక రాజకీయాది భౌతిక విషయాల్లో మాత్రం హిందూదేశం పశ్చిమదేశాల పోటీకి తాళలేక పోయింది. భారతదేశంతోపాటు చైనాకు కూడా భౌతిక పతనం కలిగింది.

* * *

ఈ సందర్భంలో శ్రీవివేకానందస్వామి ఏనాడో అన్నమాటస్ఫురణకు వస్తున్నది. "ఆసియా ఖండపువాణి మతమునకు సంబంధించినది. ఐరోపాఖండవాణి రాజకీయవాణి" అని శ్రీ వివేకానందు లన్నది.

* * *

చైనా, భారతదేశాలు రెండూ జాతీయపునర్వికాసం చెంది, సర్వతోముఖమైన ఆత్మోద్ధరణకు స్వతంత్రంగా ప్రయత్నించటమే కాకుండా పరస్పరసఖ్యాన్ని పెంపొందించుకోటం వుభయదేశాలవారికీ సుభావహమైన విషయం. ఇదివరలో టాగూరుకవిచంద్రుని చైనా పర్యటనవల్లా, జనహరుని చైనా యాత్రవల్లా, కాంగ్రెసు వారంపిన చైనా మెడికల్ మిషన్‌వల్లా ఈ అనుబంధం మరింత బలపడ్డది.

చైనాకూ భారతదేశానికీ వాయుమార్గాన ప్రయాణ సౌకర్యాలు ఏర్పాటు చేయటానికి చైనాదేశపు నేషనల్ ఏవియేషన్ కంపెనీవారు సంకల్పించారు. ఈ యేర్పాట్లు పూర్తి అయింతర్వాత కలకత్తాకు హాంకాంగు లేక చుంకింగు పట్టాలకు 24 గంటల్లో ప్రయాణం చెయ్యటానికి సాధ్యమౌతుంది. ఇందువల్ల చైనా భారతదేశాలకు మత, విజ్ఞానపరంగానే కాకుండా ఆర్థిక, వాణిజ్యశాఖల్లో కూడా వుభయత్రా శ్రేయోదాయకంగా వుంటుందనటానికి ఏమాత్రం సందేహం లేదు. రమారమి 90 కోట్ల జనసంఖ్య గల ఈ రెండు దేశాల సమాఖ్యను ఆశించని అభాజను డెవడుంటాడు?

* * *

మాటల్లో చూపేంతటి సరసతా, స్వారస్యాలను చేతల్లో కూడా చూపేట్టుంటే బెంగాలు ప్రధాని ఫజలుల్ హక్కుకూ గాంధిగారికీ భేదం ఏముంటుంది? కలకత్తాలో దాక్షిణాత్యులచేత నిర్వహింపబడుతూన్న నేషనల్ హైస్కూలులో మాట్లాడుతూ ఫజలుల్ హక్ గారు మైనారిటీ సంఘాలకు చూపబడుతూన్న ఆదరణను గురించి మద్రాసు రాష్ట్రాన్ని ఆదర్శంగా పేర్కొన్నాడు. మన జాతీయ సమస్యలను మనం పరిష్కరించుకోలేక ఆరు వేలమైళ్లదూరంలోవుండేవారి మీద ఆధారపడుతున్నందుకుపాపం విచారించారుకూడాను.

* * *

ఇంతటి విశాలజాతీయ భావాన్నీ, ఇంతటి స్వాతంత్ర్య తృష్ణనూ ప్రకటించే ఈ మహనీయుడు తన స్వంతరాష్ట్రంలోనే, తన స్వప్రభుత్వంలోనే ఈ సిద్ధాంతాలను అనుష్ఠానంలో పెట్టరాదూ? వంగరాష్ట్రంలో హిందువులంతా ఏకగ్రీవంగా వద్దంటున్నా బెంగాల్ సెకండరీ ఎడ్యుకేషన్ బిల్లును ఉపసంహరించుకోలేదేం? తన ప్రభుత్వం కొనసాగటానికి ఆరువేలమైళ్ల దూరంలోవుండే ఆఆంగ్లేయులఱుకు గ్రహాన్నే అడుగడుక్కూ ఆశించటం ఎందుకనీ? అఖిల భారతీయైక్యతకూ, భారత స్వాతంత్ర్యసిద్ధికీ ప్రతిబంధకమైన ముస్లీలీగును పట్టుకునే లూరేగటం ఎందుకనేర?

* * *

అమెరికా యుద్ధపెడుమ్టేట్సు చరిత్రలో నిన్నటిదినం, చిరస్మరణీయమైన దినమైంది. ఆ దేశం, సంప్రార్థస్వాతంత్ర్యాన్ని, జాతీయ అయిర్యతను పలకొల్పుకొనిన సు 250 సంవత్సరాలలో ఎప్పుడూ, ఒకే వ్యక్తికి మూడవ సారి మూర్ధాభిషేకంజరిగి వుండలేదు. అట్టి అపూర్వ సంఘటనం నిన్ననే జరిగింది. ఆ మహా గౌరవం రూజ్వెల్టు అధ్యక్షునికే లభించింది.

గౌరవమంటే ప్రతివారూవాంఛించేదే. అది కలుగజేసేఆనందం ఇంకొకటి కలుగజేయజాలదు. అయితే రూజ్వెల్టుమాత్రం సాంప్రదాయాన్ని తృణీకరించితనపదవినికాంక్షించిందిఅట్టి ఆనందంకోసంగాదు. దానికంటెఉత్తమపురుషులను బలీయంగా ప్రేరేపించే శక్తి ఇంకొకటుంది. అదే ధర్మదీక్ష. ఆ ధర్మదీక్షచే ప్రేరితులై మహాపురుషులు, మానవకళ్యాణంకొరకు సాంప్రదాయాలను అతిక్రమించిన నిదర్శనాలు అనేకమున్నాయి. రూజ్వెల్టుగారి మూడవసారి అధ్యక్షత వానిలో ఒకటిగా చేరుతుంది.

* * *

రూజ్వెల్టు అధ్యక్షుడు మూర్ధాభిషిక్తుడైనతోడనే, "పవిత్రమగు స్వాతంత్ర్యాగ్నిరక్షణ" యే ప్రథమకర్తవ్యమని అమెరికా స్వాతంత్ర్యనిర్మాత ఆది అధ్యక్షుడు అసంజార్జి వాషింగటను ప్రకటించిన ధర్మమాత్రమును సంస్మరించి యుండుటెంతయు తగియున్నది. అమెరికాయును, ఇతర పాశ్చాత్యదేశములును ఈ ధర్మమును అర్థమొనర్చుకొని ఆచరించుచున్నచో, ప్రపంచానికి పాశ్చాత్యనాగరకతకు నేటి మహాప్రళయం సంభవించియుండేదిగాదు.

* * *

వారాస్వాతంత్ర్యం ఆ ధర్మసూత్రం తమకే నను కుంటున్నారు గాని, ఇతర జాతుల స్వాతంత్ర్యాన్ని గూడ మన్నించాలనే జ్ఞానం వారికి లేక పోయింది; ఇతర జాతులను బానిసలుగా జేసియుంచుకొన వచ్చునను కున్నారు. ఆ ధర్మచ్యుతి ఫలమే నేడు నియంతల రూపములో శ్వేత జాతులను అనుభవింపచేస్తున్నది. రూజ్వెల్టు అధ్యక్షుడు, మానవస్వాతంత్ర్యము పరమ పవిత్రమైనదని భావించితే దానిని అన్ని జాతులపట్లా పరిపాలించాలనే విషయము గుర్తించాలి. అపుడేవారు "ప్రజలుచెడినా ఫలందక్కిందు"ని చెప్పటంలో గలుసుతారు.

* *

రాజేశ్వరి సుబ్బారావుభార్యతో :—
"మా కియన తాగదు; పొద్దుగూకులూ నాతోనే గడుపుతాడు. సాయంత్రంపూట ఎక్కడా ఇల్లకుండా యింట్లోవుంటాడు"
సుబ్బారావుభార్య: "చుట్ట తాగుతాడా"
రాజేశ్వరి:—కదాచిత్తుగా. కడుపునిండా పొగ్గుగా భోంచేసినప్పుడుమాత్రం చుట్ట గాల్చే అలవాటుంది. కాని సలకు పంచు చుట్టలుపైగా కాల్చనుకుంటా.

ప్రజాస్వామికం అంతరింపదు

తద్రక్షణకై ఎట్టి త్యాగములకైనను సిద్ధము కావలెను

అమెరికనులకు రూజ్వెల్టుగారి శంఖారావము

ప్రజాస్వామికవాంఛ ప్రతి జాతియొక్క అంతరంగిక తత్వము

దానిని నిర్మూలించటం అసంభవము

ప్రమాణస్వీకరణ సమయమున రూజ్వెల్టుగారు రూపన్యసించుచు, ప్రజాస్వామికమును నిలుపవెట్టుకోవలెనను వాంఛ అన్ని జాతులలోను అంతర్గతమై యుండు తత్వమనియు, దానిని నిర్మూలించుట ఎవ్వరి తరముకాదనియు చెప్పిరి. ప్రజాస్వామికమునకు అంత్యదశ ప్రాప్తించినదని వారికి బదులు చెప్పుచు న్యాయమగు సూత్రములమీద ఆధారపడియున్న ప్రజాస్వామికపద్ధతికి ఎన్నడును నాశన ముండదనిరి.

ప్రజాస్వామికమును రక్షించుటకు ఎట్టి త్యాగములైనను చేయవలె ననియు, లేకున్నచో ముప్పు కలుగుననియు తమ దేశీయులను గట్టిగా హెచ్చరించిరి.

వాషింగ్టను, జనవరి 20:—

అమెరికా సంయుక్తరాష్ట్ర అధ్యక్ష పదవిని మూడవమారు స్వీకరించుచు రూజ్వెల్టుగారు ప్రమాణముగైకొనిరి. ఉపాధ్యక్షులను హెన్రీవాలస్ గారంతకుముందే ప్రమాణముగైకొనిరి.

ప్రజాసమూహము

ఈ మహోత్సవమును తిలకించుటకు కొన్నిరోజులనుండియు అమెరికా సంయుక్త రాష్ట్రముల ముఖ్యపట్టణమగు వాషింగ్టనుకు జనము ప్రవాహమువలె వచ్చుచుండెను. సూర్యుని అరుణకిరణములచే ఆవృతమయిన సుందరమగు భవనములో ప్రమాణస్వీకరణమహోత్సవము జరిగెను.

ప్రపంచశాంతికై ప్రార్థన

రూజ్వెల్టుగారి చిత్పటికి రాకముందు కుటుంబసహితముగా చర్చికి పోయి ప్రపంచ శాంతికొరకును, అమెరికా స్వాతంత్ర్యముకొరకును జరిగిన ప్రార్థనలో పాల్గొనిరి. అనంతరము వైటుహౌసుకు తిరిగి వచ్చిరి. ఆ చర్చినుండి వాషింగ్టనుకు వారు వచ్చునపుడు త్రోవపొడుగున నున్న జనమున కంతులేదు. 75 వేల మందికి తక్కువ ఉండరు. గొప్ప పోలీసుదళము, రహస్యపోలీసు దళము రక్షణగా రూజ్వెల్టుగారి వెంట వచ్చెను. రూజ్వెల్టుగారితో ప్రతినిధులసభ అధ్యక్షులగు రేబర్న్ గారును, సెనేటు సభ్యప్రముఖులగు బార్క్లీ గారును కూడ నుండిరి. రూజ్వెల్టు సతి వేరొక కారులో వచ్చుచుండెను. మూడవకారులో వాలస్ గారు అనుగమించుచుండిరి. నాలుగు పెద్దట్రక్కులు విమానవిధ్వంసకఫిరంగులను మరఫిరంగులను మోసికొనివచ్చుచుండెను.

ప్రమాణస్వీకరణము

ప్రధానన్యాయమూర్తి హ్యూస్గారు ప్రమాణపత్రమును చదివి వినిపించగా రూజ్వెల్టుగారు దాని చదివినదానిని ఉచ్చరించుచు ప్రమాణముగైకొనిరి. బయటనుండి వచ్చి పట్టణముయొక్క హోటళ్లలోను వసతిగృహములలోను సమీపమందు నివసించు జనసమూహము నేడు తెల్లవారుజామునే లేచి ఈమహోత్సవమును తిలకించుటకై వచ్చెను. ప్రత్యేకముగా నిందుకై కనడా నుండి వచ్చినవారు చాలమంది గలరు. రైళ్ళలో వచ్చినవారికి రైల్వే అధికారులు రైల్వేయార్డులలో నివసించుటకు తగిన ఏర్పాట్లు చేయవలసివచ్చెను. నగరములో ఎచ్చటను నివసించుటకు వారికి తావుదొరకలేదు.

రూజ్వెల్టుగారి తల్లిగూడ మహోత్సవమును తిలకించెను. పతాకలచే అలంకరింపబడిన మందిరమొకటి రూజ్వెల్టుగారి కుటుంబముకొరకు ప్రత్యేకముగా నిర్మింపబడెను.

రూజ్వెల్టుగారు ప్రమాణస్వీకరణ సమయమునకు చానాని మగ్నులై యుండిరి. ప్రమాణము స్వీకరించగానే వారు నుమిగూడి యున్న ప్రజలకు చేసిన ఉపన్యాసములో వారు వాక్యములను పట్టుదలతో గట్టిగా ఒత్తి చెప్పుటను బట్టి వారి మనస్సు మహోత్సవ విశేషములందు గాక ప్రజాస్వామిక రక్షణ మహాభార నిర్వహణమందే నిమగ్నమై యుండె నని తేటతెల్లమయ్యెను.

ఉపన్యాసానంతరము మిత్రుల కరగ్రహణము గావించి కులాసాగా కొంతకాలము గడపి వైటుహౌసుకు తిరిగి వచ్చివేరి.

రూజ్వెల్టుగారి ఉపన్యాసములో కొన్ని వాక్యములు:—

"మనము మూకంజవేయునది లేదు. ఈ సమయమున మిన్నకయుండజాలము."

రూజ్వెల్టుగారి ఉపన్యాసము

ఉపన్యాసములో వారు తెలిపిన విషయములు:—

"ఇట్టి సమయములందు ప్రతిమారును అమెరికా సంయుక్తరాష్ట్రప్రజలు తమ దేశముకొరకు సర్వముధారపోయుటకు తమ దీక్షను బలపరుచుకొందురు. మనజాతిని మనస్థలను బయటనుండి వచ్చు ఉపద్రవమునుండి రక్షించుట ప్రస్తుత కర్తవ్యమై యున్నది. పరిస్థితులు త్వరితగతి మార్పు పొందుచున్నసమయమున ఒకనిమిషము యోచనా నిమగ్నులమై ప్రపంచ చరిత్రలో మనకెట్టి స్థానమున్నది, మన మిప్పుడేమి చేయుచున్నాము, ఏమి చేయవలెన అని విచారించుకొనవలసియున్నది. అట్టి విచారణ చేయక కార్య రహితులమైయూరకున్నచో ముప్పు కలుగును.

ప్రజా స్వామికము అంగీకరించదు

వ్యక్తియొక్క జీవితకాల పరిమితి 70 ఏళ్లు. ఒక జాతియొక్క జీవితకాలము ఆవిధముగా పరిమితము కాదు. ఎంతకాలము సజీవనముగా నుండదలచునో అంతకాలము సజీవముగా నుండును. దృఢనిశ్చయము మాత్రమనఫరము. కొంద రీసిద్ధాంతమును నమ్మరు. అనేక జాతులనుపరించుచున్న ప్రజాస్వామిక ప్రభుత్వ పద్ధతికి, ప్రజాస్వామిక జీవితవిధానమునకు అంత్యకాలము ప్రాప్తించినదనియు, ఏదోవిధముగ అంతరించి తీరుననియు, స్వాతంత్ర్యము నశించి ప్రపంచములో నిరంకుశత్వము బానిసతనము, ప్రబలురోజులు వచ్చినవనియు వారినమ్మకము. ఏలయిట్లు జరుగవలె ననుటకు కారణము తెలుపగలుగుట లేదుగాని ఇట్లు జరుగునని మాత్రము పట్టుదలతో చెప్పుచున్నారు.

ఇట్లు జరుగుననుట నిజము కాదని అమెరికావాసులకు రూఢిగా తెలియును.

ప్రజాస్వామికము ప్రపంచములో విస్తరించుచున్నది

ప్రజాస్వామికము మరణదశలో లేదు. యెందుకనగా అది పెరుగుచున్నది. వృద్ధి యగుచున్నది. యెన్నటికిని దానికి మరణము లేదు. ఏలననగా వ్యక్తిస్వాతంత్ర్యము దానికి పునాది. స్వాతంత్ర్యము కల వ్యక్తులు కలిసి, రమలో అధికసంఖ్యాకులనిర్ణయము ప్రకారము వ్యవహారములు సాగించుటకే ప్రజాస్వామిక మని పేరు. ఈ ప్రజాస్వామిక సిద్ధాంతము దాక్షిణ్యయుతమైనది, నాగరికమైనది, అతీతమైనది. ఇట్టి సంతృప్తికరమగు సాంఘిక వ్యవస్థ పడిపోవుటకవకాశ మేమి కలదు? కొంచెము పరిశీలించినచో ప్రజాస్వామిక తత్వము అన్ని ఖండములలోను ప్రాకి విస్తరించుచున్న సంగతి తెలియనగును.

వ్యక్తులలోనే జాతికి గూడ మనస్సు అనునది గలదు. ఆ మనస్సు ఇతర జాతుల, వ్యవహారములను తెలిసికొనుచుండుట అవసరము. ఈమనస్సు ప్రపంచములోగల ఇతరజాతుల కష్టసుఖములను సత్తెగుగ గలదు. వ్యక్తిలోపల అవివాహితయగు వస్తువు ఏకీలిగా నుండునో, జాతిలో అంతర్గతమగుగ శాశ్వతమగు వస్తువుకలదు. అది జాతియొక్క వివిధ భాగములయొక్క కూళలి మాత్రమేకాదు. అంతకన్న గొప్పది. ఒక్కమాటలో చెప్పవలెనన్నచో, దానిని అమెరికా దేశీయులదృఢవిశ్వాసమని చెప్పవచ్చును. ప్రజాస్వామికము అంతరింపదని వారివిశ్వాసము. ప్రజాస్వామికము నిన్న నేడు తయారయినదికాదు. అది శతాబ్దముల తరబడి జరిగిన ప్రయత్నములయొక్క సత్ఫలితము. ప్రజాస్వామిక నిర్మాణయత్నము మనుష్య సృష్టితో ప్రారంభమైనది. చరిత్రప్రారంభమయినకాలములోను, మధ్యకాలములోను కూడ ఇట్టిప్రయత్నమే కనుపించును. బ్రిటిషురాజు ప్రజలతో చేసికొన్న ఒడంబడికయగు మాగ్నాకార్టా ఇట్టిప్రయత్నము వల్ల కలిగిన ఫలితమే.

అమెరికా సంయుక్తరాష్ట్రములో ప్రజాస్వామికముయొక్క వృద్ధి

మొట్టమొదట యూరోపుఖండమునుండి నిర్మానుష్యమగు ఈదేశమునకు లేచి వచ్చుటకు లక్షలకొలది జనము ప్రేరేపించినది, పాంతదేశములలోకన్న స్వాతంత్ర్య ప్రజాస్వామికసూత్రముల నిచ్చట అమలు జరుపుటకు ఎక్కువ అవకాశ ముండునను ఆశయే. వారి ఆశయము సఫలమగుచున్నది. ఈ దేశములో ప్రజాస్వామికముయొక్క స్వరూపము, ఒకతరములోకన్న ఇంకొకతరములో అభివృద్ధియై రానురాను విస్పష్టమగుచున్నది. కాని ఇంకను అభివృద్ధి కవకాశము గలదు. దేశపంపద కనుగుణముగా ప్రతిపౌరుని నిర్వాహకుని చేయుటకు, దేశమున కెక్కువ భద్రత సమకూర్చుటకు, ఇంకను ఎక్కువ ప్రయత్నము జరుగవలసియున్నది. ఇది మాత్రము చాలదు. జాతిలో అంతర్గతమైయున్న శాశ్వతవస్తువు విరాళ్లనటుల చేయుట చాలాముఖ్యము.

జాతియొక్క దేహమును మనస్సును వెలించుచున్న శాశ్వత వస్తువను స్వాతంత్ర్యవాంఛ ప్రపంచములో ఇతరభాగములలో అణచివేయబడినది. గాని ఈదేశములో మాత్రము అడ్డులేకుండ వెలుగుచున్నది. ప్రతిదినము మనకు ఊరట ధైర్యము కలిగించుచున్నది, ఈ స్వాతంత్ర్యవాంఛయే. ఈ సంగతి మనము సరిగా గ్రహింపకపోవచ్చును. ప్రపంచములో ఇతర ఖండములలోను, ఈవాంఛ కొంతవర కణచివేయబడినను, బ్రహ్మాండముగ విజృంభించుటకు తరివేచి యున్నది.

మన దేశమునకు వెనుకటి అధ్యక్షులగు వాషింగ్టనుగారు 1789 లో ఉపన్యసించుచు పవిత్రమగు స్వాతంత్ర్యాన్ని చల్లార కుండ కాపాడవలెనని హెచ్చరించిరి. ఈ పవిత్రాగ్నిని మనము కోల్పోవుచో, మనఅవిశ్వాసముతో దాని దీప్తిని కప్పివేయుచో, వాషింగ్టను గారు మనకు చూపినత్రోవను నడుచుట వల్ల కలుగు మహత్తర ఫలములను కోల్పోయినవార మగుదుము.

ప్రజాస్వామిక రక్షణకు సర్వము త్యాగము చేయవలెను

ప్రజాస్వామిక రూపమగు స్వాతంత్ర్యమును రక్షించుటకు ఎట్టి త్యాగములకైనను సిద్ధపడవలెను. ముందెన్నడు ఎదుర్కొనని కష్టములు నెదుర్కొనవలెను. మనము వెనుకంజవేయము. ఈసమయమున మిన్నకుండజాలము. ధైర్యముతో ముందుకు నడచి భగవంతుని దయవలన ఆశయమును సాధించి తీరెదము."

ఒకయువకుని అరెస్టు

రూజ్వెల్టుగారి ఉపన్యాసము ముగియు సమయమున, గుండ్లతోనింపిన రివాల్వరు పట్టుకొని ఇటు నటు తిరుగుచున్న ఒక యువకుని పోలీసువారు అరెస్టుచేసిరి. అయువకు డెవడో తెలియలేదు. అతనిని పరిశీలన నిమిత్తం ఆసుపత్రికి తీసికొని పోయిరి.

స్వీడెను తాటస్థ్యము

విదేశాంగ మంత్రి ప్రకటన

స్టాకహోం, జనవరి 20:—

నిన్న (ఆదివారం) ఉపన్యసిస్తూ, స్వీడెను కచ్చితమైన తాటస్థ్య విధాన మవలంబించునని మళ్లీ విదేశాంగ మంత్రి గ్వెంథర్ ధ్రువపరిచాడు.

నార్వే, డెన్మార్కులలో జరిగిన సంగతుల బట్టి, పడమటి దేశాలతో వ్యాపారము ఇంచుమించు ఆగిపోయింది. ఇటీవల ఒడంబడికల ద్వారా సోవియటు యూనియను, జర్మనీ, ఇటలీలతో వ్యాపారము చాలా ఎక్కువయినా, పడమటితో, ముఖ్యముగా సముద్రతీరపు మార్కెట్లతో, సంబంధము పోవుటవల్ల కలిగిన నష్టానికి అది పూర్తి పరిహారము కాజాలదు, అని అతడన్నాడు.

రష్యాకు హంగేరి రాయబారవర్గము

లండను, జనవరి 21:—

హంగేరీ-రష్యాల మధ్యసరాసరి ప్యాసెంజరు, సుడ్సుబండ్లు నడచునట్లు చూచుటకును, టెలిగ్రాపు, టెలిఫోను సంబంధములు నేర్పరుచుటకును హంగేరీ రాయబారవర్గము నేడు మాస్కోకు బయలుదేరి వెళ్లెను.

రొమేనియాలో తిరుగుబాటు

ప్రభుత్వమునకు ప్రతికూలాందోళన

ఉభయత్ర జననష్టము

జర్మను లెక్కువమంది చంపబడుట

రొమేనియాకు-బల్గేరియాకు సంబంధాలు తెగిపోయినవి

సోఫియా, జనవరి 21:—

నిన్న సోమవారం బుఖారెస్టులో పెద్ద కల్లోలం బయలుదేరింది. అది రొమేనియా అంతా వ్యాపించేటట్లున్నది. ఆ కల్లోలంలో జర్మనులు చాలామంది చచ్చిపోయినారు. ఉభయపక్షాలవారికి దెబ్బలు తగిలినట్లున్నది. ప్రస్తుతపరిస్థితి యెట్లాఉంది చెప్పటానికి వీలులేదు. రుమేనియాకు బల్గేరియాకు ఉండేవార్త శ్రవణాది సంబంధాలన్నీ లెంపివేసారు.

ఇట్లా తిరుగుబాటు జరిగిందని యివ్వాళ ఉదయం బల్గేరియా పత్రికలలో ప్రచురించారు. మొదటిసారి కమ్యూనిస్టు బిరసుగార్డులలో కొందరు ప్రస్తుతము రుమేనియా ప్రభుత్వాన్ని, జర్మనులను పడగొట్టటానికి యీ విధంగా తిరుగుబాటు లేవదీసారని ఆ వార్తలలో ఉంది.

బ్రిటనుపై శత్రువిమానదాడి

సౌతాంప్టను పట్టణమును తగులబెట్టుయత్నము వ్యర్థమగుట

అయిదు శత్రుబాంబర్లను ఆదివారంరాత్రి కూల్చబడుట

డిసెంబరులో సివిలియను ప్రజానష్టం వివరాలు

లండను, జనవరి 20:—

(రాకలో ఆలస్యమయింది)

రాత్రి లండను ప్రాంతములోను, దక్షిణ, ఆగ్నేయ ఇంగ్లాండులో కొన్నిచోట్ల శత్రువిమానములు బాంబులను వేసినవని ఒక ప్రకటన తెలుపుచున్నది. నష్ట మెక్కడా ఎక్కువగాలేదు. జననష్టము బహుస్వల్పము. ఉదయం తొలిఘడియలోనే దాడులు ముగిసినవి. దక్షిణమున ఒక పట్టణమున అనేక మంటలు బయలుదేరినవి. కాని వాటి నన్నిటినీ త్వరలో చల్లార్చారు.

సౌతాంప్టనును తగులపెట్టు యత్నము

నిన్నరాత్రి జర్మను విమానములు సౌతాంప్టనుపై ముఖ్యంగా గురిపెట్టినవి. దాడి తీవ్రంగా జరగలేదు గాని, జరిగినంతసేపు శత్రుబాంబుల్లు ఆ పట్టణమును తగులబెట్టుటకు పట్టుదలగా ప్రయత్నించినవి. అగ్నిరక్షకులు ఆలస్యంలేకుండా అనేక వందల చిచ్చుబాంబులను అణచివేసిరి.

అయిదు శత్రుబాంబర్లను కూల్చుట

ఆదివారంరాత్రి ఇంగ్లాండుపై జరిగిన దాడులలో అయిదు శత్రుబాంబర్లు నాశనమొనర్చబడినవని ఇప్పుడు తెలిసింది. వాటిలో నాలుగింటిని విమానఘ్న శతఘ్నులు బలిగొన్నవి.

సివిలియను ప్రజానష్టం లెక్క

డిసెంబరు మాసంలో ఇంగ్లాండుపై విమానదాడులలో కలిగిన జననష్టం:— హతులు 3793 మంది, క్షతులు (ఆస్పత్రిలో చేరినవారు) 5044.

హతులలో 1434 మంది స్త్రీలు, 521 మంది పిల్లలున్నారు.

క్షతులలో స్త్రీలు 1775 మంది, పిల్లలు 307 మంది. ముందునెలల లెక్కలుచూస్తే, హతుల సంఖ్య డిసెంబరులో తగ్గింది.

హతులు:—సెప్టెంబరులో 6954, అక్టోబరు 6334, నవంబరు 4588.

క్షతులు:— సెప్టెంబరు 1061F, అక్టోబరు 8695, నవంబరు 6954.

నిన్నరాత్రి దాడిలేదు

లండను, జనవరి 21:—

నిన్నరాత్రి బ్రిటనుమీద ఒక్కవిమానమైనా దాడిచేయలేదు. అందుచేతనే సైమానిక మంత్రివర్గం యేమీ వార్తలు లేవని ప్రకటించారు.

ఆల్బేనియాలో ఫిరంగియుద్ధం

ఇటాలియను ఫిరంగిదళముల నిరుపయోగం

గ్రీకులు ముందుకు నెమ్మదిగా నడుచుచుండుట

ఇటాలియను జలాంతర్గామిని ముంచుట

లండను, జనవరి 21:—

వాతావరణస్థితి కొంచెం బాగుపడినందున, ఆల్బేనియా యుద్ధరంగమధ్యమున వేసవితో ప్రారంభమయిన శతఘ్ని ద్వంద్వ యుద్ధము దినమంతా జరిగింది. అని ఏథెన్సు రేడియో తెలుపుచున్నది. అనేక శత్రు ఫిరంగిదళముల నోళ్లను గ్రీకుశతఘ్నులు మూయించినవని చెప్పారు. ఆప్రాంతమున యుద్ధంజరిగేచోటనున్న కొండలలో దట్టమైన మంచు ఆవరించియున్నది. అయినా గ్రీకులు తామే ముందుయుద్ధం ప్రారంభిస్తూ, శత్రువును రక్షితస్థానములనుండి తరిమివేయుచున్నారు.

దక్షిణరంగంలో, చిమ్రాకు ఆవల ఇటాలియను కందకములలోనుండు బాంబుసు ఫిరంగి గ్రీకుసైనికులు చుట్టుముట్టి పట్టుకొన్నారు. అనేకమంది ఖైదీలను పట్టుకొన్నారు.

కోస్తాప్రాంతమున శత్రువు సముద్రమునుండి, ఆకాశమునుండి దెబ్బతీస్తున్నా, గ్రీకు పదాతిదళము తుపాకిమొనతో శత్రుసైన్యములను తరిమివేసి, అంగుళము అంగుళముగా ముందుకు సాగి, నడచుచున్నది.

ఇక్కడకూడా, శత్రువిమానదాడులు జరుగకుండా గ్రీకువిమానములు ఆపిఉంచగలిగినది. ఇటాలియను కాన్వాయీలను వెంటాడి, బాంబులువేసి, మరఫిరంగులు ప్రేల్చగలిగినవనికూడా ఏథెన్సురేడియో తెలిపినది.

ఇటాలియను జలాంతర్గామిని ముంచుట

లండను, జనవరి 20:—

గ్రీకు జలాంతర్గామి రక్షణలు ఒక ఇటాలియనుజలాంతర్గామిని ముంచినవని గ్రీకు నౌకామంత్రి ప్రకటించినట్లు ఏథెన్సురేడియో తెలిపినది.

బ్రిటిషు-ఇటాలియను విమానయుద్ధం

ఏథెన్సు, జనవరి 20:—

ఇవాళ (సోమవారం) ఏథెన్సురేవుఅయిన పిరయస్‌పై దాడిజరుపవచ్చిన ఇటాలియన విమానములను బ్రిటిషు పోరాటవిమానములు ఎదుర్కొని, యుద్ధంజేసి, ఒక శత్రు బాంబరును కూల్చి, మరొకదానికి నష్టం కలిగించినని బ్రిటిషు అధికారప్రకటన తెలుపుచున్నది.

ఒక బ్రిటిషువిమానము నేలకుదిగునప్పుడు పడి మండిపోయింది.

గ్రీకు అధికారప్రకటన

ఏథెన్సు, జనవరి 21:—

అక్కడక్కడ జయప్రదమైన ప్రక్రియలు జరిగినవి. ఖైదీలు, బాంబసు ఫిరంగులు, ఆయుధములను పట్టుకొన్నారని సోమవారంరాత్రి గ్రీకు వైన్యాధికారప్రకటన తెలుపుచున్నది.

దక్షిణఇటలీపై బాంబులు

రోము, జనవరి 20:—

ఇవాళ(సోమవారం)వేకువన "శత్రువిమానములు దక్షిణఇటలీలో ఒకచోటిపై బాంబులు వేసిన"వని ఇవాళటి ఇటాలియన హైకమాండువారు తమప్రకటనలో ఒప్పుకొన్నారు.

రుమేనియాలో జర్మను ప్రముఖుని హత్య

గ్రీసుదేశస్థులపై నియమములు

బెల్‌గ్రేడ్, జనవరి 21:—

రుమేనియాలో జర్మను మిలిటరీమిషనుధ్యక్షుడగు మేజర్ డోరింగు కాల్చి చంపబడెను. ఈ సైనికరాయబారవర్గమువారు బసచేసియున్న బుఖారెస్టులో ఎంబాసీడర్ హోటలు యెదురుగా ఈహత్య జరిగెను. హంతకుడు రివాల్వరుతో 5 బారులు కాల్చెను. ఈ సందర్భమున ఒక గ్రీసుదేశస్థుడు అరెస్టు చేయబడెను. ఈ హత్యకు రాజకీయకారణములు లేవనియు, హోటలులో తగాదాలాడుకొనినందువలన యిది జరిగెననియు పోలీసు లనుచున్నారు. ఐనను గ్రీసుదేశస్థు లెవ్వరు నేటినుండియు రుమేనియా రాకూడదు, పోకూడదని ఉత్తరువులు గావింపబడినవని స్థిరపరుపబడనివార్తలు తెలుపుచున్నవి.

జపాను విదేశాంగ విధానము ప్రపంచ శాంతికే!

పార్లమెంటులో విదేశాంగమంత్రి మట్సుకాగారి వివరణము

అమెరికా సంయుక్తరాష్ట్రములకు హెచ్చరిక

ఈస్టిండీసు ఫ్రెంచి ఇండో-చీనాలలో జపాను ప్రమేయము

ఆక్సిస్ రాజ్యములతో సన్నిహిత సంబంధము

తూర్పు ఆసియాదేశముల క్షేమమును రక్షించు విధి జపానువారిదను విషయమును అమెరికావారు గ్రహింపకున్నారు. శాంతిని రక్షించుటకు తమకు గల బాధ్యతను అమెరికావారు గ్రహింపవలెను. భగవద్భక్తితో పాపభీతితో అమెరికావారు తమ వైఖరిని విమర్శించుకొనవలెను. అట్లుగాక ఐరోపియాయుద్ధములో అమెరికా చేరుచో జపాను సూటిచేరవలసియుండును. అప్పుడు నాగరికతయే సమూలముగా నాశనమగును.— అని విదేశాంగమంత్రి చెప్పెను.

టోకియో, జనవరి 20:—

నెదర్లాండ్సు ఈస్టిండీసు, ఫ్రెంచి ఇండో చీనాలతో జపాను సన్నిహితసంబంధము, ఫ్రెంచి ఇండో చీనా-తాయ్‌లాండు తగాదాలో జపాను ప్రమేయము నేడు జపాను పార్లమెంటులో విదేశాంగమంత్రి మట్సుకాగారిచే స్పష్టపరుపబడెను. జపాను విదేశాంగవిధానమును విదేశాంగమంత్రి సర్వత్రా సుముఖముగా వివరించుచు, దూరప్రాచ్యదేశములలో స్థిరత్వ మేర్పడుటకు జపాను వారు కృతనిశ్చయులై యుండిరని చెప్పెను. నెదర్లాండ్సు ఈస్టిండీసు, ఫ్రెంచి ఇండో చీనాల విషయమై ప్రస్తావించుచు, ఈ దేశములకును, జపానుకును వైసర్గికమగు సంబంధము లుండెననియు, ఈ సంబంధములు అభివృద్ధియగుటకు కల ఆటంకములను తొలగించి, ఇరుపక్షపారుసువారి కుంజవలసిన అనుకూల భావము కలుగజేయుటవసరమనియు ఆయన చెప్పెను. ఇండో చీనాతో రాయబారములు టోకియోలో మిత్రభావమున జరుగుచుండెను. తాయ్‌లాండు ఇండోచీనా తగాదా విషయమై ప్రస్తావించుచు హరింపబడిన తమ రాజ్యమును సంపాదించుకొనుటకు తాయ్‌లాండు ప్రజలుద్యుక్తులై యుండిరనియు, తూర్పుఆసియాకు నాయకమణియగు జపాను యిట్టిసగతాలో ఉదాసీనభావము వహింపజాలదనియు, ఈ తగాదా త్వరలో పరిష్కారమగుగాక యనియు ఆయన చెప్పెను.

అమెరికాకు హెచ్చరిక

"జపానుకు విమానములు, ఆయుధములు, మందుగుండు, విమానములకు కావలసిన నూనె, ఇతర ముఖ్య యుద్ధసామగ్రిని అమెరికావారు నిషేధించుచున్నారు. జపాను వర్తకమునకు బ్రిటిషు అధినివేశములు కాలనీలు అనేకవిధముల ఆటంకములు కలిగించుచున్నవి. ఇట్టి ఆటంకములు జరిగినప్పుడెల్ల జపానువారు తమ అసమ్మతి తెలిపియుండిరి. కాని యిటీవల ఈపనులు చాలహెచ్చుటచే తమ దేశమును బాగుగా రక్షించుకొనుదేర్పాటులు చేసికొనుటతప్ప జపానుకు ప్రత్యామ్నాయం కనబడుటలేదు. ఆసియా తూర్పు దిశనున్న దేశముల క్షేమమును కనిపెట్టియుండుట జపానువారి ప్రత్యేక విధ్యుక్తమని యునైటెడ్ స్టేట్సువారు గ్రహింపజాలకపోయిరి. తమ రక్షణలో ప్రథమపంక్తిని పసిఫిక్ మహాసముద్రమునకు నుంచవలెననియు, పశ్చిమమున తూర్పు పసిఫిక్ సముద్రమునందు మాత్రమేగాక చీనా దక్షిణ సముద్రములవరకు వ్యాపింపవలె ననియు అమెరికా కోరుచున్నట్లున్నది. నిజముగా అమెరికావారు ఈ విధముగానే తలచుచున్నది పక్షపాత భూయిష్ఠమైనదని చెప్పకతప్పదు. ఈ వైఖరి ప్రపంచ శాంతికి సాధనము కాజాలదు. అమెరికావారిట్టి వైఖరినే అవలంబించుచో జపాను అమెరికా మిత్రభావమునకు మాత్రమేగాక, పసిఫిక్కు నందు శాంతికిని, ప్రపంచ శాంతికినిగూడ భంగకరమగునని నేను స్పష్టముగా చెప్పగలను. ప్రపంచ శాంతిని రక్షించు విషయమున అమెరికావారు తమ బాధ్యతలను గ్రహించి, భగవద్భక్తితోను, పాపభీతితోను తమ చర్యలను విమర్శించుకొని, ఇదివరకు అవలంబించుచుండిన చర్యలను రద్దుచేసుకొని నాగరికతకు కలుగనున్న ఉపద్రవము తొలగించెదరుగాక యని కోరుచున్నాను. ఇట్లుగాక, దురదృష్టవశమున అమెరికా ఐరోపాయుద్ధములో తన్నుగొని, జపానుగూడ ఆయుద్ధములో తన్నుగొన్నయెడల మరియొక ప్రపంచయుద్ధము, పేరుకు మాత్రముగా నిజముగానే ప్రపంచయుద్ధము జరుగవలసివచ్చును. ఇట్టి యుద్ధము నాగరికతనే సమూలముగా భేదించును. తూర్పుఆసియా దేశక్షేమమును రక్షించుటకు మాత్రమేగాక, ప్రస్తుతయుద్ధము నిష్పక్షపాతంచేయుటకు మూడు రాజ్యములు ఒడంబడిక చేసికొనబడెను. ఈయుద్ధమును సాధ్యమైనత్వరలో ఆపుటకు మనము ప్రయత్నింపవలెను. ఇట్టియుద్ధము ముందు జరుగకుండుగూడ మనము ప్రయత్నింపవలెను.

చీనా వ్యవహారము

నాన్కింగ్ కేంద్రీకరణ పరిపాలనమును మట్సుకాగారు తీవ్రముగా ఖండించుచు చీనాకు, బ్రిటిషువారును, అమెరికావారు నిచ్చిన ఋణములవిషయమై ప్రస్తావించెను. ప్రస్తుత అంతర్జాతీయ స్థితిగతులలో బ్రిటను అమెరికాదేశములు చీనాకు సహాయము చేయగలుగునా యను విషయము సందేహాస్పదమని ఆయన చెప్పెను.

ఆక్సిస్‌తో సంబంధము

ఆక్సిస్ రాజ్యముల విషయమై ప్రస్తావించుచు, జర్మనీ-ఇటలీలతో జపానువారి సంబంధములు రాజకీయముగా, సైనికముగా, ఆర్థికముగా, వైజ్ఞానికముగా సన్నిహితమగుచుండెనని ఆయన చెప్పెను. జపాను-ఆక్సిస్ ఒడంబడికయందలి మూడవ ఆర్టికిలు ననుసరించి యిప్పుడు యుద్ధములో చేరని మూడవ రాజ్యమేదైనను జర్మనీపైకిగాని, లేక ఇటలీపైకి గాని వచ్చినచో జపాను జర్మనీ, ఇటలీలకు సహాయము చేయవలసియున్నది. అని ఆయన చెప్పెను. ఆక్సిస్ రాజ్యములమధ్య అనుకూలభావ ముండుచో పెసిఫికులో శాంతి యేర్పడు నవకాశముండును అని ఆయన చెప్పెను.

సోవియటు యూనియనువారితో కలసియుండిన దురభిప్రాయములను తొలగించి, జపాను, రష్యా సంబంధములను పూర్తిగా మార్చుటకు ప్రయత్నములు జరుగుచుండెనని ఆయన చెప్పెను.

మాంచుకో - మంగోలియా సరిహద్దులను నిర్ణయించుటకును, ఫిషరీసు, ఉత్తర సాఖలీనులో జపానీసు కన్సెషనుల విషయమై ఆయన ప్రస్తావించుచు ఈ సమస్యలు చాలవరకు పరిష్కార మయ్యెనని చెప్పెను. (రూటర్)

లండను అమెరికా మంత్రి, రాయబారి

రూజ్వెల్టు అధ్యక్షనిర్ణయము

న్యూయార్కు, జనవరి 21:—

లండనులో మంత్రిని, రాయబారిని కూడా నియమించేట్లు రూజ్వెల్టు అధ్యక్షుని ఉద్దేశమని వాషింగ్టను నుండి రూఢిగా తెలిసినట్లుగా న్యూయార్కు టైమ్సు ప్రకటించుచున్నది. బ్రిటనుకు సహాయం చేయటానికి యీ అసాధారణ కార్యవిధానాన్ని అనుసరిస్తున్నట్లు ఆ పత్రిక వ్రాసినది. ఆ మంత్రి రక్షణనిర్మాణ సమస్యలను బాగా తెలిసి ఉన్నవారై ఉండురనియు, ఆయన గాని రాయబారిగాని రాజ్యతంత్రజ్ఞులు కలవారుగా ఉండరనియు తెలియుచున్నది.

ఫ్రెంచి — తాయిలాండు యుద్ధము

సింగపూరు, జనవరి 20:—

ఫ్రెంచివారికిని, తాయ్‌లాండువారికిని జరిగిన యుద్ధములో లావోటు పిక్కెటు అను ఫ్రెంచి త్రోయిజరును తాము స్వాధీనపరచినదనియు, ఫ్రెంచి సాకాదళమునకు నాయకత్వము వహించిన యుద్ధనౌక నష్టపడిపోయినదనియు, ఫ్రెంచి సేనలు ఓడింపబడినదనియు, తమ సేనలకు కొలదినష్టము మాత్రమే కలిగెననియు తాయ్ రాయబారవర్గము వారు ప్రకటించిరి.

ఇది యిట్లుండ, తాము రెండు తాయ్ యుద్ధనౌకలను ముంచి మరియొక యుద్ధనౌకను నష్టపరచినదనియు, తమకేమి నష్టము కలుగలేదనియు, ఫ్రెంచివారు ప్రకటించుచున్నారు. తాయ్ సైనికులు జపానుకు రిమోటీయబడిరి. తాయ్ శిబిరములు బాంబుదాడులకు అగ్ని ప్రకటన తెలుపుచున్నవి.

ప్రజాస్వామికం అంతరింపదు

తద్రక్షణకై ఎట్టి త్యాగములకైనను సిద్ధము కావలెను

అమెరికనులకు రూజ్వెల్టుగారి శంఖారావము

ప్రజాస్వామికవాంఛ ప్రతి జాతియొక్క ఆంతరంగిక తత్వము

దానిని నిర్మూలించటం అసంభవము

ప్రమాణస్వీకరణ సమయమున రూజ్వెల్టుగారు రుపన్యసించుచు, ప్రజాస్వామికమును నిలుపబెట్టుకొనవలెనను వాంఛ అన్ని జాతులలోను అంతర్గతమై యుండు తత్వమనియు, దానిని నిర్మూలించుట ఎవ్వరి తరముకాదనియు చెప్పిరి. ప్రజాస్వామికమునకు అంత్యదశ ప్రాప్తించినదని వారికి బదులు చెప్పుచు న్యాయమను సూత్రములమీద ఆధారపడియున్న ప్రజాస్వామికపద్ధతికి ఎన్నడును నాశన ముండదనిరి.

ప్రజాస్వామికమును రక్షించుటకు ఎట్టి త్యాగములైనను చేయవలె ననియు, లేకున్నచో ముప్పు కలుగుననియు తమ దేశీయులను గట్టిగా హెచ్చరించిరి.

వాషింగ్టను, జనవరి 20:—

అమెరికా సంయుక్తరాష్ట్ర అధ్యక్ష పదవిని మూడవమారు స్వీకరించుచు రూజ్వెల్టుగారు ప్రమాణముచైకొనిరి. ఉపాధ్యక్షులను హెన్రీవాలస్ గారంతకుముందే ప్రమాణముచైకొనిరి.

ప్రజాసమూహము

ఈ మహోత్సవమును తిలకించుటకు కొన్నిరోజులనుండియు అమెరికా సంయుక్తరాష్ట్రముల ముఖ్యపట్టణమగు వాషింగ్టనుకు జనము ప్రవాహమువలె వచ్చుచుండెను. సూర్యుని అరుణకిరణములచే ఆవృతమయిన సుందరమగు భవనములో ప్రమాణస్వీకరణమహోత్సవము జరిగెను.

ప్రపంచశాంతికై ప్రార్థన

రూజ్వెల్టుగారు రెచ్చిటికి రాకముందు కుటుంబసహితముగా చర్చికి పోయి ప్రపంచశాంతికొరకును, అమెరికా స్వాతంత్ర్యముకొరకును జరిగిన ప్రార్థనలో పాల్గొనిరి. అనంతరము వైటుహౌసుకు తిరిగివచ్చిరి. ఆ చర్చినుండి వాషింగ్టనుకు వారు వచ్చునపుడు త్రోవపొడుగున నున్న జనమున కంతులేదు. 75 వేల మందికి తక్కువ ఉండరు. గొప్ప పోలీసుదళము, రహస్యపోలీసుదళము రక్షణగా రూజ్వెల్టుగారి వెంట వచ్చెను. రూజ్వెల్టుగారితో ప్రతినిధులసభ అధ్యక్షులగు రేబర్న్ గారును, సెనేటు సభ్యప్రముఖులగు బార్క్లీ గారును కూడ నుండిరి. రూజ్వెల్టు సతి వేరొక కారులో వచ్చుచుండెను. మూడవకారులో వాలస్ గారు అనుగమించుచుండిరి. నాలుగు పెద్దట్రక్కులు విమానవిధ్వంసకఫిరంగులను మరఫిరంగులను మోసికొనివచ్చుచుండెను.

ప్రమాణస్వీకరణము

ప్రధానన్యాయమూర్తి హ్యూస్టన్ గారు ప్రమాణపత్రమును చదివి వినిపించగా రూజ్వెల్టుగారు వారు చదివినదానిని ఉచ్చరించుచు ప్రమాణముచైకొనిరి. బయటనుండి వచ్చి పట్టణముయొక్క హోటళ్లలోను వసతిగృహములలోను గుమిగూడి యున్న జనసమూహము నేడు తెల్లవారుజామునే లేచి ఈమహోత్సవమును తిలకించుటకై వచ్చెను. ప్రత్యేకముగా నిండుకైకనడానుండి వచ్చినవారు చాలామంది గలరు. రైళ్ళలో వచ్చినవారికి రైల్వే అధికారులు రైల్వేయార్డులలో నివసించుటకు తగిన ఏర్పాట్లు చేయవలసివచ్చెను. నగరములో ఎచ్చటను నివసించుటకు వారికి తావుదొరకలేదు.

రూజ్వెల్టుగారి తల్లిగూడ మహోత్సవమును తిలకించెను. పతాకలచే అలంకరింపబడిన మందిరమొకటి రూజ్వెల్టుగారి కుటుంబసుఖము ప్రత్యేకముగా నిర్మింపబడెను.

రూజ్వెల్టుగారు ప్రమాణస్వీకరణ సమయమునయోచనామగ్నులై యుండిరి. ప్రమాణము స్వీకరించగానే వారు గుమిగూడి యున్న ప్రజలకు చేసిన ఉపన్యాసములో వారు వాక్యములను పట్టుదలతో గట్టిగా ఒత్తి చెప్పుటను బట్టి వారి మనస్సు మహోత్సవ విశేషములందు గాక ప్రజాస్వామిక రక్షణ మహాభార నిర్వహణమందే నిమగ్నమై యుండె నని తేటతెల్లమయ్యెను.

ఉపన్యాసానంతరము మిత్రుల కరగ్రహణము గావించి కులాసాగా కొంతకాలము గడపి వైటుహౌసుకు తిరిగి వచ్చిరి.

రూజ్వెల్టుగారి ఉపన్యాసములో ఈ వాక్యములు:—

"మనము వేరుకొంజనవేయునది లేదు. ఈ సమయమున మిన్నకయుండజాలము."

రూజ్వెల్టుగారి ఉపన్యాసము

ఉపన్యాసములో వారు తెలిపిన విషయములు:—

"ఇట్టి సమయములందు ప్రతిమారును అమెరికా సంయుక్తరాష్ట్రప్రజలు తమ దేశముకొరకు సర్వధారపోయుటకు తమ దీక్షను బలపరుచుకొందురు. మనజాతిని మన సంస్థలను బయటనుండి వచ్చు ఉపద్రవమునుండి రక్షించుట ప్రస్తుత కర్తవ్యమై యున్నది. పరిస్థితులు త్వరితగతి మార్పు పొందుచున్నసమయమున ఒకనిమిషము యోచనా నిమగ్నులమై ప్రపంచ చరిత్రలో మనకెట్టి స్థానమున్నది, మన మిప్పుడేమి చేయుచున్నాము, ఏమి చేయవలెన అని విచారించుకొనవలసియున్నది. అట్టి విచారణ చేయక కార్య రహితులమైయూరకున్నచో ముప్పు కలుగును.

ప్రజా స్వామికము అంగీకరించదు

వ్యక్తియొక్క జీవితకాల పరిమితి 70 ఏళ్లు. ఒక జాతియొక్క జీవితకాలము అవిధముగా పరిమితము కాదు. ఎంతకాలము సజీవముగా నుండవలచునో అంతకాలము సజీవముగా నుండును. దృఢనిశ్చయము మాత్రమవసరము. కొందరి సిద్ధాంతమును నమ్మకము. అనేక జాతులనుసరించుచున్న ప్రజాస్వామిక ప్రభుత్వ పద్ధతికి, ప్రజాస్వామిక జీవితవిధానమునకు అంత్యకాలము ప్రాప్తించినదనియు, ఏదోవిధముగ అంతరించి తీరుననియు, స్వాతంత్ర్యము నశించి ప్రపంచములో నిరంకుశత్వము బానిసతనము, ప్రబలురోజులు వచ్చినవనియు వారినమ్మకము. ఏలయిట్లు జరుగవలె ననుటకు కారణము తెలుపగలుగుట లేదుగాని ఇట్లు జరుగునని మాత్రము పట్టుదలతో చెప్పుచున్నారు.

ఇట్లు జరుగుననుట నిజము కాదని అమెరికావాసులకు రూఢిగా తెలియును.

ప్రజాస్వామికము ప్రపంచములో విస్తరించుచున్నది

ప్రజాస్వామికము మరణదశలో లేదు. యెందుకనగా అది పెరుగుచున్నది. వృద్ధియగుచున్నది. యెన్నటికిని దానికి మరణము లేదు. ఏలనగా వ్యక్తిస్వాతంత్ర్యము దానికి పునాది. స్వాతంత్ర్యము కల వ్యక్తులు కలిసి, తమలో అధికసంఖ్యకులనిర్ణయము ప్రకారము వ్యవహారములు సాగించుటకే ప్రజాస్వామిక మని పేరు. ఈ ప్రజాస్వామిక సిద్ధాంతము దాక్షిణ్యయుతమైనది, నాగరికమైనది, అజేయమైనది. ఇట్టి సంతృప్తికరమగు సాంఘిక వ్యవస్థ పడిపోవుట కవకాశ మేమి కలదు? కొంచెము పరిశీలించినచో ప్రజాస్వామిక తత్వము అన్ని ఖండములలోను ప్రాకి విస్తరించుచున్న సంగతి తెలియనగును.

వ్యక్తివలెనే జాతికి గూడ మనస్సు అనునది గలదు. ఆ మనస్సు ఇతర జాతుల వ్యవహారములను తెలిసికొనుచుండుట అవసరము ఈమనస్సు ప్రపంచములోగల ఇతరజాతుల కష్టసుఖములను గుర్తెరుగగలదు. వ్యక్తులోపల అవినాశియగు సత్తువు ఏరీతిగా నుండునో, జాతులలో అంతర్గతమునగు శాశ్వతమగు వస్తువొకటుంది. అది జాతియొక్క వివిధ భాగములయొక్క కూటమి మాత్రమేకాదు. అంతకన్న గొప్పది. ఒక్కమాటలో చెప్పవలెనన్నచో, దానిని అమెరికా దేశీయులదృఢవిశ్వాసమని చెప్పవచ్చును. ప్రజాస్వామికము అంతరింపదని వారివిశ్వాసము. ప్రజాస్వామికము నిన్న నేడు తయారయినదికాదు. అది శతాబ్దముల తరబడి జరిగిన ప్రయత్నములయొక్క సత్ఫలితము. ప్రజాస్వామిక నిర్మాణయత్నము మనుష్య సృష్టితో ప్రారంభమైనది. చరిత్రప్రారంభమయినకాలములోను, మధ్యకాలములోను గూడ ఇట్టిప్రయత్నమే కనుపించును. బ్రిటిషురాజు ప్రజలతో చేసికొన్న ఒడంబడికయగు మాగ్నాకార్టా ఇట్టిప్రయత్నమువల్ల కలిగిన ఫలితమే.

అమెరికా సంయుక్తరాష్ట్రంలో ప్రజాస్వామికముయొక్క వృద్ధి

మొట్టమొదట యూరోపుఖండమునుండి నిర్మానుష్యమగు ఈదేశమునకు లేచి వచ్చుటకు లక్షలకొలది జనము ప్రేరేపించినది, పాంతదేశములలోకన్న స్వాతంత్ర్య ప్రజాస్వామికసూత్రముల నిచ్చట అమలు జరుపుటకు ఎక్కువ అవకాశ ముండునను ఆశయే. వారి ఆశయము సఫలమగుచున్నది. ఈ దేశములో ప్రజాస్వామికముయొక్క స్వరూపము, ఒకతరములోకన్న ఇంకొకతరములో అభివృద్ధియై రానురాను విస్పష్టమగుచున్నది. కాని ఇంకను అభివృద్ధి కవకాశము గలదు. దేశసంపద కనుగుణముగా ప్రతిపౌరుని విద్యావంతుని చేయుటకు, దేశమున కెక్కువ నిద్రత సమకూర్చుటకు, ఇంకను ఎక్కువ ప్రయత్నము జరుగవలసియున్నది. ఇది మాత్రము చాలదు. జాతిలో అంతర్గతమైయున్న శాశ్వతవస్తువు విరాళిలుగుటలు చేయుట చాలాముఖ్యము.

జాతియొక్క దేహమును మనస్సును వెలించుచున్న శాశ్వత వస్తువను స్వాతంత్ర్యవాంఛ ప్రపంచములో ఇతరభాగములలో అణచివేయబడినది. గాని ఈదేశములో మాత్రము అడ్డులేకుండ వెలుపుచున్నది. ప్రతిదినము మనకు ఊరట ధైర్యము కలిగించుచున్నది, ఈ స్వాతంత్ర్యవాంఛయే. ఈ సంగతి మనము సరిగా గ్రహింపకపోవచ్చును. ప్రపంచములో ఇతర ఖండములలోను, ఈవాంఛ కొంతవర కణచివేయబడినను, బ్రహ్మాండముగ విజృంభించుటకు తరిచేచియున్నది.

మన దేశమునకు వెనుకటి అధ్యక్షులగు వాషింగ్టనుగారు 1789 లో ఉపన్యసించుచు పవిత్రమగు స్వాతంత్ర్యాగ్ని చల్లార కుండ కాపాడవలెనని హెచ్చరించిరి. ఈ పవిత్రాగ్నిని మనము కోల్పోవుచో, మనఅవిశ్వాసములో దాని దీప్తిని కప్పివేయుచో, వాషింగ్టను గారు మనకు చూపినత్రోవను నడుచుట వల్ల కలుగు మహత్తర ఫలములను కోల్పోయినవార మగుదుము.

ప్రజాస్వామిక రక్షణకు సర్వము త్యాగము చేయవలెను

ప్రజాస్వామిక రూపమగు స్వాతంత్ర్యమును రక్షించుటకు ఎట్టి త్యాగములకైనను సిద్ధపడవలెను. ముందెన్నడు ఎదుర్కొనని కష్టములు నెదుర్కొనవలెను. మనము వెనుకంజవేయము. ఈసమయమున మిన్నకుండజాలము. ధైర్యముతో ముందుకు నడచి భగవంతుని దయవలన ఆశయమును సాధించి తీరెదము."

ఒకయువకుని అరెస్టు

రూజ్వెల్టుగారి ఉపన్యాసము ముగియు సమయమున, నుండ్లతోనింపిన రివాల్వరు పట్టుకొని ఇటు నటు తిరుగుచున్న ఒక యువకుని పోలీసువారు అరెస్టుచేసిరి. అయనపేరు జెవడో తెలియలేదు. అతనిని పరిశీలన నిమిత్తం ఆసుపత్రికి తీసికొనిపోయిరి.

స్వీడెను తాటస్థ్యము

విదేశాంగ మంత్రి ప్రకటన

స్టాకుహోం, జనవరి 20:—

నిన్న (ఆదివారం) ఉపన్యసిస్తూ, స్వీడెను కచ్చితమైన తాటస్థ్య విధాన మవలంబించునని మళ్లీ విదేశాంగ మంత్రి గ్వెంథర్ ధ్రువపరిచాడు.

నార్వే, డెన్మార్కులలో జరిగిన సంగతుల బట్టి, పడమటి దేశాలతో వ్యాపారము ఇంచుమించు ఆగిపోయింది. ఇటీవల ఒడంబడికల ద్వారా సోవియటు యూనియను, జర్మనీ, ఇటలీలతో వ్యాపారము చాలా ఎక్కువయినా, పడమటితో, ముఖ్యముగా సముద్రతీరపు మార్కెట్లతో, సంబంధము పోవుటవల్ల కలిగిన నష్టానికి అది పూర్తి పరిహారము కాజాలదు, అని అతడన్నాడు.

రష్యాకు హంగేరి రాయబారవర్గము

లండను, జనవరి 21:—

హంగేరీ-రష్యాల మధ్యసరాసరి ప్యాసెంజరు, గుడ్సుబండ్లు నడచునట్లు చూచుటకును, టెలిగ్రాఫు, టెలిఫోను సంబంధములు నేర్పరుచుటకును హంగేరీ రాయబారవర్గము నేడు మాస్కోకు బయలుదేరి వెళ్లెను.

రొమేనియాలో తిరుగుబాటు

ప్రభుత్వమునకు ప్రతికూలాందోళన

ఉభయత్ర జననష్టము

జర్మను లెక్కువమంది చంపబడుట

రొమేనియాకు-బల్గేరియాకు సంబంధాలు తెగిపోయినవి

సోఫియా, జనవరి 21:—

నిన్న సోమవారం బుఖారెస్టులో పెద్ద కల్లోలం బయలుదేరింది. అది రొమేనియా అంతా వ్యాపించేటట్లున్నది. ఆ కల్లోలంలో జర్మనులు చాలామంది చచ్చిపోయినారు. ఉభయపక్షాలవారికి దెబ్బలు తగిలినట్లున్నది. ప్రస్తుతపరిస్థితి యెట్లాఉంది చెప్పటానికి వీలులేదు. రుమేనియాకు బల్గేరియాకు ఉండేవార్త శ్రవణాది సంబంధాలన్నీ తెంపివేసారు.

ఇట్లా తిరుగుబాటు జరిగిందని యివ్వాళ ఉదయం బల్గేరియా పత్రికలలో ప్రచురించారు. మొదటిసారి కమ్యూనిస్టు ఐరన్‌గార్డులలో కొందరు ప్రస్తుతము రుమేనియా ప్రభుత్వాన్ని, జర్మనులను పడగొట్టటానికి యీ విధంగా తిరుగుబాటు లేవదీసారని ఆ వార్తలలో ఉంది.

బ్రిటను పై శత్రువిమానదాడి

సౌతాంప్టను పట్టణమును తగులబెట్టు యత్నము వ్యర్థమగుట

అయిదు శత్రుబాంబర్లను

ఆదివారంరాత్రి కూల్చబడుట

డిసెంబరులో

సివిలియను ప్రజానష్టం వివరాలు

లండను, జనవరి 20:—

(రాత్రిలో ఆలస్యమయింది)

రాత్రి లండను ప్రాంతములోను, దక్షిణ, నైఋతి ఇంగ్లాండులో కొన్నిచోట్ల శత్రువిమానములు బాంబులను వేసినవని ఒక ప్రకటన తెలుపుచున్నది. నష్ట మెక్కడా ఎక్కువగాలేదు. జననష్టము బహుస్వల్పము. ఉదయం తొలిఘడియలోనే దాడులు ముగిసినవి. దక్షిణమున ఒక పట్టణమున అనేక మంటలు బయలుదేరినవి. కాని వాటి నన్నిటినీ త్వరలో చల్లార్చారు.

సౌతాంప్టనును తగులపెట్టు యత్నము

నిన్నరాత్రి జర్మను విమానములు సౌతాంప్టనుపై ముఖ్యంగా గురిపెట్టినవి. దాడి తీవ్రంగా జరగలేదు గాని, జరిగినంతసేపు శత్రుబాంబర్లు ఆ పట్టణమును తగులబెట్టుటకు పట్టుదలగా ప్రయత్నించినవి. అగ్నిరక్షకులు అలస్యంలేకుండా అనేక వందల చిచ్చుబాంబులను అణచివేసిరి.

అయిదు శత్రుబాంబర్లను కూల్చుట

ఆదివారంరాత్రి ఇంగ్లాండుపై జరిగిన దాడులలో అయిదు శత్రుబాంబర్లు నాశనమైనట్లు బడినవని ఇప్పుడు తెలిసింది. వాటిలో నాలిగింటిని విమానఘ్న శతఘ్నులు బలిగొన్నవి.

సివిలియను ప్రజానష్టం లెక్క

డిసెంబరు మాసంలో ఇంగ్లాండుపై విమానదాడులలో కలిగిన జననష్టం:— హతులు 3793 మంది, క్షతులు (ఆస్పత్రిలో చేరినవారు) 5044.

హతులలో 1484 మంది స్త్రీలు, 521 మంది పిల్లలున్నారు.

క్షతులలో స్త్రీలు 1775 మంది, పిల్లలు 307 మంది. ముందునెలల లెక్కలుచూస్తే, హతుల సంఖ్య డిసెంబరులో తగ్గింది.

హతులు:—సెప్టెంబరులో 6954, అక్టోబరు 6334, నవంబరు 4588.

క్షతులు:— సెప్టెంబరు 10615, అక్టోబరు 8695, నవంబరు 6954.

నిన్నరాత్రి దాడిలేదు

లండను, జనవరి 21:—

నిన్నరాత్రి బ్రిటనుమీద ఒక్కవిమానమైనా దాడిచేయలేదు. అందుచేతనే నైమానిక మంత్రివర్గం యేమీ వార్తలు లేవని పకటించారు.

ఆల్బేనియాలో ఫిరంగియుద్ధం

ఇటాలియను ఫిరంగిదళముల నిరుపయోగం

గ్రీకులు ముందుకు నెమ్మదిగా నడుచుచుండుట

ఇటాలియను జలాంతర్గామిని ముంచుట

లండను, జనవరి 21:—

వాతావరణస్థితి కొంచెం బాగుపడినందున, ఆల్బేనియా యుద్ధరంగమధ్యమున వేకువతో ప్రారంభమయిన శతఘ్ని ద్వంద్వ యుద్ధము దినమంతా జరిగింది. అని ఏథెన్సు రేడియో తెలుపుచున్నది. అనేక శత్రు ఫిరంగిదళముల నోళ్లను గ్రీకుశతఘ్నులు మూయించినవని చెప్పారు. ఆ ప్రాంతమున యుద్ధంజరిగేచోటనున్న కొండలలో దట్టమైన మంచు ఆవరించియున్నది. అయినా గ్రీకులు తామే ముందుయుద్ధం ప్రారంభిస్తూ, శత్రువును రక్షితస్థానముల నుండి తరిమివేయుచున్నారు.

దక్షిణరంగంలో, చిమ్రాకు ఆవల ఇటాలియను కందకములలోనుండు బొంబసు ఫిరంగి గ్రీకుసైనికులు చుట్టుముట్టి పట్టుకొన్నారు. అనేకమంది ఖైదీలను పట్టుకొన్నారు.

కోస్తాప్రాంతమున శత్రువు సముద్రము నుండి, ఆకాశమునుండి దెబ్బతీస్తున్నా, గ్రీకు పదాతిదళము తుపాకిమొనతో శత్రుసైన్యములను తరిమివేసి, అంసుశము అంసుశముగా ముందుకు సాగి, నడచుచున్నది.

ఇక్కడకూడా, శత్రువిమానదాడులు జరుగకుండా గ్రీకువిమానములు ఆపిఉంచగలిగినది. ఇటాలియను కౌన్సాయీలను వెంటాడి, బాంబులువేసి, మరఫిరంగులు ప్రేల్చగలిగినవనికూడా ఏథెన్సురేడియో తెలిపినది.

ఇటాలియను జలాంతర్గామిని ముంచుట

లండను, జనవరి 20:—

గ్రీకు జలాంతర్గామి రక్షణలు ఒక ఇటాలియనుజలాంతర్గామిని ముంచినవని గ్రీకు నౌకామంత్రి ప్రకటించినట్లు ఏథెన్సురేడియో తెలిపినది.

బ్రిటిషు-ఇటాలియను విమానయుద్ధం

ఏథెన్సు, జనవరి 20:—

ఇవాళ (సోమవారం) ఏథెన్సులేవుఅయిన పిరయస్‌పై దాడిజరుపవచ్చిన ఇటాలియన విమానములను బ్రిటిషు పోరాటవిమానములు ఎదుర్కొని, యుద్ధంజేసి, ఒక శత్రు బాంబరును కూల్చి, మరొకదానికి నష్టం కలిగించినవని బ్రిటిషు అధికారప్రకటన తెలుపుచున్నది.

ఒక బ్రిటిషువిమానము సేలకుదిగునప్పుడు పడి మండిపోయింది.

గ్రీకు అధికారప్రకటన

ఏథెన్సు, జనవరి 21:—

అక్కడక్కడ జయప్రదమైన ప్రక్రియలు జరిగినవి. ఖైదీలు, బొంబసు ఫిరంగులు, ఆయుధములను పట్టుకొన్నారని సోమవారంరాత్రి గ్రీకు సైన్యాధికారప్రకటన తెలుపుచున్నది.

దక్షిణఇటలీపై బాంబులు

రోము, జనవరి 20:—

ఇవాళ(సోమవారం)వేకువన "శత్రు విమానములు దక్షిణఇటలీలో ఒకచోటిపై బాంబులు వేసిన"వని ఇవాళటి ఇటాలియన హైకమాండువారు తమప్రకటనలో ఒప్పుకొన్నారు.

రుమేనియాలో జర్మను ప్రముఖుని హత్య

గ్రీసుదేశస్థులపై నియమములు

బెల్‌గ్రేడ్, జనవరి 21:—

రుమేనియాలో జర్మను మిలిటరీమిషనుసభ్యుడగు మేజర్ డోరింగ కాల్చి చంపబడెను. ఈ సైనికరాయబారవర్గసువారు బసచేసియున్న బుఖారెస్టులో ఎంబాసిడర్ హోటిలు యెదురుగా ఈహత్య జరిగెను. హంతకుడు రివాల్వరుతో 5 బారులు కాల్చెను. ఈ సందర్భమున ఒక గ్రీసుదేశస్థుడు అరెస్టుచేయబడెను. ఈ హత్యకు రాజకీయకారణములు లేవనియు, హోటలులో తగాదాలాడుకొనినందువలన యిది జరిగెననియు పోలీసులనుచున్నారు. ఐనను గ్రీసుదేశస్థు లెవ్వరు నేటినుండియు రుమేనియా రాగూడదు, పోగూడదని ఉత్తరువులు గావింపబడినవని స్థిరపరుపబడనివార్తలు తెలుపుచున్నవి.

జపాను విదేశాంగ విధానము ప్రపంచ శాంతికే!

పార్లమెంటులో విదేశాంగమంత్రి మట్సుకాగారి వివరణము

అమెరికా సంయుక్తరాష్ట్రములకు హెచ్చరిక

ఈస్టిండీసు ఫ్రెంచి ఇండో-చీనాలలో జపాను ప్రమేయము

ఆక్సిస్ రాజ్యములతో సన్నిహిత సంబంధము

తూర్పు ఆసియాదేశముల క్షేమమును రక్షించు విధి జపానువారిదను విషయమును అమెరికావారు గ్రహింపకున్నారు. శాంతిని రక్షించుటకు తమకు గల బాధ్యతను అమెరికావారు గ్రహింపవలెను. భగవద్భక్తితో పాపభీతితో అమెరికావారు తమ వైఖరిని విమర్శించుకొనవలెను. అట్లుగాక పరోపియాయుద్ధములో అమెరికా చేరుచో జపాను గూడ చేరవలసియుండును. అప్పుడు నాగరికతయే సమూలముగా నాశనమగును.- అని విదేశాంగమంత్రి చెప్పెను.

టోకియో, జనవరి 20:—

నెదర్లెండ్సు ఈస్టిండీసు, ఫ్రెంచి ఇండో చీనాలతో జపాను సన్నిహితసంబంధము, ఫ్రెంచి ఇండో చీనా-తాయ్‌లాండు తగాదాలో జపాను ప్రమేయము నేడు జపాను పార్లమెంటులో విదేశాంగమంత్రి మట్సుకాగారిచే స్పష్టపరుపబడెను. జపాను విదేశాంగవిధానమును విదేశాంగమంత్రి సర్వసభ్యులకు సుఖముగా వివరించుచు, దూరప్రాచ్యదేశములలో స్థిరత్వ మేర్పరచుటకు జపానువారు కృషిసల్పుచుయుండిరని చెప్పెను. నెదర్లెండ్సు ఈస్టిండీసు, ఫ్రెంచి ఇండో చీనాల విషయమై ప్రస్తావించుచు, ఈ దేశములకును, జపానుకును సైనర్గికమగు సంబంధము లుండెననియు, ఈ సంబంధములు అభివృద్ధియగుటకు కల ఆటంకములను తొలగించి, ఇరుపక్షారువారి కుండవలసిన అనుకూల భావము కలుగజేయుటవసరమనియు ఆయన చెప్పెను. ఇండో చీనాతో రాయబారములు టోకియోలో మిత్రభావమున జరుగుచుండెను. తాయ్‌లాండు ఇండో చీనా తగాదా విషయమై ప్రస్తావించుచు హరింపబడిన తమ రాజ్యమును సంపాదించుకొనుటకు తాయ్‌లాండు ప్రజలుద్యుక్తులై యుండిరనియు, తూర్పుఆసియాకు నాయకమణియగు జపాను యిట్టితగాదాలో ఉదాసీనభావము వహింపజాలదనియు, ఈ తగాదా త్వరలో పరిష్కార మగుగాక యనియు ఆయన చెప్పెను.

అమెరికాకు హెచ్చరిక

"జపానుకు విమానములు, ఆయుధములు, మందుసుండు, విమానములకు కావలసిన మూసె, ఇతర ముఖ్య యుద్ధసామగ్రిని అమెరికావారు నిషేధించుచున్నారు. జపాను వర్తకమునకు బ్రిటిషు అధినివేశములు కాలనీలు అనేకవిధముల ఆటంకములు కలిగించుచున్నవి. ఇట్టి ఆటంకములు జరిగినప్పుడెల్ల జపానువారు తమ అసమ్మతి తెలియుచుండిరి. కాని యిటీవల ఈపనులు చాలహెచ్చుటచే తమ దేశమును బాగుగా రక్షించుకొనుయేర్పాటులు చేసికొనుటతప్ప జపానుకు ప్రత్యామ్నాయం కనబడుటలేదు. ఆసియా తూర్పు దిశనున్న దేశములక్షేమమును కనిపెట్టియుండుట జపానువారి ప్రత్యేక విధ్యుక్తమని యునైటెడ్ స్టేట్సువారు గ్రహింపజాలకపోయిరి. తమ రక్షణలో ప్రసమపంక్తి కూర్చున అట్లాంటిక్ మహాసముద్రమున నుండవలెననియు, పశ్చిమమున తూర్పు పెసిఫిక్ సముద్రమునందు మాత్రమేగాక చీనా దక్షిణ సముద్రములవరకు వ్యాపింపవలెననియు అమెరికా కోరుచున్నట్లున్నది. నిజముగా అమెరికావారు ఈ విధముగానే తలచుచున్నది పక్షపాత భూయిష్టమైనదని చెప్పకతప్పదు. ఈ వైఖరి ప్రపంచ శాంతికి సాధనము కాజాలదు. అమెరికావారిట్టి వైఖరినే అవలంబించుచో జపాను అమెరికా మిత్రభావమునకు మాత్రమేగాక, పసిఫిక్కు నందు శాంతికిని, ప్రపంచ శాంతికినిగూడ భంగకరమగునని నేను స్పష్టముగా చెప్పగలను. ప్రపంచ శాంతిని రక్షించు విషయమున అమెరికావారు తమ బాధ్యతలను గ్రహించి, భగవద్భక్తితోను, పాపభీతితోను తమ చర్యలను విమర్శించుకొని, ఇది పరకు అవలంబించుచుండిన చర్యలను రద్దుచేసుకొని నాగరికతకు కలుగనున్న ఉపద్రవము తొలగించెదరుగాక యని కోరుచున్నాను. ఇట్లుగాక, దురదృష్టవశమున అమెరికా పరోపాయుద్ధములో తనుల్గొని, జపానుగూడ ఆయుద్ధములో తనుల్గొన్నచో మరియొక ప్రపంచయుద్ధము, పేరుకు మాత్రముగాక నిజముగానే ప్రపంచయుద్ధము జరుగవలసివచ్చును. ఇట్టి యుద్ధము నాగరికతనే సమూలముగా భేదించును. తూర్పుఆసియా దేశక్షేమమును రక్షించుటకు మాత్రమేగాక, ప్రస్తుతయుద్ధము విస్తరింపకుండచేయుటకు మూడు రాజ్యముల ఒడంబడిక చేసికొనబడెను. ఈ యుద్ధమును సాధ్యమైనత్వరలో ఆపుటకు మనము ప్రయత్నింపవలెను. ఇట్టియుద్ధము ముందు జరుగకుండగూడ మనము ప్రయత్నింపవలెను.

చీనా వ్యవహారము

మార్షల్ చాంగ్ శేషేకు పరిపాలనమును మట్సుకాగారు తీవ్రముగా ఖండించుచు చీనాకు, బ్రిటిషువారును, అమెరికావారు నిచ్చిన ఋణములవిషయమై ప్రస్తావించెను. ప్రస్తుత అంతర్జాతీయ స్థితిగతులలో బ్రిటను అమెరికాదేశములు చీనాకు సహాయము చేయగలుగునా యను విషయము సందేహాస్పదమని ఆయన చెప్పెను.

ఆక్సిస్‌తో సంబంధము

ఆక్సిస్ రాజ్యముల విషయమై ప్రస్తావించుచు, జర్మనీ-ఇటలీలతో జపానువారి సంబంధములు రాజకీయముగా, సైనికముగా, ఆర్థికముగా, వైజ్ఞానికముగా సన్నిహితమగుచుండెనని ఆయన చెప్పెను. జపాను-ఆక్సిస్ ఒడంబడికయందలి మూడవ ఆర్టికలు ననుసరించి యిప్పుడు యుద్ధములో చేరని మూడవ రాజ్యమేదైనను జర్మనీపైకిగాని, లేక ఇటలీపైకిగాని వచ్చినచో జపాను జర్మనీ, ఇటలీలకు సహాయము చేయవలసియున్నది. అని ఆయన చెప్పెను. ఆక్సిస్ రాజ్యములమధ్య అనుకూలభావ ముండుచో పెసిఫికులో శాంతి యేర్పడు నవకాశముండును అని ఆయన చెప్పెను.

సోవియటు యూనియనువారితో కలసియుండిన దురభిప్రాయములను తొలగించి, జపాను, రష్యా సంబంధములను పూర్తిగా మార్చుటకు ప్రయత్నములు జరుగుచుండెనని ఆయన చెప్పెను.

మాంచుకో - బౌటర్‌మంగోలియా సరిహద్దులను నిర్ణయించుటకును, ఫిషరీసు, ఉత్తర సాఖలీనులో జపానీస్ కన్సెషనుల విషయమై ఆయన ప్రస్తావించుచు ఈ సమస్యలు చాలవరకు పరిష్కార మయ్యెనని చెప్పెను. (రూటర్)

లండను లో అమెరికా మంత్రి, రాయబారి

రూజ్వెల్టు అధ్యక్షనిర్ణయము

న్యూయార్కు, జనవరి 21:—

లండనులో మంత్రిని, రాయబారిని గూడా నియమించేట్లు రూజ్వెల్టు అధ్యక్షుని ఉద్దేశమని వాషింగ్టను నుండి రూఢివార్త తెలిసినట్లుగా న్యూయార్కుటైమ్సు ప్రకటించుచున్నది. బ్రిటనుకు సహాయం చేయటానికి యీ అసాధారణ కార్యవిధానాన్ని అనుసరిస్తున్నట్లు ఆ పత్రిక వ్రాసినది. ఆ మంత్రి రక్షణనిర్మాణ సమస్యలను బాగా యెరిగి ఉన్నవారై ఉండురనియు, ఆయనగాని రాయబారిగాని రాజ్యతంత్రజ్ఞులు గలవారుగా ఉండరనియు తెలియుచున్నది.

ఫ్రెంచి — తాయిలాండు యుద్ధము

సింగపూరు, జనవరి 20:—

ఫ్రెంచివారికిని, తాయ్‌లాండువారికిని జరిగిన యుద్ధములో లాటాను పిక్కిటు అను ఫ్రెంచి క్రూయిజరును తాము నష్టపరిచినదనియు, ఫ్రెంచి సాంకాదేశమునకు సాయకత్వము వహించిన యుద్ధనౌక నష్టపడిపారిపోయెననియు, ఫ్రెంచి సేనలు ఓడింపబడినదనియు, తమ సేనలకు కొలదినష్టము మాత్రమే కలిగెననియు తాయ్ రాయబార వర్గము వారు ప్రకటించిరి.

ఇది యిట్లుండ, తాము రెండు తాయ్ యుద్ధనౌకలను ఫ్రెంచి యుద్ధనౌకలను నష్టపరచినదనియు, తమకేమి నష్టము కలుగలేదనియు, ఫ్రెంచివారు ప్రకటించుచున్నారు. తాయ్ సైనికులు బెమకకు రిమ్మబడినట్లు తాయ్ వర్గములు బాంబులేయుట అని ప్రకటన తెలుపుచున్నది.

లండను మార్కెట్టు

(యూ. స్వే. కేబిల్)

లండను, జనవరి 20:—

స్టాక్ ఎక్స్చేంజి వ్యాపారం మందంగా నుండి ధరలు అస్థిరంగానుండెను. ఘనపరిశ్రమల షాటాలకు, తేయాకు షాటాలకు గిరాకి హెచ్చెను. నూనె మార్కెటు మందంగానుండెను. కాఫర్పుధర తక్కువగా నుండెను. వాల్ స్ట్రీటువ్యాపారం నిలుకడతో నుండెను.

విదేశధరలు

(రూటరు ప్రత్యేకసర్విస్)

లండను వెండి బంగారు

లండను, జనవరి 20:—

	కడపటి ధర	నేటిధర
వెండి హాజరు	23-1/4	23-1/4
వాయిదా	23-3/16	23-3/16
బౌన్సుబార్ బంగారు పౌ.	8-8-0	8-8-0

లండను స్టాక్ మారకము

లండను, జనవరి 20:—

	కడపటిధర	నేటిధర
రూపాయిపత్రములు 3½%	పౌ 68½	68½
కాన్సోల్సు 2½%	పౌ 77⅝	77½
కన్వర్షనులోను 3½% 1961	104¼	104⅜
యుద్ధపత్రములు 3½ 1952	పౌ 103½	103½
ఫండింగులోన్ 4% 1960/90	113⅞	113⅞
విక్టరీ బాండ్లు 4%	పౌ 112⅛	112⅛
చార్టర్డుబ్యాంకి ఐ.ఎ.అండ్.సి.	8-5/8	8-3/4
ఈస్టరను బ్యాంకు	పౌ 4-3/4	4-7/8
హాంగ్ కాంగ్ ష్యాంగేబ్యాంకు	82/-	82/-
నేమనల్ బ్యాంకుఆఫ్ఇండియా	82/-	82/-

న్యూయార్కు దూది

న్యూయార్కు, జనవరి 20:—

	కడపటిధర	నేటిధర
జనవరి 1941	10.36	10.34
మార్చి	10.41	10.40
మే	10.31	10.28
జూలయి	9.89	9.81

మధ్యరకము } 7/8 Staple
హాజరు } 15/16 ,, 10.59 10.57

March(Highost)10.39 at 1.43 P. M.
,, (Lowost (10.33 at 10.00 A. M

లివర్పూలుదూది మార్కెటు

లివర్పూలు, జనవరి 20:—

లివర్పూలుదూది ప్రారంభధర మార్చి 8.32 అక్టోబరు నెల లభింపబడలేదు.

(రూటరు)

బొంబాయిపంటలు

బొంబాయి, జనవరి 20:—

గోధుమలు	(మే)	రూ. 4-0-0
అవిసెగింజలు	(మే)	5-0-9
వేరుసెనలు	(ఫిబ్రవరి)	26-4-3

(అ. ప్రె.)

కొలంబో రబ్బరు

కొలంబో, జనవరి 20:—

నేడు రబ్బరునెల చాప, క్రేప్ రెండు 54½ సెంట్లు.

శనివారపు ముగింపుధర అదే

సింహళపు పంటలు

కొబ్బెర (బారువ 1-కి)	రూ. 33/00	
కొబ్బెరనూనె (యఫ్. ఓ. బి. టన్ను 1-కి)	రూ. 215/00	(నామకము)

(అ. ప్రె.)

కలకత్తామేర్ మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

కలకత్తా, జనవరి 20:—

స్టాక్ ఎక్స్చేంజిలో ధరలు నిలుకడతో నుండి వ్యాపారం సామాన్యంగా నుండెను. స్పెక్యులేటివువాటాలనెలలు ప్రారంభంలో మందంగానుండి ముగింపుసమయమునకు స్థిరపడెను. తేయాకులకు గిరాకియుండెను. జూట్గులు, దూది, నారమరల ధరలలో మార్పులేకుండెను. గవర్నమెంటు సెక్యూరిటీలు నిలుకడతో నుండెను.

శ్రీమురళీధర శరాఫ్‌గారు చనిపోయినందుకు స్టాక్ ఎక్స్చేంజి మధ్యాహ్నం 2 గంటలకే నేతు మూయబడెను.

బొంబాయి మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, జనవరి 20:—

స్టాక్ ఎక్స్చేంజివ్యాపారం నేమఉత్సాహంతో జరిగెను. షాటాలకుగిరాకి హెచ్చినందున ధరలుపెరిగెను. తాతాడిన్నర్లు రూ 1880 వరకు పెరిగెను, దూదిమిల్లుల షాటాల నెలలు నిలుకడతో నుండెను.

బంగారు వెండి ధరలు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, జనవరి 20:—

వెండి 100 తులములకు తయారు	63-4-0
మొదటి వాయిదా (మ్యూటితో)	63-3-0
రెండవ వాయిదా ,,	62-9-0
టంకశాలబంగారు తయారు తు 1-కి	42-1-9
మొదటి వాయిదా (మ్యూటితో)	42-2-3
రెండవ వాయిదా ,,	42-2-9

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, జనవరి 20:—

బొంబాయి ప్రత్తిమార్కెటులో ముగింపువేళకు ధర లీ క్రిందివిధముగా ఉన్నవి:—

		రూ. అ. పై
బ్రోచ్ (ఏప్రిల్-మే 1941)		179-12-0
,, (జూలై-ఆగస్టు)		184-4-0
ఉమ్రా (డిసెం-జనవరి 1941)		150-0-0
,,	మార్చి	149-0-0
,,	మే	151-0-0
బెంగాల్ డిసెం-జనవరి	,,	127-4-0
,,	మార్చి	125-9-0
,,	మే	126-12-0
బ్రోచ్ (ఏప్రిల్-మే) అత్యధికధర		180-4-0
,, అత్యల్ప ధర		177-8-0

దూదిధర అనుకొన్నదానికంటె తక్కువతో ప్రారంభమై వ్యాపారమాంద్యం వల్ల మరింత తగ్గి ముగింపువేళ కొంత స్థిరపడెను.

మదరాసు ధాన్యపు మార్కెటు

(21-1-1941)

బియ్యము నూకలు

బజారునూకలు (218 పౌ)	8-12-9	9-10-9
డిటో సన్నం ,,	9-10-9	10-12-9
సైగోన్ బియ్యం 214	11-4-9	11-7-9
నాగరా (164 పౌ)	9-12-9	10-0-9
సీతాసాల్ 164	11-0-9	11-2-9
కుర్డాగోడు డిటో	9-12-9	9-14-9

ధాన్యములు

కందిపప్పు (202)	10-2-9	11-4-9
లాకి పప్పు (214 పౌ)	10-2-9	10-6-9
ఉద్దులు 205	11-8-9	13-0-0
రంగూన్ శెనగపప్పు 224	11-6-9	11-7-9
పంజాబు శెనగలు (203)	11-2-9	11-3-9
హిందుస్తాన్ శెనగలు (196)	8-12-9	9-0-9
,, శెనగపప్పు 224	11-4-9	11-5-9
బింక శెనగ పిండి 196	12-10-9	12-12-9
స్టీమరు మైదాపిండి ,,	14-6-9	14-8-9
సీమ మైదాపిండి ,,	14-4-9	14-6-9

వేరుసెనగలు

చెన్నపురి జనవరి 21:—

(351 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంసులు)		
మెషిన్‌పప్పు ఆఫీసురకం		21-4-0
స్థానిక రకం రూ		20-8-0
గ్రామకొనుగోలు		
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి)		
పొండుచ్చేరి అండు కడలూరు కడప, పొద్దుటూరు	రెడి	45-8-0 46-8-0
చెక్కరకం		48-8-0 49-0-0
టెంకాయనూనె కాండి కొచ్చిరకము 500 పౌనులు గలది		
కొలంబో		59-8-0 60-0-0
ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు		
ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది		72-8-0 73-0-0

చక్కెర ధరలు

చెన్నపురి, జనవరి 21:—

ప్యాకీ		27-8-9
మాండియా	బస్తా 1-కి	27-8-9
ఉయ్యూరు చక్కెర 9 మణుసుల		27-6-9
కాన్పూరు		స్టాపలేదు

మదరాసు వెండి బంగారు ధరలు

చెన్నపురి, జనవరి 21:—

సవరను 1-కి (టోకుధర)		28-8-0
సవరను 1-కి (చిల్లరధర)		28-8-6
మింటుబార్ గోల్డు తులి 1-కి (రెడి)		41-15-3
,, ,,	(వా)	42-0-6
గోల్డుబిస్కాం తులము 1-కి		41-8-3
సీమవెండి తులము 100-కి (రెడి)		64-0-0
వెండి ,,	(వాయి)	63-4-0
వెండిసులము 1-కి		0-10-6

మద్రాసు రేడియో

(23-1-1941)

మదరాసు స్టేషను

(వి. యు. యం. 211 మరియు 41.27 మీటర్లు) ఉదయం : 7-30 గం. "స్వాగతం" (రికార్డులు.) 7-35 గం. తెలుగులోవార్తలు. 7-45 గం. తమిళమున వార్తలు. 7-55 గం. శ్రీ వెంగల్వరాయన్ (ఫిడేలు) 8-25 గం. అశ్వత్థమ్మ, త్యాగరాజభాగవతర్, పుష్పవల్లి కాంతామణి, సత్యవతిరికార్డులు. 8-50 గం. ఆంగ్లమున వార్తలు. 9-0 గం. ముగింపు.

(211 మరియు 31.35 మీటర్లు.)మధ్యా. 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. కళాశాలలకై ప్రసారం. 2-0 గం. శ్రీ వెంగల్వరాయన్ (ఫిడేలు) 2-30 గం. స్త్రీలకై ప్రసారం (తమిళం) 2-45 గం. తమిళవార్తలు. 2-50 గం. తెలుగువార్తలు. 2-55 గం. వాద్యసంగీతం. 3-0 గం. ముగింపు.

(211 మీటర్లు.) సాయంకాలం : 4-0గం. విద్యావిషయిక ప్రసారం (తమిళం)4-30 గం. యూరోపియను సంగీతం. 5-0 గం, శ్రీ కోటా పైడయ్య (క్లారియనెట్) 5-45 గం. జంత్రసమ్మేళనం. 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-5 గం. శ్రీ ప్రయాగ నరసింహశాస్త్రి (గాత్రం) 6-30 గం. తమిళనాటిక. 6-45 గం. శ్రీ కోటా పైడయ్య (క్లారియనెట్) 7-0 గం. ప్రపంచవార్తల విమర్శ (తెలుగు) 7-15 గం. వాణిజ్య వార్తలు. 7-20 గం. తెలుగువార్తలు. 7-35 గం. తమిళమున వార్తలు. 7-50 గం. తిరుచినాపల్లిలోవలె. 8-30 గం. లాహోరులో వలె. హిందూస్థానీసంగీతం. 8-45 గం. తిరుచినాపల్లిలోవలె. 9-15 గం. స్థానిక వార్తలు, ప్రకటనలు. 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. తదనంతరం 37.34 మీటర్లలో వలె. 10-30 ముగింపు.

(60.98 మీటర్లు.) సాయం : 4-0 గం. నుండి 5-45 గం. వరకు 211 మీటర్లలోవలె 5-45 గం. విరామం.

(37.34 మీటర్లు.) 6-0 గం. నుండి 6-5 గం. వరకు 211 మీటర్లలోవలె. 6-5 గం. గ్రామీయులకై ప్రసారం (తెలుగు)6-30గం. నుండి 9-30 గం. వరకు 211 మీటర్లలోవలె. 9-30 గం. శ్రీ యస్. స్వామిరత్నం (గాత్రం) 10-0 గం. శ్రీమతి జానకి అమ్మ రికార్డులు. ఆర్కెస్ట్రా రికార్డులు. 10-30 గం. ముగింపు.

* * *

తిరుచినాపల్లి స్టేషను

1-వ ప్రసారం. (396 మీటర్లు.) ఉద : 7-30 గం. సంగీతం. 7-45 గం. తమిళమున వార్తలు. 7-55 గం. శ్రీమతి మీనాక్షి సుందరం (గాత్రం) 8-50 గం. ఆంగ్లమున వార్తలు. 9-0 గం. ముగింపు.

2-వ ప్రసారము. మధ్యా : 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. శ్రీ యస్. వైకుంఠమయ్యర్ (ఫిడేలు) 2-0 గం. విద్యావిషయిక ప్రసారం. 2-30 గం. ముసిరి సుబ్రహ్మణ్యఅయ్యరు రికార్డులు. 2-45 గం. తమిళమున వార్తలు. 2-50 గం. హిందూస్థానీపాఠం. 3-0 గం. ముగింపు.

3 వ ప్రసారం. సాయంకాలం. 5-0గం. వాద్యసంగీతం. 5-15 గం. శ్రీమతి ఆర్. మీనాక్షిసుందరం (గాత్రం) 6-0 గం. ఆంగ్లమున వార్తలు.6 -5 గం. బాండిదాస్ టాకీ రికార్డులు. 6-15 గం. సంగీతపాఠం. 6-30 గం. గ్రామీయులకై ప్రసారం. 7-0 గం. వార్తా విమర్శ 7-15 గం. తమిళ ప్రసారం 7-30 గం. ప్రకటనలు. 7-35 గం. తమిళమున వార్తలు. 7-50 గం. సంగీత కచ్చేరి శ్రీ మైసూరు వెంకటరియప్ప (వీణ) శ్రీ వాలాడి సుబ్రహ్మణ్యపిళ్ల (మృదంగము) 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 10-0 గం. ముగింపు.

రాజకీయ ఖైదీల అవస్థ

విచారణసంఘం నియమించవ గోరుట

మదరాసు సభ తీర్మానం

మదరాసు, జనవరి 20:—

రాజకీయ ఖైదీల దుస్థితిని గూర్చి వచ్చుచున్న ఫిర్యాదులు విచారించుటకు ఒక అధికారేతరసంఘమును నియమించి రాష్ట్రంలో వివిధ జైళ్లయందున్న అనాచారములను విచారింప జేయవలెననియు, పత్రికా సలహా సంఘమువంటిదానినే, వేరొక స్థిరసంఘమును నియమించి రాజకీయ ఖైదీ సదుపాయములగూర్చి దానిసలహా ప్రభుత్వము వారు గైకొనుచుండవలెననియు కోరుచు, మొన్న సాయంకాలం త్యాగరాయనగరులో పౌరులు పొయ్యకట్ట జరిపిన పురజనుల పక్షభేదము తీర్మానించబడెను. టి. ఎస్. రామానుజంగారు సభాధ్యక్షత వహించిరి. టి. ఇ. ఇ. ఎస్. రామస్వామిశాస్త్రి ఎ. జి. వెంకటాచారి. ఎస్. కృష్ణమూర్తి మున్నగు వారుపన్యసించిరి.

ప్రపంచ సమస్యల పరిష్కారమునకు సహకారమే సాధనము

భారత సహకారసంఘముల మహాసభ తీర్మానములు

బొంబాయి, జనవరి 19:—

భారత సహకార సంఘాలసభ ఈవారాంతమున జేమవరపు రామదాసు పంతులుగారి అధ్యక్షతక్రింద జరిగింది. సంస్థానాల నుంచిన్నీ, రాష్ట్రాలనుంచిన్నీ 30 మంది ప్రతినిధులు సభకు వచ్చారు. ఈ దినపు తీర్మానాలు ఆమోదింపబడెను.

ప్రపంచంలో అన్ని వ్యవహారాలను శాంతంగా పరిష్కరించుకోవడానికిన్నీ అన్ని దేశాలలోను శాంతి, శాంతియన్యాయం రక్షణ, స్వాతంత్ర్యం మొదలైనవి రక్షించడానికిన్నీ సహకారపద్ధతి తోడ్పడగలిగినంత బాగా మరే పద్ధతి కూడా తోడ్పడజాలదు.

వ్యవసాయపు భూములు మిక్కిలి చిన్నవిగావుంటే వ్యవసాయంవల్ల ఫలితం కలగదు సవక వ్యవసాయదారులు తమ భూములను మిక్కిలి చిన్నవిగా విభజించకుండా కొరవనంవారొక చట్టమును చేయవలెను.

పొలాలలో పండినవస్తువులధరలు మిక్కిలి తక్కువగా వుండేలాను తగ్గించబడకుండా చేయడం కూడా దొరతనంవారికి ముఖ్యకర్తవ్యమై వుంది.

ఇప్పుడు యూరపు మొదలైన ఖండాలలో జర్మనీ మొదలైన దేశాలవారు చాలా దేశాల స్వాతంత్ర్యమును భంగపరిచారు. అలనువల్ల ఆ దేశాలలోకూడా పలెంటరులు తమ విధులను సరిగా నెరవేర్చడానికి ఆభ్యంతరం కలిగింది. వారికందరికి యీ సభ వారు తమ సానుభూతిని అందజేస్తున్నారు.

దేశంలో సహకారబాంకులు దివ్యడిసతేదీ మొదలు నేటివరకు యీ బాంకులు పుటతంగానే రిమిటెన్సును చేస్తున్నాయి. 1940 అక్టోబరునుంచి రిజర్వుబాంకివారి బాంకులకు యీ సౌకర్యమును తొలగించారు. దీనిని గురించి కూడా సభవారాలలో చించారు.

బీహారు, బెంగాలు, బేరారు, రాష్ట్రాలలో సహకార సంఘాలు దివ్యడిసతానికి తగిన చట్టాలను యీ మూడురాష్ట్రాల దొరతనాలవారున్ను పంటనేయవలెను.

సహకార సంఘాలు హెచ్చు లాభాలు పన్నును వెల్లింపనవసరంలేకుండా ఇండియా దొరతనంవారు ఉత్తరువు చేయవలెను.

(అ. ప్రె.)

ముస్లిముల అభివృద్ధి

ముస్లింలీగు చేయుచున్న పని మంత్రి సర్ నజీముద్దీనుగారి ప్రకటన

మైమన్సింగు, జనవరి, 19:—

మైమన్సింగు జిల్లా ముస్లింలీసభ నిన్న భయిరబులో జరిగింది. ఈసభను ప్రారంభిస్తూ బెంగాలు హోంమెంబరు సర్ నజీముద్దీనుగారి రిలాసుచెప్పారు:—

"దేశములో మిక్కిలి హెచ్చుమందికి చదువు రాదు. మిక్కిలి హెచ్చుమందికి దారిద్ర్యంలో మునిగివున్నారు. అయినప్పటికిన్నీ ముస్లిము మంత్రులు నిజమయిన జాతీయ పద్ధతి నిష్ప్రయోజకార్యములను కొనసాగింప గలుగుకూనే వున్నారు. దేశంలో ప్రజలందరూ చదువుకొన్నవారుగాను ధనవంతులుగాను వున్నట్లయితే దేశస్థితి యింకా చాలాబాగుపడుతుంది. దేశంలో ముస్లిములస్థితిగనులు బాగుపడవలెను. అన్నిమతాలవారున్ను సామరస్యమును కలిగివుండవలెను. ఇరువురూ యిళ్ళలో రెండుకుటుంబాలవారున్నారు. ఒకకుటుంబం మంచిస్థితిలోవుంది, రెండోకుటుంబం దుస్థితిలోవుంది. అప్పుడు యీ కుటుంబంవారు తమ స్థితిని బాగుచేసుకోవడానికి యెందుకు ప్రయత్నించకూడదు? ఆలాగు ప్రయత్నిస్తే రెండవ కుటుంబంవారు యెందుకు ఆగ్రహం చెందవలెను? దేశంలో గుర్తింపులు చాలామంది యిప్పుడు ముస్లిము లీగు ప్రతికూలంగా అతి తీవ్రమైన ప్రచారం చేస్తున్నారు. దీనివల్ల దేశానికి చాలా నష్టమే కలుగుతుంది. కాని దీనికి ముస్లింలీగువారు బాధ్యులుకారు. ముస్లిం మతంవారిస్థితిని బాగుపరచడానికి ముస్లిం లీగువారు శక్తివంచనలేకుండా పనిచేస్తూనే వుంటారు. ఇదే వారి ముఖ్యకర్తవ్యం. ముస్లిం లీగు కు సంపూర్ణమైన బలం కలుగవలెను. గతనాలుగేళ్లలో బెంగాలులో ముస్లింమంత్రులు చాలా ముఖ్యులైన పనులను చేశారు. ఎన్నికలసమయములో తాముచేసిన వాగ్దానాలలో చాలా భాగమును నెరవేర్చారు. సామాన్య ప్రజలస్థితిని వ్యవసాయదారుల స్థితిని బాగుచేయడానికి తగిన చట్టాలను హెచ్చుగాచేశారు. ఎటువంటి రాజ్యాంగ విధానము అమలులోకి వచ్చినా బెంగాలు రాష్ట్రంలో ఎల్లప్పుడు మంత్రులు ముస్లిములుగానే వుంటారు. భారతదేశపు తాలవారికి మెజారిటీ లభించును. ముస్లిములలో ఐకమత్యం ముఖ్యంగా వుండవలెను. ఐకమత్యంవల్ల ఆర్థికశ్రేయస్సు ఆధికారము కలుగుతాయి."

(అ. ప్రె.)

3 బిళ్లలు 1 అణా

'ఆస్పో' ధరలు పెరగలేదు

3 బిళ్లలకు 1 అణాకంటెను, 30 బిళ్లలకు 10 అణాలకంటెను ఎక్కువ ఖర్చిడు ఈయవలసిన అవసరములేదు. 'ఆస్పో' అన్నిచోట్లను దొరకును. ప్రతిబిళ్లయున్నూ ప్రత్యేకముగా చెమ్మతగలని అరలలో మూసియున్నవి. అందువల్ల సంవత్సరాంపర్యంతము తాజాగాను, శుద్ధముగాను ఉండును.

MADE IN ENGLAND
3 TABLETS ASPRO REG. TRADE MARK

'ఆస్పో' ఒకడానిలో 12మందులగుణమున్నది

'ఆస్పో' ఏమేమి చేయును!

మలేరియా జ్వరమును నివారించును
అయిదు నిమిషాలలో తలనొప్పిని ఆవవేయును.
ఒకరాత్రిలో కీళ్లనొప్పులను పోగొట్టును.
జ్వరమును కొన్ని నిమిషములలో తగ్గించును.
పండ్లనొప్పులను పార్శ్వపు నొప్పులను తక్షణము నివారింపవేయును.
పోటులను నొప్పులను మాయము చేయును.
నిద్రలేనివారికి సుఖమయిన నిద్ర పట్టునట్లు చేయును.
చికాకును పోగొట్టును.
స్త్రీల ఋతుశూలను ఆపివేయును.
నీటితో పుక్కిలింతపట్టనయెడల గొంతు నొప్పులను నివారించును.
జలుబులను ఇన్ఫ్లుయెంజాను హతమార్చును.
'డెంగ్యూ' జ్వరమును శీఘ్రముగా తరిమివేయును.
అంటువ్యాధుల బారినుండి తొలగించును.

నొప్పులను దుర్భరములను ఆపుటకు అనాయాసమయిన మందులను వాడవద్దు. 'ఆస్పో' సేవించండి.

'ఆస్పో' గుండెకుగాని, కడుపుకుగాని చెరుపుచేయదు. 'ఆస్పో'ను ఎప్పుడైనను సరే; ఎక్కడనైనను సరే; ఏవిధముగా నైనను సరే తీసుకొనవచ్చును.

పసిబిడ్డ సయితము 'ఆస్పో'ను నిర్భయముగా వాడవచ్చును.

అన్ని చోట్ల అమ్మబడును

డిస్ట్రిబ్యూటర్సు :
జె. యల్. మారిసన్ సన్ అండ్ జోన్స్ (ఇండియా) లిమిటెడ్.
పోస్టుబాక్స్ నంబర్ 1370, మద్రాస్
(ఫోన్ : 3126); వారి బ్రాంచీలు

TG-B103

వార్ రిస్కు గుడ్సు యిన్సురెన్సు

స్పెషలు ఆఫీసరును నియమించుట

ఢిల్లీ, జనవరి 19:—

సరుకులకు యుద్ధంవల్ల నష్టం కలుగకుండా భీమా చేయడానికి ఇండియా దొరతనం 1940 వార్ రిస్కు గుడ్సు యిన్సురెన్సు ఆర్డినెన్సును నాశారు. దీనిని అమలులో జరపడానికి బ్రిటిషు ఇండియాలో ప్రతి రాష్ట్రంలోను స్పెషలు ఆఫీసరులను నియమిస్తున్నారు. వీరిలో ఉత్కళం యీ రెండురాష్ట్రాలు ఒక్కఆఫీసరుకింద నే వుంటాయి. ఈఆర్డినెన్సు కిందకు వచ్చే సరుకులన్నిటికి తప్పకుండా భీమాచేయించవలెను. ఈ పని సరిగా జరగడానికి యీఆఫీసరులు వర్తకులకుకావాల్సిన సౌకర్యాలు చేయవల్సి రక్షణచేయడానికికూడా వీరి కధికారమియ్యబడెను. వీరు కోరినరికార్డులను వర్తకులు తిరిగి చూపించవలెను. వీరు సమర్పించుటకు రోడ్డెంట్లతో ఆలోచించి వారిద్వారా కూడా తమకుకావలసినదిమనగూలను తెలుసుకొంటారు.

స్పెషలు ఆఫీసరులందరు యీ సమస్యకిన్నీ వచ్చారు. ఇండియాగవర్నమెంటువారి వల్ల అన్నిసంగతులను తెలుసుకొని వీరు సుప్రీతమతమ రాష్ట్రాలకు వెళ్లిపోయారు. ఆయా రాష్ట్రాలలో స్పెషలు ఆఫీసరులుగా నియమించబడినవారి పేర్లు.

1. (బిహారు) దేవుధర రాజభోజనాగారు, 2. (బెంగాలు) రాయిబహదూరు ఎస్. సి. ముఖర్జీగారు, 3. (బీహారు దొరెస్సా) రాయిసాహెబు పుష్కరశాఖారుగారు, 4. (బొంబాయి) ఎం. ఎస్. జయకరగారు, ఎం. ఏ. 5. (మధ్యభారతం) కే. ఎస్. దవేగారు, ఐ. ఇ. ఇ. 6. (మదరాసు) భూనుబాబాదుగారు జీ. ఆలీఅన్నాకి సాహెబుబహదూరుగారు, 7. (పరిహద్దు) భూనుసాహెబు వి. ఫజ్లుమహమదుఖానుగారు, 8. (పంజాబు) భూనుబహదరు మీర్జా అజ్జులు రాబుగారు, 9. (సింధు) భూనుబహదరు ఎస్. ఏ. నారాఘుమాల్లీగారు 10. (సంయుక్త) బాఘరు భాసను జయిదీగారు.

వైమానిక శిక్షణము

పాట్నా, జనవరి 20:—

పాటు స్థయిక్షణ్ణుపు పర్లయింపబడిన 10 మంది యువకు విమాన శిక్షణము ప్రారంభమైనది. వీరిని శిక్షణచేయుటకు 2 విమానములున్నవి. ఇంకా రెండుగూడ వచ్చునని తెలుపబడు చున్నది. (అ. ప్రె.)

జర్మని సరకులు రష్యాకు అవసరం

(*)

కాని సప్లై సౌకర్యాలు లేవు

జర్మని రష్యా ఒడంబడికపై మాంచెస్టరుగార్డియను విమర్శ

రాజకీయాల గురించి నిర్ణయం లేకుండుట గొప్పలోటను సూచన

మాంచెస్టరు గార్డియను పత్రికయొక్క రాజకీయవిలేఖరిబట్లు వ్రాయుచున్నాడు:—

రష్యాకు జర్మనీకి పరస్పరముగా ఏర్పడిన క్రొత్తవ్యాపారపు ఒడంబడికవల్ల ఉభయరాజ్యాల బాంధవ్యము విశేషంగా వృద్ధి అయిందనుటలో సందేహములేదు.

రష్యావిదేశాంగమంత్రియగు మోలటోవుగారు కొలదిదినముల క్రిందట జర్మనీకి వెళ్లియుండిరి. అప్పటి నుండియు రష్యాను ఆక్రమించుటకు జర్మనీ పెద్దప్రయత్నము చేసెను. జర్మనీ - ఇటలీ - జపాను ఒడంబడికలో రష్యాకూడాచేరుటకై రష్యాను ఆకర్షించవలెనని జర్మనీప్రయత్నించెను. కాని రష్యా అందుకు ఒప్పుకొనలేదు. జపానుతో ఎదిరించుచున్న చైనాప్రభుత్వానికి రష్యా సహాయము చేయుచుచేయున్నది. బ్రిటిషు, అమెరికా, టర్కీ కిన్ని రష్యా తన స్నేహ భావమును చూపుచున్నది.

జర్మనీయొక్క సైనికబలమును చూచి రష్యా భయపడుచున్నది. రష్యా పెత్తనమీదకు యుద్ధము రాకుండా మాచుకోవలెనని రష్యా జాగ్రత్త వహించుచున్నది.

కాని, రష్యాతో పరస్పర వ్యాపారాభివృద్ధి జర్మనీకి చాలా అవసరము. రష్యాలో యెక్కువగా పంటదరకు ఉత్పత్తి అయితేనే గాని జర్మనీకి రవాణాచేయుటకు వీలు కలుగదు. ఉత్పత్తిని వృద్ధిచేయుట మాత్రమే గాక, రష్యానుండి జర్మనీకి రవాణాలు సులభంగా సాగుటకు తగిన రవాణామార్గాలు కూడా ఏర్పడవలెను. ఈ పైలుమార్గముల పొడవుయందును వృద్ధి చేయుటకు జర్మను లిప్పుడు ప్రయత్నిస్తున్నారు. రాన్యూబునదీమార్గముద్వారా రవాణాలు నిరాఘాటంగా సాగుటకుగాను జర్మనీలు రష్యాకు సహాయపడుచున్నారు.

కాని, యీ రవాణామార్గముల నన్నింటిని చక్కబరచుటకు సమర్థులయిన కార్మికులను పంపుటకు ఆలస్యమగుచున్నది. ఇంకా రెండుగూడ వచ్చునని తెలుపబడు చున్నది. (అ. ప్రె.)

సుడానులో బ్రిటిషు విజయము

పంజాబు ప్రధాని సంతోషము

లాహోరు, జనవరి 20:—

పంజాబుప్రధాని యగు సర్ సికందరు హయాతు ఖానుగారు పత్రికాప్రతినిధులతో మాట్లాడుచు ఇట్లనిరి.—

గత జూలైనుండియు కస్సాలాను (బ్రిటిషు సోమాలిలాండులోనిది) ఇటాలియనులేవలు ఆక్రమించెను. అది సుడానులోనుండి కెనాదేశపు పోవు పైలుమార్గముమీద ఉన్నది. అది ఇటాలియనుల చేతిలోనుండు టవల్ల సుడానుగారిధనవడ్డను పైలుమార్గపు రక్షణకు భేదంసబడినట్లయినది. ఈ పైలుమార్గం బ్రిటిషు సోమాలీలాండుయొక్క సరిహద్దులలో నున్నది. కస్సాలాను దళపతియొక్క సేనల్ల బ్రిటిషువేలు అడ్డనీని మూలలోనికి తుంచబడియున్నది. ఇటలీ బ్రిటిషుసైన్యంలో భారతీయ సిపాయీలు ఎక్కువగా నున్నారు. కనుక ఇక్కడి ఇండియను సిపాయీలే ఎక్కువ సమర్థులై పోరాడిరని తెలియుచున్నది.

పంజాబు రాష్ట్రంలోని ఐ. కే. యస్. ఆఫీసర్లు యుద్ధసహాయార్థం రూ 4,440 లు యిచ్చిరి. సుడానులోనున్న భారతీయ వైద్యులకు కావలసిన సదుపాయ సౌకర్యములనిమిత్తమై యీ ద్రవ్యం వెచ్చింపబడును.

సిక్కులు పటాలములలో చేరుట

సిక్కులు చాలామంది పటాలములలో చేరుచున్నారు. జాట్లు సిక్కులు మాత్రము ఇంకాచేరుట లేదు. వారు చాలా శూరులు, ధీరులు. వారుకూడా చేరవలెనని కోరుచున్నాము.

హిందూమహమ్మదీయ సఖ్యము

యుద్ధం జరుగుచుండుట హిందువులు మహమ్మదీయులు ఏకీభవించవలెను. సమాధానపడవలెను. ఆ సమాధానపు వచనములు నేను నిర్ణయింపవలెను. కాని జోక్యం ప్రసంగాగ సమయావకాశ ఉన్నది.

(అ. ప్రె.)

జర్మని రష్యా ఒడంబడిక

(గత పుట తరువాయి)

వల్ల క్రొత్తవ్యాపారపు ఒడంబడికవల్ల జర్మనీకి ఏ విధమైన ప్రయోజనములేదు. కొత్తవ్యాపారమే జరుగనుపలు.

పాల్కను దేశాలలో జర్మనీకి ఎంత అధికారాధిపత్యం ఉంటుందో రష్యాకు ఎంతప్రాబల్యం ఉంటుందో యీ క్రొత్త ఒడంబడికలో నిర్ణయించి యుంచలేదు. ఈ విషయంలో ఉభయ రాజ్యాలకు సమాధాన పద్ధతి కుదురవలెను.

(అ. ప్రె.)

రూజ్వెల్టు అధ్యక్షపదవీ స్వీకరణము

ఆంధ్రపత్రిక

1941 సం. జనవరి 21 తేది మంగళవారము

బహుమతి కాలెండరు బహుమతి
మలబారు కాండల్ సెట్టు పొగాకుకొనువారికి (లిండా 1, చందన్ 1, గోల్డ్ 1, మొ॥ 3 నిళ్లలు)
మురళీకృష్ణ 1941 కాలెండరు ఉచితం.
అంతటా అమ్మబడును. &at: Sait Nagjee Purushotham & Co., Madras

ఆంధ్రదేశంలో సత్యాగ్రహం

శ్రీమతి ప్రతాపగిరి శాంతాబాయి గారు

అనంతపురంజిల్లా ప్రథమస్త్రీ సత్యాగ్రహి

3 నెలలు సులభశిక్ష

(స్వకీయవిలేఖిని)

అనంతపురము, జనవరి 20:— అనంతపురం జిల్లా కాంగ్రెసు సభ్యురాలును, జిల్లా రయితుసంఘ అధ్యక్షురాలును అగు శ్రీమతి ప్రతాపగిరి శాంతాబాయి గారు 18వ తేదీ మడకశిర గ్రామములో సత్యాగ్రహమొనర్చిరి. లోకల్ సబ్ ఇన్‌స్పెక్టరు ఆమెను అరెస్టుచేసి అదేరాత్రికి అనంతపురమునకు తీసుకొనివచ్చిరి. 19వ తేదీ ఆదివారము గనుక విచారణజరుగలేదు. ఈ ఉదయము సబ్ మేజస్ట్రేటు ఆఫీసులో సబ్ డివిజనల్ మేజస్ట్రేటుగారి యెదుట విచారణ జరిగెను. డిఫెన్సుఆఫ్ ఇండియా చట్టముక్రింద ఆమెకు మూడునెలలు సులభ శిక్ష విధింపబడెను. ఆమెను బిక్లాసులో నుంచునట్లు సిఫార్సుచేయబడెను. ఈజిల్లాలో యీమె ప్రప్రథమ స్త్రీసత్యాగ్రహి.

పరిగి రామసుబ్బయ్యగారు

హిందూపురం తాలూకాకాంగ్రెసు సంఘాధ్యక్షులుగ నుండిన శ్రీ పరిగిరామ సుబ్బయ్యగారు తమ స్వగ్రామములోని రూరల్ డిస్పెన్సరీ ఎదురుగా 18-1-41 వ తేదీ సాయంకాలము సత్యాగ్రహ మొనర్చిరి. పోలీసువారు అతనిని అరెస్టుచేసుకొని నిన్నటిదినము ఇచటికి తీసుకొనివచ్చిరి. నిన్న ఆదివార మగుటచేత ఈదినము ఉదయము విచారణ జరిగెను. సబ్‌డివిజనల్ మేజస్ట్రీటుగారు డిఫెన్సు చట్టముక్రింద రామసుబ్బయ్యగారికి 4 నెలల కఠినశిక్ష, సి. క్లాసు, విధించిరి.

సి. పి. రామనగౌడుకు 3 నెలల శిక్ష

గుత్తితాలూకా పెద్ద చిన్నహ్యాపలిలో 18 వ తేదీ సత్యాగ్రహమొనర్చిన శ్రీ పి. సి. రామన గౌడుగారిని గుత్తి డిస్ట్రిక్టుకలెక్టరు గారు సంతకల్ క్యాంపులో విచారణచేసి మూడునెలల జైదువిధించిరి.

వై. లక్ష్మీనారాయణ

17 వ తేదీన శ్రీ వై. లక్ష్మీనారాయణ గారు ఉరవకొండ దగ్గరనుండు రేణిమాకుల పల్లెలో సత్యాగ్రహ మొనరించిరి. ఉరవకొండ సబు - ఇన్‌స్పెక్టరుగారు వెంటనే అరెస్టుచేసి తీసుకొనివెళ్ళిరి. గుత్తి డిస్ట్రిక్టు కలెక్టరుగారు ఆ యువకునికి మూడుమాసములు శిక్షవిధించిరి.

ఎలమంచిలి

50 సంవత్సరముల స్త్రీ సత్యాగ్రహము చేయుట

ఎలమంచిలి, జనవరి 20:— నేటి ఉదయం పట్టణ కాంగ్రెసుసభ్యుడు శ్రీ కాలనాథభట్ల జగన్నాథ చయములు గారు ఇచ్చటకు 3 మైళ్లదూరమునగల సోమలింగపాలెం గ్రామములో సత్యాగ్రహము చేసిరి. నక్కపల్లి సబ్‌యిన్‌స్పెక్టరుగారు అతనిని ఎరెస్టుచేసి ఎలమంచిలి పోలీసుస్టేషనుకు తీసికొనివచ్చిరి.

మరియు నేడు 11 ఘంటలకు పైసత్యాగ్రహి తల్లియు, 50 సం॥లు వయస్సుగల్గిన కాంగ్రెసు సభ్యురాలు గం॥ భా॥ సి॥ కాలనాథభట్ల మహాలక్ష్మమ్మగారు తాలూకా కచ్చేరివద్ద యుద్ధప్రతికూల వాక్యములు చదువగా స్థానిక పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరుగారు ఆమెను ఎరెస్టుచేసి పోలీసుస్టేషనులో ఉంచిరి.

వీరు వుభయులను రేపు విచారణ నిమిత్తము నర్సీపట్నం సబ్‌కలెక్టరుగారివద్దకు ప్యాసింజరులో తీసికొని పోయెదరు.

(స్వ. వి.)

రాజంపేట

సత్యాగ్రహము - శిక్షలు

రాజంపేట, జనవరి 20:— బద్వేలు తాలూకా పోరుమామిళ్ల వాస్తవ్యుడు శ్రీ. మచ్చర్ల - వేంకటనారాయణ గుప్తగారు 19-1-41 తేదీన స్వగ్రామములో సత్యాగ్రహము గావించిరి. అరెస్టు చేయబడి రాజంపేట జాయంటు మేజస్ట్రేటుగారి యొద్దకు తేబడిరి. ప్రకృతము రిమాండులో నుంచియున్నారు. ఇంకను విచారణ జరుగలేదు.

సిద్ధవటము తాలూకా కమలకూరి గ్రామ వాస్తవ్యుడు శ్రీ. నాగిరెడ్డి - సుబ్బారెడ్డి గారు స్వగ్రామమున సత్యాగ్రహ మొనర్చిరి. రాజంపేట జాయంటు మేజస్ట్రేటుగారు విచారించి 6 నెలలు శిక్ష విధించిరి. సి. క్లాసు నొసగిరి.

మఱియు, 20-1-41 తేది మధ్యాహ్నము 3 గంటలకు రాజంపేట సమీపమునందు రాచపల్లెలో శ్రీ. మద్దన్నగారు వెంకటరామశర్మగారు సత్యాగ్రహ మొనర్చిరి. అరెస్టుచేయబడి, రాజంపేట జాయంటు మేజస్ట్రేటుగారియొద్దకు తేబడిరి. వారు విచారించి 6 మాసములు శిక్ష. సి. క్లాసు విధించిరి.

(స్వ. వి.)

దినితాలూకా సత్యాగ్రహులు

అనకాపల్లి, జనవరి 20:— నేటిదినం రామచంద్రపురం గ్రామమున శ్రీ మెర్రియాడి రామారావుగారిని కొత్తపేటలో శ్రీ వేములపల్లి నాగయ్యగారిని బందరు సర్కిల్ యిన్‌స్పెక్టరుగారు సత్యాగ్రహము జరిగినందుకు అరెస్టుచేసిరి. యీ సత్యాగ్రహులను శ్రీ సర్కిల్ యిన్‌స్పెక్టరుగారు బందరు జాయింటు మేజస్ట్రేటుగారివద్దకు తీసుకొని వెళ్లిరి. (స్వ. వి.)

పాలకొల్లు

పాలకొల్లు, జనవరి 20:— పాలకొల్లుకు 2 మైళ్లదూరంలో వున్న చింతపర్రు గ్రామంలో యీ రోజున శ్రీ కలిదిండి పేర్రాజుగారు యుద్ధ వ్యతిరేక వాక్యములు పలికినందుకుగాను పాలకొల్లు పోలీసులు నిర్బంధించి విచారణ నిమిత్తం నర్సాపురం జాయంటు మేజస్ట్రేటువారి వద్దకు తీసుకువెళ్లిరి. (స్వ. వి.)

కొవ్వూరు

వేగి వీరన్నగారి అరెస్టు

కొవ్వూరు, జనవరి 20:— కొవ్వూరునకు 2 మైళ్లదూరములోనున్న పశివేదల యనుగ్రామములో హైతునేతకు డైన శ్రీ వేగి వీరన్నగారు యుద్ధప్రతికూలపు కేకలువైచిరి. హెడ్ కానిస్టేబిలు వీరిని అరెస్టుగావించి, కొవ్వూరు తీసికొని వచ్చి రిమాండులోనుంచిరి.

శ్రీ ఉపద్రష్ట కృష్ణమూర్తిగారి అరెస్టు

ఆంధ్రగీర్వాణ విద్యాపీఠ విద్యార్థియైన యుండి యీనడుమనే కళాశాల వీడిన శ్రీ ఉపద్రష్ట కృష్ణమూర్తిగారు చేడు గాంధిచౌకులో యుద్ధ ప్రతికూల కేకలను వేసి అరెస్టుఅయిరి. లేవిన్యు డివిజనల్ ఆఫీసర్ గారు శ్రీ యస్. వి. నాయుడుగారు చింతలపూడిక్యాంపులో నున్నందున వారు వచ్చేవరకు శ్రీయుతులు వేగి వీరన్న, ఉపద్రష్ట కృష్ణమూర్తిగార్లను కొవ్వూరు సబ్ జైలులోనే యుంచెదరని తెలియుచున్నది.

(స్వ. వి.)

భీమవరం తాలూకా

రెండు అరెస్టులు

భీమవరం, జనవరి 20:— ఈరోజున మధ్యాహ్నం యిచ్చటకు సుమారు 5 మైళ్ల దూరములోనున్న పాలకోడేరు గ్రామంలో శ్రీ గొట్టుముక్కల అప్పలరాజుగారు యుద్ధప్రతికూల మాటలను వుచ్చరించగా భీమవరం పోలీసువారు అరెస్టుచేసారు.

ఈ రోజుననే భీమవరంతాలూకా వేంపాడు గ్రామంలో సత్యాగ్రహంచేయగా శ్రీ గొట్టుముక్కల సత్యనారాయణరాజుగారిని పోలీసువారు అరెస్టు చేసారు.

ఇరువురు సత్యాగ్రహులను భీమవరం సబ్ డివిజనల్ మాజిస్ట్రేటువారు తాడేపల్లిగూడెం మకాం చేయుటచే అచ్చటకు విచారణ నిమిత్తం తీసుకువెళ్లినారు.

(స్వ. వి.)

పెనుకొండ

శ్రీ పి. లక్ష్మీనరసప్పగారికి శిక్ష

పెనుకొండ, జనవరి 18:— నిన్నటిదినము సా॥ 3 గంటలకు శెట్టిపల్లి గ్రామమున ఆ గ్రామ కాంగ్రెసు సంఘపు అధ్యక్షులగు శ్రీ పి. లక్ష్మీనరసప్పగారు సత్యాగ్రహముచేయగా, వెంటనే పెనుకొండ పోలీసు సబ్‌యిన్‌స్పెక్టరు శ్రీ యం. అంతయ్యనాయుడుగారు ఇండియారక్షణ చట్టం 38 (5) క్రింద అరెస్టుచేసి, నిన్నటిరాత్రి 8 గంటలకు యిచటికి బస్సులో తెచ్చిరి.

నేటిదినము, యిచటినుండి అనంతపురం డిప్యూటీకలెక్టరుగారియొద్దకు విచారణనిమిత్తమై తీసుకొని వెళ్లిరి. డిప్యూటీకలెక్టరుగారు విచారణసలిపి, శ్రీ పి. లక్ష్మీనరసప్పకు 4 నెలలు కఠినశిక్ష విధించిరి. 'సి' క్లాసు యివ్వబడెను. వెంటనే వేలూరికి తోడుకొనిపోబడిరి. (స్వ. వి.)

కాకినాడ

శ్రీ ములుకుట్ల వెంకట బ్రహ్మసోమయాజులుగారు

కాకినాడ, జనవరి 20:— కాకినాడ జగన్నాథపురం వాస్తవ్యులు శ్రీ ములుకుట్ల వెంకట బ్రహ్మసోమయాజులుగారు నేడు యుద్ధప్రతికూల వాక్యములు పలుకగా అరెస్టుకాబడెను. మధ్యాహ్నం సబ్‌డివిజనలు మేజిస్ట్రేటు (కాకినాడ) కోర్టులో విచారణజరిగెను. డిఫెన్సు రూల్సుక్రింద సోమయాజులుగారికి 4 నెలల కఠినశిక్షయు 300 రూపాయలు జుల్మానాయు విధింపబడెను. (సి) క్లాసు యివ్వబడెను. జుల్మానా యివ్వనిఎడల మరి 8 నెలల శిక్ష విధింపబడెను. వెల్లూరుజైలుపాలొనర్చబడును. (స్వ. వి.)

నంద్యాల

యాతం మహానందరెడ్డిగారు

నంద్యాల, జనవరి 20:— అయ్యవారి కోహరుగ్రామమున సత్యాగ్రహ మొనర్చుటచే అరెస్టు గావింపబడిన నంద్యాలపట్టణ కాంగ్రెసు కార్యవర్గసభ్యులగు శ్రీయుత యాతం మహానందిరెడ్డిగారిని నంద్యాల జాయింటు మేజిస్ట్రేటుగారు, ఆళ్లగడ్డ మకాంనందు విచారించి ఇండియారక్షణచట్టముక్రింద నాలుగు మాసముల కఠినశిక్షను, రు 200 లు జరిమానాను, జరిమానా చెల్లించనిచో నాలుగు నెలల అదనపుశిక్షను విధించుచు తీర్పొసంగిరి. శ్రీయుత మహానందిరెడ్డిగారికి సి క్లాసు యొసంగబడెను.

శ్రీ మహానందిరెడ్డిగారిని నిన్నటిరాత్రి జైలులో బళ్ళారిజైలునకు దీసుకొనివెళ్లిరి.

(స్వ. వి.)

నరసరావుపేట

పోతరాజు విశ్వనాథ శర్మగారు

నర్సరావుపేట, జనవరి 20— నర్సరావుపేట తాలూకా ఏల్పూరు గ్రామవాస్తవ్యులగు శ్రీయుత పోతరాజు విశ్వనాథ శర్మగారు యీదినము ఉదయం వారిగ్రామమున సత్యాగ్రహ మొనర్చిరి. నర్సరావుపేట పోలీసుసర్కిలు ఇన్స్పెక్టరుగారు అరెస్టుచేసి యిచ్చటకు తీసుకొని వచ్చిరి. ఎస్. విరూపాక్షయ్య డిప్యూటీ కలెక్టరు విచారణ సలిపి 6 నెలల కఠినశిక్ష విధించిరి. సి. క్లాసులో వారిని ఉంచుమని ఆదేశించి వుత్తర్వు చేయబడెను. (స్వ. వి.)

కమలాపురం

పులివెందుల, జనవరి 10:— కడపజిల్లా కమలాపురం తాలూకా పురుటూరు మజరా వెంకటాపురము గ్రామములో 19-1-41 తేదీన శ్రీ పెలుగోటి వెంకట రెడ్డిగారు సత్యాగ్రహ మొనర్చిరి.

పులివెందుల సర్కిలు యిన్‌స్పెక్టరు సర్దేశాయి నాయుడుగారును, గంగిరెడ్డిపల్లె పోలీసు సబ్ యిన్‌స్పెక్టరుగారను యస్. సీతారామయ్యగారు సత్యాగ్రహిని అరెస్టుచేసి గంగిరెడ్డిపల్లె పోలీసుస్టేషనునందు యుంచినారు. విచారణ 20-1-41 పెండ్లిమఱియందు జరుగును. (ఒ. వి.)

పండిత బద్రిదత్తుపాండే అరెస్టు చేయబడుట

బెనారెసు కాంగ్రెసువాదికి శిక్ష

వివిధరాష్ట్రాలలో సత్యాగ్రహం

అల్మోరా, జనవరి 20:— కేంద్ర శాసనసభ్యుడు పండిత బద్రిదత్తు పాండేగారు నేటి మధ్యాహ్నం దేశరక్షణ నిబంధనలు సెక్షను 38 మరియు 121 క్రింద ఆతని యింట్లో అరెస్టు చేయబడ్డారు. పండిత పాండేగారు తాను జనవరి 20 వ తేదీన సత్యాగ్రహం చేయునట్లు జిల్లా మేజిస్ట్రేటుకు నోటీసిచ్చియుండిరి.

శ్రీ లాల్‌ధరదూబేగారికి 10 నెలల కఠినశిక్ష

బెనారెసు, జనవరి 20:— సత్యాగ్రహ నేరమునకై శ్రీ విందేశ్వర పత్రక్ గారికి 9 నెలలు శ్రీ లాల్ ధరదూబేగారికి 10 నెలలు కఠినశిక్ష విధింపబడెను.

రాష్ట్రకాంగ్రెసు సభ్యునికి శిక్ష

అల్మోరా, జనవరి 20:— బాగేశ్వరులో అరెస్టుచేయబడ్డ అల్మోరా జిల్లాకాంగ్రెసు కార్యదర్శియు, సంయుక్త రాష్ట్రకాంగ్రెసు సభ్యుడునగు శ్రీ తాకూరు దుర్గాసింగ్ రవత్ గారికి అల్మోరా నగర మేజిస్ట్రేటు 8 నెలల విడిఖైదు విధించెను. వారికి బి. తరగతి సిఫార్సుచేయబడెను.

శ్రీ తాకూరు గులాబ్ సింగుకు 9 నెలల విడిఖైదు

డేరాధున్, జనవరి 20.— జిల్లా సత్యాగ్రహ కమిటీ సభ్యుడు శ్రీ తాకూరు గులాబ్ సింగుగారు సత్యాగ్రహం చేసినందుకై యీదినం 9 నెలల కఠినశిక్ష రూ 50 జరిమానా దానిని చెల్లించనియెడల మరి మూడునెలల శిక్ష విధింపబడిరి.

శ్రీ రామశంకరు శుక్లాగారికి 1 సం. కఠినశిక్ష

ఝాన్సి, జనవరి 20:— బింగాన్ తాలూకా మొదటి సత్యాగ్రహి శ్రీ రామశంకరు శుక్లాగారికి సబ్‌డివిజనలు మేజిస్ట్రేటు 1 సం. కఠినశిక్ష విధించెను.

రెండవ అహరారు సత్యాగ్రహి

మొరాదాబాదు, జనవరి 20:— రెండవ అహరారు సత్యాగ్రహి సయ్యద్ సాన్జద్ ఆలీగారివాళ్ళ సత్యాగ్రహంచేయగా దేశరక్షణ నిబంధనలక్రింద అరెస్టుచేయబడిరి.

సంయుక్తరాష్ట్రంలో యీదినం జరిగిన సత్యాగ్రహుల అరెస్టులు శిక్షలు దినవారీ ప్రకటింపబడెను.

ఘాజీపూరు:— శ్రీ బద్రి ప్రసాద్ కోరి గారికి 1 సం. కఠినశిక్ష రూ 30 జుల్మానా శ్రీ ప్రియ శంకర త్రివేదిగారికి 1 సం॥ శిక్ష. శ్రీ రామదరూషుగారికి 6 నెలల కఠినశిక్ష రూ 20 జరిమానా శ్రీ రాము చరన్ సింగుగారికి 6 నెలల కఠినశిక్ష రూ 25 జరిమానా

మొరాదాబాదు:— శ్రీ జీవారామ్ వకీలుగారు దేశరక్షణ నిబంధనలక్రింద అరెస్టుచేయబడిరి.

ముజఫరునగరు:— జిల్లాకాంగ్రెసు అధ్యక్షుడు హకీము మహమ్మదుల్ హసన్ శ్రీలాలా ఫద్దాసింగుగార్లు అరెస్టుచేయబడిరి.

గాజీపూరు:— శ్రీ లక్ష్మీనారాయణ్ గారికి 1 సం॥ కఠినశిక్ష రూ 25 జరిమానా.

జిల్లా కాంగ్రెసు సభ్యుడు ఉదయ భాన్ సింగుగారు పాడియాబాదు పోలీసులచే అరెస్టు చేయబడిరి.

పర్తాబ్‌ఘర్:— జిల్లా కాంగ్రెసుసభ్యులు శ్రీయుతులు కేదారనాథ్ రామహర్షి. విశ్వనాథ జిగార్లు సత్యాగ్రహం చేసినందుకు అరెస్టు చేయబడిరి.

కర్నాటక

ఉత్తరకనరా కాంగ్రెసు అధ్యక్షునికి శిక్ష

హుబ్లి, జనవరి 20:— ఉత్తర కనరా జిల్లా కాంగ్రెసుకమిటీ అధ్యక్షుడు శ్రీ యస్. యస్. శాస్త్రిగారు సత్యాగ్రహము చేసినందుకు 6 నెలల విడిఖైదు నొసగబడిరి.

హుబ్లీనగరు శ్రీ కే. బి. గుమాస్తాగారు నిటిరాత్రి సత్యాగ్రహం చేయగలసియుండెను. కాని, పోలీసులు వారిని ఉదయమునసే అరెస్టుచేసిరి.

బెల్గాం సత్యాగ్రహులకు శిక్ష

బెల్గాం, జనవరి 20:— శ్రీ గని సిద్దప్ప బెలవాడి, శ్రీ వంకప్ప మరిడ్ శ్రీ కాళప్ప కుర్బాన్‌గార్లకు చెరి 4 నెలల విడిఖైదూ సత్యాగ్రహం చేసిన నేరమునకై విధింపబడెను.

వినోబా భావే

మూడవ యుద్ధప్రతికూల ప్రసంగం

పోలీసు అరెస్టుచేయలేదు

నాగపూరు, జనవరి 20:— శ్రీ వినోబా భావేగారు విడుదల అనంతరం నిన్నసాయంత్రం పులగాన్‌లో మూడవ మారు యుద్ధ ప్రతికూల ప్రసంగం చేశారు. వారిపుడు సింధి అను గ్రామానికి వెళ్తున్నారు. అక్కడ సభలో ఉపన్యసిస్తారు.

శ్రీ జకత్‌దార్ యం. యల్. ఏ. అరెస్టు చేయబడుట

భండారాలో యీదినం రెండవ పర్యాయము సత్యాగ్రహముచేసిన శ్రీ వి. యం. జకత్‌దార్ యం. యల్. ఏగారు అరెస్టు చేయబడిరి.

కటాల్ తాలూకా కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ గోవిందరావు సిరప్‌గారు సత్యాగ్రహముచేయకముందే యీదినంకావున జామున అరెస్టుచేయబడిరి.

శ్రీ తక్రేగారి జరిమానా వసూలగుట

వర్ధాతాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మాధవరావుతక్రేగారికి విధింపబడ్డ రూ 50 జరిమానా వసూలయ్యెను. శ్రీ తక్రేగారికి కోర్టుముగిసేవరకు శిక్ష రూ 50 జరిమానా విధింపబడియుండెను.

శ్రీ జగజీవన్ కదంగారికి రూ 200 జరిమానా విధింపబడెను.

బిలాస్పూరు టౌన్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ హరనారాయణ బాజపాయిగారికి 6 నెలల కఠిన శిక్ష రూ 100 జరిమానా విధింపబడెను. శ్రీ సోభాగ్మల్ లునియాగారికి రూ200 విధింపబడెను.

శ్రీ భావురావుషిండే అరెస్టు

వర్ధా, జనవరి 20:— వర్ధాకు 10 మైళ్ల దూరములో నుండే డిమోలీ గ్రామము దీవాళి ఉదయము సత్యాగ్రహము చేసిన శ్రీ భావురావుషిండే గారు అరెస్టు చేయబడి వర్ధా జెయిలుకు తేబడిరి.

శ్రీ భాటియాగారికి 6 నెలల కఠిన శిక్ష

అకోలా, జనవరి 20:— బలాపూరు తాలూకా బోర్డు అధ్యక్షుడు శ్రీ ధంభాయి భాటియాగారిని సత్యాగ్రహము చేయక పూర్వమే అరెస్టుచేసి 6 నెలల కఠిన శిక్ష విధించిరి.

శ్రీ మోతిరామ్ మరాటాగారికి కోర్టు ముగిసే వరకు శిక్ష విధింపబడెను.

4 వ అహరారు నియంతకు రెండేండ్ల కఠిన శిక్ష

లాహోరు, జనవరి 20:— నిన్న అనార్కలి వీధిలో సత్యాగ్రహం చేసినందుకై అరెస్టుచేయబడ్డ అహరారు నాల్గవ నియంత సానా ఉల్లాగారికి నేడు నగర మేజిస్ట్రేటు దేశరక్షణ నిబంధనల క్రింద రెండేండ్ల కఠినశిక్షను విధించెను.

బొంబాయి

శ్రీ సురేశచంద్ర చగన్‌లాలుజోషి అరెస్టు

అహ్మదాబాదు, జనవరి 20:— శ్రీ సురేశచంద్ర చగన్‌లాలు జోషిగారు ఖాస్రాగ్రామంలో యుద్ధవ్యతిరేక పుకేలు వేయగా అరెస్టు చేయబడిరి.

శ్రీ రామభాయి భావసర్ గారికి 6 నెలల విడిఖైదు

అహ్మదాబాదు జిల్లాలో నొక గ్రామమందు యుద్ధవ్యతిరేక కేకలు వేసి సత్యాగ్రహ నేరం చేసిన శ్రీ రామభాయి భావసర్ గారి కేసు విచారణ శబర్మతి జెయిలులో జరిగి వారికి 6 నెలల విడిఖైదు విధింపబడెను.

శ్రీమతి గజ్రాబ్‌బెన్ దేశాయి అరెస్టు

కాంగ్రెసువాదియగు స్త్రీలశాఖ నిర్వాహకురాలైన శ్రీమతి గజ్రాబ్‌బెన్ దేశాయి గారికి నేడు కోర్టు ముగిసేవరకు శిక్ష రూ 20 జరిమానా, దానిని చెల్లించనియెడల మరి 8 నెలల శిక్ష విధింపబడెను.

న్యూఢిల్లీ

న్యూఢిల్లీ, జనవరి 20:— డా॥ విజయకుమార్ గారు వాడ్నిచౌకువద్ద యీనాళ సత్యాగ్రహం చేయగా అరెస్టు చేయబడిరి.

శ్రీ రూపనారాయణ్ గారికి 1 సం॥ కఠినశిక్ష, రూ 100 జరిమానా, దానిని చెల్లించని యెడల మరి రెండునెలల శిక్ష విధింపబడెను.

సౌగాంగ్, జనవరి 20:— శ్రీ బిపిన్ చంద్ర భుయాన్ గారికి 1 నెల విడిఖైదు ఒసగబడెను.

సిబ్సాగర్:— శ్రీ బిమలానందబేజ్ గారికి కోర్టు ముగిసేవరకు శిక్ష విధింపబడెను.

(అ. ప్రె.)

ఆరోవన్ పార్కర్ క్వింకు
యోగక్రమములు చేరకుండా స్టెరిలైజుకాబడిన గట్టికుంచె

ఉత్కృష్టమైన కలము ఆవేశించిన క్రొత్త స్వయంశుద్ధికరమైన సిరా!

ఆరో క్లిప్పు మీద నీలరత్నం సుర్రుగల పార్కర్ కలములు జీవితకాలం పూచీ కలవి

పార్కర్ వాక్యుమేటిక్ కలమునకు సాధారణమైన సుద్దకట్టు సిరాల బాధ తొలగించుటకు 'క్వింకు' కనిపెట్టబడినది— ఇది వ్రాయుచుండగనే కలమును సుభ్రపరచు క్రొత్త సిరా.

'క్వింకు' లో గల 5 పదార్థములు కలములకు దుమ్ము ధూళి మున్నగు వానివల్ల కల్గు బాధలలో 69% నివారించును. ప్రతికలమును స్వయంశుద్ధికరముగా చేయును. గడ్డకట్టిన సిరా గల కలములను బాగు చేసి చక్కగా వ్రాయునట్లు చేయును.

మీ ఇంట్లో వున్న కలాలన్నింటిని శుభ్రపరచేందుకు పార్కర్ క్వింకు కొనండి. వ్రాతలో సౌఖ్యం కావాలంటే జీవితకాలం పూచీగల పార్కర్ "బ్లూ డైమండ్" వాక్యుమేటిక్‌తో క్వింకువాడండి.

పూర్తిగా టెలివిషన్ సిరా సప్లయి.

Quink

పట్టువలె మృదువైన పాయింటు.

"నీలపు రత్నము సుర్రుగల కలములు బలవంతంగా బిరగకొట్టిన తప్ప యజమాని జీవితకాలం పనిచేయును. ఒకవేళ చెడిపోయినట్లయిన తపాలాఖర్చు, ఇన్సూరెన్సు మున్నగు ఖర్చులకు కొద్ది పైకము మాత్రము తీసుకొని మరమ్మతు చేసి యివ్వబడును.

మంచి వ్యాపారస్థు లందరివద్ద దొరకును. 71-57

బ్లు డైమండు కలములు రు 39/8-, 33/8- తదితర రకాలు రు 9/- పైన.
ఫ్యాక్టరీ సేల్సు రిప్రెజంటేటివు:— డాడ్జి & సీమర్ (ఇండియా లిమిటెడ్.
బొంబాయి. కలకత్తా, ఢిల్లీ, కరాచీ, లాహోరు, మద్రాసు.

మద్రాసులో సత్యాగ్రహము

ఆర్. వెంకటప్పగారి అరెస్టు

మదరాసు, జనవరి 21:— శ్రీరామచంద్రుని వెంకటప్పగారు, మదరాసు ఆంధ్రకాంగ్రెసుసంఘ కోశాధికారి, నిన్నసాయంకాలం మైలాపూరు సముద్రతీరమునందు సత్యాగ్రహ మొనర్చి అరెస్టుచేయబడిరి. ఏడేండ్లక్రిందట ఉప్పు సత్యాగ్రహమునందు మదరాసు సముద్రతీరం రాజకీయ రంగమున ప్రసిద్ధిగాంచెను. తిరిగి యిప్పుడిట్టి అవకాశము కలిగెను.

వెంకటప్పగారు అరగంటముందే వచ్చి ఇసుకలో కూర్చొని తల్లి వడకుచుండిరి. శ్రీయుత కళా వెంకట్రావుగారును, ఎ. వి. నారాయణయ్యగారును, మరి కొందరును అచ్చోటికి వచ్చిరి. పలువురు జనంచేరి వెంకటప్పగారికి పూలమాలలు వేసిరి. నిర్ణీతకాలమునకు వెంకటప్పగారు రోడ్డుప్రక్కగనున్న గచ్చుచప్టాపైకి వచ్చి, "యుద్ధ ప్రతికూల" వాక్యములు పలికిరి. మైలాపూరు పోలీసు సబుఇన్‌స్పెక్టరు సయ్యదు గారు వారిని అరెస్టుచేసి, సదరు పోలీసుస్టేషనుకు తీసుకపోయిరి. చేడు దయం వారిని ప్రధాన మేజిస్ట్రీటుగారి ఎదుట హాజరుపరచిరి.

డా॥ రాజేంద్ర ప్రసాద్

వార్ధా చేరుట

వార్ధా, జనవరి 20:— డా॥ రాజేంద్రప్రసాద్ గారీవాళ యిక్కడికి వచ్చారు. వారిక్కడ మూడునాలుగు రోజులుండురు నేటి మధ్యాహ్నం వారు మహాత్మాగాంధితో సంప్రదించారు.

(అ. ప్రె.)

డా॥ పట్టాభి సీతారామయ్యగారు

మచిలీపట్నం, జనవరి 20:— డా॥ పట్టాభి సీతారామయ్యగారు మహాత్మా గాంధీగారితో మాట్లాడి యీవాళ వార్ధానుండి యిక్కడికి తిరిగివచ్చారు.

(యు. ప్రె.)

గోపాలరెడ్డిగారి సతి

శ్రీమతి జెజవాడ లక్ష్మీకాంతమ్మగారు, అదివరకు మంత్రి గోపాలరెడ్డిగారి భార్య సత్యాగ్రహప్రమాణమునందు సంతకముచేసెను. సత్యాగ్రహం చేయుటకయి మహాత్ముని అనుమతికయి వేచియున్నారు.

నర్సాపుర సత్యాగ్రహం జట్టు

నర్సాపురం పట్టణమునకు చెందినసత్యాగ్రహపట్టికను మహాత్మాగాంధి గారి ఆమోదమును పొందిన నిన్నటనే వచ్చినది. ఫిబ్రవరి లో 8 మంది సత్యాగ్రహం చేయుదురు. (స్వ. వి.)

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 6& 7, Thambu Chetty St., Madras

శిశువుల గుండెబలహీనత

"ఇతరపిల్లలతో కలసి ఆడుకొని అలసిపోనిచ్చుటకు భయముగా నున్నది. వాడిది అసలే బలహీనపు గుండె" అని కాని "మా అమ్మాయికి వెగవదగ్గ తనులుకుంది. అది ఏమై ఏంకొంప ముంచుతుందో" అని కాని తల్లు లనుచుండుట ఎన్నిసారులు వినియుండలేదు?

ఆరుబయలులో ఆడుకొనుట పసిపిల్లల ఊపిరితిత్తులను వృద్ధిచేసి బలపఱచును గనుక అది అత్యావసరము. ఏకో కొద్ది దగ్గన్నదా అంటే అది అపాయకరము కాకమునుపే సకాలములో టస్సనాల్ ఇచ్చి నయము చేసికోవచ్చును.

దగ్గు ప్రారంభదశలో టస్సనాలు వాడిన అది క్షయవ్యాధిక్రిందకు మారదు. లైమా అరఖులో ఉండెడి క్రిమిసంహారకమైన పొగ ఊపిరితిత్తుల నాళనాళములలోనికి ప్రవేశించి క్షయ క్రిములను సంహరించును.

ప్రతి తల్లి తన యింటియందు, దగ్గుమొదలవినబడినంతనే ఉపయోగించుటకై, ఒక టస్సనాలు సీసా ఎల్లప్పుడు సిద్ధముగా నుంచవలెను. టస్సనాలు దగ్గు, జలుబు, కోరింతదగ్గు, అమ్ముపడిసెను, ఉబ్బసము, ఇతర శ్వాసకోశ వ్యాధులందు పసిపిల్లల కేమి పెద్దల కేమి వెంటనే నిరపాయకరముగా సుఖము నొసగగలదు. తనయింటిలో క్షయ వ్యాధి ప్రవేశించి పాతుకొని పోవుచేమో అనే నిరంతర భయమును తల్లులకు లేకుండ చేయును.

మీ ఔషధముల వర్తకుని

దగ్గులకు, జలుబులకు, గుండె వ్యాధులకు టస్సనాలుపకై అడుగుడు

మార్టిన్ అండ్ హారిస్ లిమిటెడ్.,
కలకత్తా, బొంబాయి. T R. 4